ఆంధ్రజ్యోతి
ప్రకాశం
ఆదివారం 26, జనవరి 2025


మార్కాపురంలో అరవింద పాఠశాలలో అశోక చక్రం ఆకారంలో 800 మంది విద్యార్థులు

గణతంత్రానికి సర్వం సిద్ధం

- నేడు జిల్లావ్యాప్తంగా వేడుకలు
- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు
- 512 మందికిపైగా అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు


ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు



డ్రోన్లతో పోలీసుల నిఘా

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): భారత గణతంత్ర దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ తమీమ్ అన్సారియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పలు శాఖల ఆధ్వర్యంలో శకటాలను, స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 512 మందికిపైగా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలను అందించనున్నారు.

- భారతీయ సమైక్యతను చాటిచెప్పేలా నారాయణ ఈ-టెక్నో ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు శనివారం వంద అడుగుల మువ్వన్నెల జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో 400మంది విద్యార్థులు ఈ ర్యాలీ నిర్వహించారు.


ఒంగోలులో వంద అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ


ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు

ఎన్‌రోల్‌మెంట్‌లో అక్రమాలు

- ఉపాధ్యాయుల తీరుపై కమిషనర్ సీరియస్
- బోగస్ పేర్లుంటే క్రిమినల్ కేసులు నమోదు
- హాజరు తనిఖీకి ప్రత్యేక బృందాలు



ఒంగోలు, విద్య, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బోగస్ ఎన్‌రోల్‌మెంట్ చేస్తున్నారు. ఇది అక్రమమని తెలిసినా లెక్కచేయడం లేదు. ఈ విషయం బయటకు రావడంతో పాఠశాల విద్యా కమిషనర్ వి.విజయరామరాజు సీరియస్‌గా స్పందించారు. పాఠశాలల్లో టీచర్ పోస్టులు పోకుండా కాపాడుకునేందుకు నకిలీ ఎన్‌రోల్ మెయింటైన్ చేస్తే కఠినచర్యలు తప్పవని పాఠశాల ప్రధానోపాధ్యాయులను హెచ్చరించారు. బోగస్ హాజరు వేసే పాఠశాలల హెచ్‌ఎంలపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడేది లేదని ఆయన స్పష్టం చేశారు. బోగస్ హాజరును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకునేందుకు ఎనిమిది రెవెన్యూ అధికారుల బృందాలు ప్రతి పాఠశాలను తనిఖీ చేస్తాయి. పాఠశాలల్లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్ ఉంటే సంబంధిత పాఠశాల హెడ్‌మాస్టర్లపై క్రిమినల్ కేసులు పెడతామని కమిషనర్ ఉత్తర్వుల్లో హెచ్చరించారు.

డ్రాప్ బాక్సు వివరాలు ఇవ్వాలి

పాఠశాలల్లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌పై తీవ్ర హెచ్చరికలు చేసిన పాఠశాల విద్యశాఖ కమిషనర్ గత మూడు రోజులడ్రాప్ బాక్సు వివరాలు కోరారు. ఈనెల 23 నుంచి 25 వరకు డ్రాప్ బాక్సులోని విద్యార్థుల వివరాలు గూగుల్ షీట్‌లో పంపాలని ఆదేశించారు. పాఠశాలకు వరుసగా 30 రోజుల హాజరు లేకపోతే ఆ విద్యార్థిని డ్రాప్ బాక్సులో పెడతారు. తాను హెచ్చరికలు జారీచేసిన తర్వాత ఎంతమంది బోగస్ విద్యార్థులను తగ్గించింది తెలుసుకునేందుకు కమిషనర్ ఈ వివరాలను కోరారు.

పాఠశాలల తనిఖీలకు ప్రత్యేక బృందాలు

ప్రభుత్వ పాఠశాలల్లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌ను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేస్తున్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలెక్టర్ ఈ బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ బృందాలు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తనిఖీ చేసి బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌ను నిగ్గుతేల్చనున్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల హేతుబద్ధీకరణ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌ను కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

చీఫ్ హెడ్ వార్డర్‌కు ఐపీఎం

- ప్రతిష్ఠాత్మకమైన పతకానికి అర్జునరావు ఎంపిక
- రాష్ట్రపతి చేతులమీదుగా అందుకోనున్న అధికారి


కడలి అర్జునరావు (ఫైల్)


వేణుగోపాల్ (ఫైల్)

ఒంగోలుక్రైం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా జైలులో చీఫ్ హెడ్ వార్డర్‌గా పనిచేస్తున్న కడలి అర్జునరావు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ప్రెసిడెంట్ మెడల్‌కు ఎంపికయ్యారు. కేంద్రప్రభుత్వం ఎంపిక చేసే అవార్డులను రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించారు. ఆగస్టు 15న రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జునరావు అందుకోనున్నారు. రాజమండ్రికి చెందిన అర్జునరావు 1995లో వార్డర్‌గా జైళ్ల శాఖలో చేరారు. 2013లో ఉద్యోగోన్నతి పొంది రామచంద్రాపురంలో హెడ్ వార్డర్‌గా పనిచేశారు. 2023 డిసెంబరు నుంచి చీఫ్ హెడ్‌వార్డర్‌గా ఒంగోలు జైలులో పనిచేస్తున్నారు. ఆయన 31 ఏళ్ల సర్వీస్‌లో చేసిన సేవలను గుర్తించిన జైళ్ల శాఖ అధికారులు ఐపీ మెడల్‌కు ప్రతిపాదించారు. అర్జునరావుకు ఐపీఎం రావడం పట్ల జిల్లా జైలు సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి, జైలు సిబ్బంది అభినందనలు తెలిపారు.

'ఐపీఎం'కు పేర్నమిట్ట వాసి ఎంపిక

ఇండియన్ ప్రెసిడెంట్ మెడల్ (ఐపీఎం)కు పేర్నమిట్ట నివాసి అన్నువేణుగోపాల్ ఎంపికయ్యారు. ప్రస్తుతం డీఎస్పీగా తెలంగాణ డీజీపీ కార్యాలయంలో ఆయన పనిచేస్తున్నారు. వేణుగోపాల్ అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు. 2000 సంవత్సరంలో కొలంబోలో జరిగిన 3వ ఆసియా కబడ్డీ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించారు. 1996లో రిజర్వుడ్ ఎస్సైగా పోలీసు శాఖలో చేరిన ఆయన ప్రస్తుతం డీఎస్పీ కేడర్‌లో పనిచేస్తున్నారు. ఐపీఎం ఎంపికైన నేపథ్యంలో ఆయనకు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అభినందనలు తెలిపింది.

భూముల రిజిస్ట్రేషన్ ఇక భారమే

- వచ్చేనెల 1 నుంచి విలువలు పెంపు
- పెంచవద్దని 24 అభ్యంతరాలు

ఒంగోలుక్రైం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్ విలువకు సమాంతరంగా భూముల విలువ పెంచాలని ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. గత డిసెంబరులో ఆ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి 0 నుంచి 20 శాతం భూముల విలువలు పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రజాభిప్రాయ సేకరణ ఈనెల 24 వరకు చేపట్టారు. అందుకు సంబంధించి 24 అభ్యంతరాలు వచ్చాయి. వాటిపై ఈనెల 27న జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగే కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. 2023లో పట్టణ ప్రాంతాలతోపాటుగా ముఖ్యమైన గ్రామాలు, మండల కేంద్రాలలో భూ విలువలు పెంచారు. తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి మళ్లీ పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు.

భూములు విలువపై వచ్చిన అభ్యంతరాలలో కొన్ని..

- ఒంగోలులోని అన్నవరప్పాడు ప్రాంతంలో ఉన్న పలు సర్వే నంబర్లలో చదరపు గజం రూ.6వేలు ఉండగా, వాటిని వ్యవసాయ భూములుగా పరిగణనలోకి తీసుకోవాలని స్థానికులు కోరారు. ● అదేవిధంగా టంగుటూరు మండలం జమ్ములపాలెంలో ఎకరా రూ.1.54 కోట్లు కాగా తగ్గించాలని అభ్యర్థించారు. ● ఒంగోలు రూరల్ మండలం ముక్తినూతలపాడులో ఎకరా రూ1.69కోట్లు కాగా దాని విలువ తగ్గించాలని గ్రామస్థులు కోరారు. ● ఒంగోలు రూరల్ ప్రాంతంలో చదరపు గజం రూ.19వేలు ఉండగా రూ.14వేలకు తగ్గించమని అభ్యర్థించారు.

స్వల్పంగా ధరల పెంపు

- ఒంగోలు లాయర్‌పేటలో ప్రస్తుతం చదరపు గజం రూ.29వేలు ఉంటే రూ.30 వేలకు పెంచనున్నారు. ● గోపాలనగరంలో చదరపు గజం రూ.19 వేలు కాగా రూ.20 వేలకు.. రాజరాజేశ్వరీ వీధిలో రూ.22వేలు ఉండగా రూ.23 వేలకు.. కొప్పోలులో ఎకరా రూ.24 లక్షలు కాగా రూ.26 లక్షలకు పెరగనుంది. ●త్రోవగుంటలో ఎకరా రూ.16.50 లక్షలు కాగా రూ.17.50 లక్షలకు.. టంగుటూరు మండలంలో ఎకరా రూ.12లక్షలు కాగా రూ.13లక్షలకు... అల్లూరులో ఎకరా రూ8.8లక్షలు కాగా రూ.10 లక్షలకు పెరగనుంది.

అన్నీ ప్రాంతాల్లో విలువలు పెరగవు

బహిరంగ మార్కెట్‌కు సమాంతరంగా భూముల విలువను పెంచనున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఆళ్ల బాలాంజనేయులు తెలిపారు. కొన్నిచోట్ల అసలు పెరగడం లేదన్నారు. మరి కొన్నిచోట్ల స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని చెప్పారు. అభ్యంతరాలు తెలిపిన ప్రాంతాలపై ఈనెల 27 జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



ఉత్తమ పనితీరుకు గుర్తింపు

- బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును అందుకున్న కలెక్టర్
- ఆర్డీవో లక్ష్మీప్రసన్న, దర్శి తహసీల్దార్ శ్రావణ్‌కు కూడా..


ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న కలెక్టర్ అన్సారియా, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, దర్శి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ తమీమ్ అన్సారియా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-24 అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ సభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించారు. ఆయా అంశాల్లో ఉత్తమ పనితీరును కనబర్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ఆమె అవార్డును అందుకున్నారు. ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, దర్శి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ కూడా అవార్డులను అందుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో దర్శి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన పూర్వ ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ లోకేశ్వరరావుతోపాటు ఇద్దరు బూత్‌లెవల్ అధికారులు అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా అవార్డును అందుకోవడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది.

జిల్లా విద్యార్థుల ప్రతిభ

జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌లో అవార్డులు


టీచర్ కేటగిరీలో అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయిని

ఒంగోలు విద్య, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరిలో జరిగిన దక్షిణ భారత జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు జరిగిన జాతీయస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో జిల్లా నుంచి రెండు ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. వ్యక్తిగత స్థాయిలో ద్వితీయ బహుమతి మార్కాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థికి లభించింది. టీచర్ కేటగిరీలో ఈదుమూడి జడ్పీ హైస్కూల్ టీచర్‌కు స్పెషల్ ప్రైజ్ లభించింది. విజేతలను డీఈవో కిరణ్‌కుమార్, ఒంగోలు, మార్కాపురం ఉప విద్యాధికారులు చంద్రమౌళీశ్వరరావు, శామ్యూల్, జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్ అభినందించారు.


పారిశుధ్య పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నగరంలో దోమల నివారణకు చర్యలు

ఖాళీస్థలాల్లో ఆయిల్ బాల్స్ విడుదల

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు, కార్పొరేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణపై యంత్రాంగం కదిలింది. శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'బాబోయ్.. దోమలు' వార్తపై కార్పొరేషన్ అధికారులు స్పందించారు. ఈ మేరకు శనివారం నగర కమిషనర్ ఆదేశాలతో ఖాళీస్థలాలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ విడుదల చేశారు. సైడు కాలువల్లో ఆయిల్ స్ప్రే, కాలనీల్లో బ్లీచింగ్ చల్లడంతోపాటు, పలు డివిజన్లలో ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తుండగా, దోమల నివారణకు అవసరమైన చోట ప్రతిరోజూ ఆయిల్ స్ప్రే, ఫాగింగ్, బ్లీచింగ్ చల్లిస్తామని తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చేయాలని శానిటరీ అధికారులకు ఆదేశించామని తెలిపారు.

గురుతర బాధ్యత

- గ్రామస్థుల సహకారంతో రూ.7.60 లక్షలతో పాఠశాలకు స్థలం కొనుగోలు
- కొత్త స్కూలు భవనం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధం

9

కర్నూలురోడ్డులో విస్తరణ పనుల పరిశీలన

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కర్నూలురోడ్డులో జరుగుతున్న డ్రైనేజీలపై ఆక్రమణల తొలగింపు, రహదారుల విస్తరణ పనులను కమిషనర్ వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రజారోగ్యం మెరుగు కోసం పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వ్యాపారులు తమ దుకాణాల ముందు నిర్మించిన ర్యాంపులు తొలగించాలని, పనులకు ఆటంకం కలగకుండా సహకరించాలని సూచించారు. ఇదిలా ఉండగా, నగరంలోని పలు ప్రధాన సెంటర్లలో ఆధునికీకరణ చేపడుతున్న క్రమంలో ఇందుకు సంబంధించిన పనులను పరిశీలించిన కమిషనర్, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక 4వ డివిజన్‌లో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. సిబ్బంది మెయిన్‌రోడ్లను ఉదయం 7 గంటలలోపు శుభ్రం చేయాలన్నారు. ప్రతిరోజు పారిశుధ్యం మెరుగుగా ఉండాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించినా, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.


డ్రైనేజీని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

మీ కుటుంబం కోసం హెల్మెట్ ధరించండి

● సీఐ హజరత్తయ్య

టంగుటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మీ కుటుంబం కోసం హెల్మెట్‌లు ధరించి వాహనాలు నడపాలని సీఐ హజరత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం టంగుటూరు వద్ద జాతీయ రహదారి వద్ద ఉన్న టోల్ గేట్ వద్ద ఆయన దాతల సాయంతో వాహన చోదకులకు 80 హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దాతల ద్వారా హెల్మెట్‌లు అందజేస్తే ఒకరినన్నా కాపాడిన వారమవుతామని, దాతల సహకారాన్ని కోరామని సీఐ వివరించారు. దాతలు సింహపురి ఎక్స్ ప్రెస్ హైవే ప్రైవేట్ లిమిటెడ్ వారు హెల్మెట్‌లు కోరిన వెంటనే ఉచితంగా ఇవ్వడం హర్షదాయకమని పేర్కొన్నారు.


వాహన చోదకుడికి హెల్మెట్‌ను అందిస్తున్న సీఐ హజరత్తయ్య

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా వచ్చేనెల 3న నెల్లూరులో జరిగే మహాప్రదర్శన, భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.మాబు పిలుపునిచ్చారు. నెల్లూరులో ఫిబ్రవరి 1వతేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనున్న మహాసభల పోస్టర్లను ఆయన స్థానిక సుందయ్యభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. వైసీపీ హయాంలో కంటే అదనంగా విద్యుత్ భారాలను ప్రజలపై మోపిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహాసభలకు జిల్లాలోని ప్రజానీకం అధికసంఖ్యలో పాల్గొని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవీ.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పేస్ కళాశాలలో అవగాహన సదస్సు

ఒంగోలు విద్య, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం డీప్ లెర్నింగ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌లో డేటా అనలిస్ట్, ఎంఎల్ ఇంజనీర్ డేటా ఇంజనీర్‌గా పనిచేస్తున్న సందీప్ చింతకింది పాల్గొని మాట్లాడారు. పరిశోధన, ఆరోగ్యం వాణిజ్యం, ఆటో మోటివ్‌వంటి విభాగాల్లో డీప్ లెర్నింగ్ ప్రాధాన్యతను వివరించారు. కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మార్కెట్‌లో వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా సృజనాత్మతకతను పెంపొందించడం ద్వారా మరినిన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే. మూర్తి, ఏఐడీఎస్ విభాగాధిపతి సుధీర్ చక్రవర్తి, ఏఐఎంఎల్ విభాగాధిపతి హీనాకౌసర్, సమన్వయకర్తలు బి.శ్రావణి, పిగౌరిశంకర్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ అధ్యాపకుడికి డాక్టరేట్

ఒంగోలు విద్య, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ట్రిపుల్‌ఐటీలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పీవీ.భాస్కర్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. యూనివర్శిటీ ప్రొఫెసర్ జాన్సన్ పర్యవేక్షణలో భాస్కర్ పరిశోధన చేసి సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ అందజేసినట్లు యూనివర్శిటీ రీసెర్చ్‌సెల్ కో ఆర్డినేటర్ పి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం భాస్కర్‌ను ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ భాస్కర్‌పటేల్, ఏవో చంద్రశేఖర్, డీన్ రూపస్‌కుమార్, ఎఫ్‌వో మీరావలి అభినందించారు.

డీఎస్పీ విచారణ

పొన్నలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): చవటపాలెంకు చెందిన పాతూరి నల్లకోటయ్య దూషించాడని అదే గ్రామానికి చెందిన చుండి విజయ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. కనిగిరి డీఎస్పీ పి.సాయిఈశ్వర్‌యశ్వంత్ శనివారం గ్రామానికి వచ్చి విచారించారు. ఘటన జరిగిన తీరును బాధితుడితోపాటు సాక్షులను డీఎస్పీ విచారించారు. మద్యం తాగి విజయ్ కూడా తనను తిట్టాడని కోటయ్య అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ అనంతరం పొన్నలూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ, ఎస్సై అనుక్‌కు పలు సూచనలు చేశారు.

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

● నియోజకవర్గ ఈఆర్వో కుమార్
● ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం
● సీనియర్ ఓటర్లకు సత్కారాలు

కొండపి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య సౌధానికి ఓటే పునాది అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని కొండపి నియోజకవర్గ ఈఆర్వో ఎ.కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కొండపిలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. అంతకుముందు మండల కార్యాలయాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి. మురళి, మండల పరిషత్ కార్యాలయం ఏవో రామకృష్ణ పాల్గొన్నారు. కాగా మండల, నియోజకవర్గ స్థాయిలో వ్యాస, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన బీఎల్వోలకు ప్రశంసాపత్రాలు, మొమెంటోలు ఈఆర్వో కుమార్ అందజేశారు. ఇక కొండపిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో బాలికలను జాతీయ ఓటర్స్‌డే లోగో ఆకారంలో కూర్చుని డ్రోన్ ద్వారా కార్యక్రమాన్ని చిత్రీకరించారు. ప్రతిజ్ఞ చేయించారు.


కొండపి అంబేడ్కర్ గురుకులంలో నేషనల్ ఓటర్స్ డే (ఎన్‌వీడీ) ఆకారంలో నిలిచిన విద్యార్థులు

ఒంగోలులో..

ఒంగోలు విద్య: ఒంగోలులోని క్విస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రెసిడెంట్ సూర్యకళ్యాణ్‌చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీగాయత్రిలు తెలిపారు. ఈ సందర్భంగా స్వెప్ నీఈవో శ్రీమన్నారాయణ పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్వెప్ అసిస్టెంట్ మేనేజర్ రాజా, పావని, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ధనమూర్తి పాల్గొన్నారు.

- స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డి.కళ్యాణి విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డోలా అనంతలక్ష్మి, అధ్యాపకులు చెన్నమనేని వెంకటేశ్వర్లు, పి.యామిని అమ్మాజీ, మన్నె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- ఆంధ్రకేసరి యూనివర్శిటీ సెమినార్‌హాలులో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని వీసీ డీవీఆర్.మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎన్.రాజమోహన్‌రావు, రిజిస్ట్రార్ హరిబాబు, పిల్లి వెంకటరావు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన

టంగుటూరు: టంగుటూరులో స్థానిక జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులతో గ్రామంలో ప్రదర్శన జరిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

సింగరాయకొండ: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంతో సమానమని తహసీల్దార్ రవి అన్నారు. మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హైస్కూల్ నుంచి కందుకూరు రోడ్డు కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులకు బహుమతులు

సింగరాయకొండ: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన 10వ తరగతి విద్యార్థులు షేక్ అమల్ సిద్ధిక్, షేక్ ఇమ్రాన్, మసనం శివకృష్ణలకు శనివారం ఒంగోలు ప్రకాశం భవన్‌లో జేసీ గోపాల్ కృష్ణ చేతుల మీదగా బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లోటస్ ప్రిన్సిపాల్ నక్కా శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో సంతనూతలపాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలు, జడ్పీ హైస్కూలు విద్యార్థులో చేత ప్రతిజ్ఞ చేయించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకారెడ్డి, డీటీ మాబుసుభానీ, ఆర్ఐ రామ్‌తేజ, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, రాష్ట్ర సెక్రటరి అడకా స్వాములు, తన్నీరుశ్రీను, వీఆర్వో శ్రీను, వీఆర్ఏ డి.శ్రీను పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

నాగులుప్పలపాడు: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నాగులుప్పలపాడులో తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవోలు రవి, రమణయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: ఓటుహక్కు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వరకుమార్ తెలిపారు. శనివారం చీమకుర్తిలో జరిగిన ఓటర్ల దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. సీనియర్ ఓటర్లను, నూనతంగా ఓటుహక్కు పొందిన వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, కమిషనర్ రామకృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: ఓటుహక్కుతో రాజకీయాన్ని కూడా మార్చవచ్చని ఏడుగుండ్లపాడు సర్పంచ్ దాసరి శిల్ప సౌందర్య పేర్కొన్నారు. శనివారం ఏడుగుండ్లపాడులో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షుడు చుండూరి రఘురాం ఆధ్వర్యంలో ఓటరు బెజవాడ వెంకటేశ్వర్లును సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుమలరెడ్డి, గోరంట్ల చిరంజీవి, చుండూరి లావణ్య, మండవ వెంకటస్వామి, ఆలా లక్ష్మీనారాయణ, మండవ హరిప్రసాదరావు, బీఎల్‌వో అనూష పాల్గొన్నారు. అలాగే దొడ్డవరప్పాడులో మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పశువైద్యాధికారి తిరుమలరెడ్డి, సర్పంచ్ బెజవాడ శ్రీరామమూర్తి సీనియర్ ఓటర్లు పాడిబండ్ల వెంకటేశ్వర్లు, జి.అంజమ్మ, బోయపాటి చెంచురామయ్య, పాడిబండ్ల వెంకట్రావులను సన్మానించారు. కార్యక్రమంలో జంపాని రమ్యకృష్ణ, ఎస్కే. లతీఫ్, ఎర్రజర్ల అంకమ్మ, శ్యామల, నిర్మల, ముల్లూరి మురళి, బొమ్మల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.


సంతనూతలపాడులో విద్యార్థుల ప్రతిజ్ఞ



టంగుటూరులో..


దొడ్డవరప్పాడులో సీనియర్ ఓటర్లకు సన్మానం



నాగులుప్పలపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


చీమకుర్తిలో ఓటర్లను సత్కరిస్తున్న ఈఆర్వో వరకుమార్, తహసీల్దార్ బ్రహ్మయ్య

వేంకటరమణారావు ఆధ్యాత్మిక సేవలు అనిర్వచనీయం

● ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కల్చరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఆలూరు వేంకటరమణారావు ఆధ్యాత్మిక సేవలు అనిర్వచనీయమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఒంగోలు నగరం శ్రీగిరిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వేంకటరమణారావు కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ఎమ్మెల్యే దామచర్ల ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ ఒంగోలు కొండపై వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించడం ద్వారా రమణారావు శాశ్వతమైన కీర్తిని సంపాదించుకున్నారని తెలిపారు. శ్రీగిరి దేవస్థాన అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని చెప్పారు. ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కేజీ.శంకర్, విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి జి.సూర్యప్రకాశరావులు ప్రసంగిస్తూ శ్రీగిరి దేవస్థానం జిల్లాలోనే ఒక ఉన్నతమైన ఆధ్యాత్మిక క్షేత్రమన్నారు. కార్యక్రమంలో ఐ.మల్లిఖార్జునరావు, ఎస్.సాయిబాబా, ధర్మకర్తల మండలి చైర్పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆలూరు లక్ష్మీకుమారి, జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాతృమూర్తి ప్రాధాన్యతను చాటిచెప్పే విధంగా నిర్వహించిన వకుళారాధనలో డాక్టర్ వి.బి.సాయికృష్ణ యాచేంద్ర సంగీత గేయధార కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

పేద విద్యార్థులకు కమ్మ వారి సేవా సంఘం చేయూత

ఒంగోలు కల్చరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థులకు ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం చేయూత అందించింది. శనివారం ఒంగోలు నగరం నిర్మల్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, కార్యదర్శి ఆలా హనుమంతరావు తదతరులు ఇందుకు సంబంధించిన చెక్కులను విద్యార్థులకు అందజేశారు. స్థానిక హర్షిణి డిగ్రీ కళాశాలలో బీసీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థికి, ఏడుగుండ్లపాడు హర్షిణి కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి రూ.40వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పావులూరి బాపయ్య, అబ్బూరి నవీన్ కుమార్, కన్వీనర్ కాట్రగడ్డ రఘు, గౌరవ సలహాదారు నాగబోయిన భాస్కరరావు, మహిళాధ్య క్షురాలు వడ్డెంపూడి సుజాత, కంచర్ల నారాయణ, దుగ్గినేని వెంకట్రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న సంఘ ప్రతినిధులు

మాగుంట శుభాకాంక్షలు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు బ్రిటీష్ పాలనపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు, ఎందరో త్యాగాల ఫలిత మేనని పేర్కొన్నారు. ఆ మహోద్యమకారులకు నివాళులర్పించి, అన్ని వేళలా దేశాన్ని కాపాడుతున్న సైనికులను అభినందిస్తూ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

శ్మశానవాటికలో అభివృద్ధి పనులు

నాగులుప్పలపాడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా మంజూరైన నిధులతో ఉప్పుగుండూరులోని ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధి పనులను తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు తేళ్ల జాన్సన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ శ్మశానవాటికలు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు రావడంతో శ్మశానవాటికలో చిల్లచెట్లు తొలగించడంతో పాటు మెరక తోలి చదునుచేసి మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆయా పనులను పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, వార్డు సభ్యులు అత్తంటి కోటేశ్వరరావు, జ్యోతుల గౌరి, కొలకలూరి లాజరు, కందుల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు కొలకలూరి నాగార్జున పాల్గొన్నారు.

'మేరుగ' వ్యాఖ్యలు హాస్యాస్పదం

నాగులుప్పలపాడు జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పరామర్శల పేరుతో వచ్చిన వైసీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని టీడీపీ మండలాధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్ విమర్శించారు. అమ్మనబ్రోలులో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి శనివారం నిర్వహించిన సమావేశంలో మనోజ్‌కుమార్ మాట్లాడుతూ తమ గ్రామంలో అట్రాసిటీ కేసును నమోదు చేయించింది వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులేనని మేరుగ నాగార్జున తెలుసుకోవాలన్నారు. తామంతా ఇలాంటి కేసులకు వ్యతిరేఖమని స్పష్టం చేశారు. తమ నాయకులపైన అసత్య ప్రచారం చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మెట్టు సుబ్బయ్యనాయుడు, మున్నంగి పున్నారెడ్డి, ఏడుగుండ్ల వెంకటేశ్వర్లు, వలేటి పాండురంగారావు, ఈదర నాని తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం

● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సైదా

ఒంగోలు క్రైం, జనవరి25 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆరోపించారు. శనివారం స్థానిక ప్రకాశంభవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సైదా, జిల్లా ఇన్‌చార్జ్ గౌతు సత్తేంద్రబాబు మాట్లాడుతూ కూటమి పాలనపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం దారుణంగా ఉందని చెప్పారు. కనీసం ఒక్క ఎన్నికల హామీని అమలు కాలేదని ధ్వజమెత్తారు. ప్రజలు పాలకులను ప్రశ్నించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్.గౌస్, కైపు వెంకటకృష్ణరెడ్డి, పాలపర్తి విజేష్‌రాజ్, ఉద్దండి మల్లిఖార్జునరావు, బొడ్డు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పశువైద్య శిబిరాలు

సంతనూతలపాడు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎండ్లూరు గ్రామంలో శనివారం 2,243 గొర్రెలకు, మేకలు, దూడలకు చికిత్సలు అందించినట్లు పశువైద్యాధికారులు చిరంజీవి, ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. అదేవిధంగా గొర్రెలకు, మేకలకు, దూడలకు నట్టలనివారణ మందును తాగించారు. అనంతరం పశుపోషకులకు ప లు సూచనలు చేశారు.


గొర్రెలకు నట్టలనివారణ మందు తాగిస్తున్న డాక్టర్ ప్రతాప్‌రెడ్డి

మర్లపాడులో..

టంగుటూరు: పశువుల ఉత్పాదకత పెంచే లక్ష్యంతో పశువైద్య శిబిరాలు కొనసాగిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ బేబీరాణి అన్నారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబీరాణి వైద్యశిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరంలో మొత్తం 371 పశువులు, కోళ్లకు పరీక్షలు నిర్వహించి బేబీరాణి చికిత్స అందించారు.

కనపర్తిలో..

నాగులుప్పలపాడు: కనపర్తిలోని పశువైద్యశాల వద్ద పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యురాలు సురేఖ పశువులకు వైద్య పరీక్షలను చేశారు. దూడలు, గొర్రెలకు నట్టల నివారణ మందు తాపించారు. పశుపోషకులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి ప్రేమ్‌కుమార్, సిబ్బంది పోతురాజు, దివ్య, శైలజ, మహిమ పాల్గొన్నారు.

కంప్యూటర్ వితరణ

సంతనూతలపాడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీహై స్కూల్‌కు శనివారం పూర్వ విద్యార్థులు కంప్యూటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకారెడ్డి, హెచ్ఎం ప్రమోద, పూర్వవిద్యార్థులు ఆర్.సుబ్బారావు, ఐ.నాగేశ్వరరావు, బి.రామలింగయ్య, ఎం.మురళీ, జి.స్వామి, సీమర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కంప్యూటర్‌ను అందిస్తున్న పూర్వవిద్యార్థులు

జాబ్‌మేళాకు విశేష స్పందన

మద్దిపాడు, జనవరి25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడ్‌ఆప్ ఆధ్వర్యంలో శనివారం మద్దిపాడులో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తారిక మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు 10మంది, రిలయన్స్ డిజిటల్‌కు ఏడుగురు, ఐసీఐసీఐ కంపెనీకి ఆరుగురు, శ్రీరామ్ చిట్స్‌కు ఏడుగురు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజయాదవ్, ఏవో ప్రసాద్, షేక్ బాషా, డి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నాయకుడికి నివాళి

సంతనూతలపాడు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులోని ఆర్యవైశ్యకళ్యాణమండపంలో శనివారం ఆర్యవైశ్యనాయకుడు గ్రంధి మల్లికార్జునరావు పెదకర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు వ్యాపారులు, పలు పార్టీల నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాధినేని శ్రీరామమూర్తి, బి.శంకర్, వైసీపీ మండల కన్వీనర్ డి.చెంచిరెడ్డి, యలమందారెడ్డి, ఆర్యవైశ్య మందిరం అధ్యక్షుడు వి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పేర్నమిట్టలో ర్యాలీ

సంతనూతలపాడు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పేర్నమిట్ట జడ్పీ హైస్కూల్ వద్ద శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరవికాసంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ జి.రమ, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అతను ప్రభుత్వ ఉపాధ్యాయుడు.. అప్పటికే పలు ప్రాంతాల్లో పని చేసి 2017లో సొంత గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చారు. బడిలో అన్నీ సమస్యలే. ఇరుకైన రెండు గదులు.. అంతేగాక శ్లాబు పెచ్చులూడుతుంది.. విద్యార్థులు కూడా అత్తెసరుగానే ఉన్నారు.. చాలామంది విద్య కోసం బయటప్రాంతాలకెళ్తున్నారు. వాటన్నింటినీ గమనించిన అతను పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఆయన కృషి ఫలించి గ్రామంలో విద్యాకుసుమాలు విరబూశాయి.. ఆ కథేంటో చదువుదాం...


పెద్దన్నపాలెంలో ప్రారంభానికి సిద్ధమైన ప్రభుత్వ పాఠశాల నూతన భవనం

గురుతర బాధ్యత

స్వగ్రామంలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు

- గ్రామస్థుల సహకారంతో రూ.7.60 లక్షలతో పాఠశాలకు స్థలం కొనుగోలు
- కొత్తస్కూలు భవనం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధం

అందరి సహకారంతో ముందుకు...


కటారు వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు, పెద్దన్నపాలెం

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి. ప్రాథమిక స్థాయిలోనే పునాదిని పదిలం చేయాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నాం. అందుకు మండల విద్యాశాఖాధికారి మార్గదర్శకత్వం, గ్రామస్థుల సంపూర్ణ సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి చెందుతోంది.

పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఇలా..

- తొలుత గ్రామానికి చెందిన విద్యార్థులు బయట ప్రాంతాల్లోని బళ్లల్లో చేరకుండా తల్లిదండ్రులను ఒప్పించారు.
- పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించి నమ్మకం కలిగించారు. విద్యార్థుల సంఖ్యను 93కు చేరేలా కృషి చేశారు.
- అసలే ఇరుకు గదుల్లో ఉన్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో సమస్య పెద్దదైంది. మరిన్నిగదులు అవసరమని భావించి ఆదిశగా దృష్టిసారించారు.
- గ్రామస్థుల సహకారం, గ్రామానికి చెంది వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడిన వారిని సంప్రదించి పాఠశాల అభివృద్ధికి చేపట్టే అంశాలను వివరించారు.
- వారి సహకారంతో రెండేళ్ల క్రితం గ్రామంలో రూ.7.60 లక్షలతో 56 సెంట్ల భూమిని కొన్నారు.
- ఆ స్థలంలో ప్రభుత్వ సహకారంతో మూడు తరగతి గదులతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టారు.
- ఇటీవల టీడీపీ ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం సహకారంతో రోడ్డు నుంచి పాఠశాల వరకు రూ.5 లక్షలతో సిమెంట్‌రోడ్డు నిర్మించేలా కృషి చేశారు.
- త్వరలో పాఠశాల భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు.

నాడు 37 మంది.. ప్రస్తుతం 93 మంది

దొనకొండ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దన్నపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కటారు వెంకటేశ్వర్లు. 2002 సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా నియమితులై వివిధ ప్రాంతాల్లో పనిచేసి 2017 ఆగస్టులో స్వగ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టారు. వచ్చిన వెంటనే బడి దుస్థితిని చూసి చలించిపోయారు. అప్పటికే శ్లాబు పెచ్చులూడిపడుతూ, విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక, కేవలం 32మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తుంది.



కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా..

గత కొన్నేళ్లుగా ఇరుకు గదుల్లో, పైకప్పు శ్లాబు పెచ్చులూడిపోతూ ప్రమాదకరంగా కొనసాగిన ప్రభుత్వ పాఠశాల త్వరలో కార్పొరేట్‌కు దీటుగా కొనసాగేందుకు సిద్ధమైంది. టీడీపీ కూటమి ప్రభుత్వంలో మారిన విద్యావిధానంలో భాగంగా పెద్దన్నపాలెం పాఠశాల ఐదుగురు ఉపాధ్యాయులతో ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా ఏర్పాటు కానున్నట్లు సమాచారం. పాఠశాలకు ప్రహరీ, కిచెన్‌షెడ్డు, టాయిలెట్లు నిర్మాణం జరిగితే కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల గుర్తింపు పొందుతుందని ప్రజలు చెబుతున్నారు.

రేపటిలోపు పరీక్ష ఫీజు చెల్లించాలి : డీఈవో

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్ఈడీ) 2023-25 బ్యాచ్ మూడవ సెమిస్టర్ పరీక్షకు ఫీజు ఎటువంటి అపరాధరుసుం లేకుండా ఈనెల 27వతేదీ వరకు చెల్లించవచ్చని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 రుసుంతో ఈనెల 31వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.250, 4 నుంచి 6 సబ్జెక్టులకు రూ.250, మూడు సబ్జెక్టులకు రూ.175, రెండు సబ్జెక్టులకు రూ.150, ఒక సబ్జెక్టుకు రూ.125 పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. కాగా డీఈఎల్ఈడీ 2024-25 బ్యాచ్ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజు రెగ్యులర్ విద్యార్థులకు, ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు ఈనెల 31వతేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.150, ఒకసారి ఫెయిల్ అయిన వారు 4నుంచి ఆరు సబ్జెక్టులకు రూ.150, మూడు సబ్జెక్టులకు రూ.140, రెండు సబ్జెక్టులకు రూ.120, ఒక్క సబ్జెక్టుకు రూ.100 పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో సూచించారు.

ఉత్తమ ఎన్నికల పురస్కారం అందుకున్న సీఐ

- అభినందించిన ఎస్పీ దామోదర్



సీఎస్ విజయానంద్ నుంచి అవార్డు అందుకుంటున్నసీఐ సూర్యనారాయణ

ఒంగోలుక్రైం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో జరిగిన 2024 ఎన్నికలలో సమర్థవంతంగా పనిచేసిన సీఐ సూర్యనారాయణకు ఉత్తమ ఎన్నికల పురస్కారం లభించింది. శనివారం విజయవాడలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో సీయస్ విజయానంద్ చేతుల మీదుగా సూర్యనారాయణ రూ.15 వేలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్, సెక్యూరిటీ మేనేజమెంట్ అవార్డు అందుకున్న సూర్యనారయణను ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందిచారు.

జనరంజకం.. ఉల్లాసభరితం

- అలరించిన మహిళల కోలాటం
- సందేశాత్మకంగా విద్యార్థుల ప్రదర్శనలు
- చిత్రలేఖన పోటీలో పలువురు
- రైతు భారతాన్ని ఆవిష్కరించిన చిన్నారులు

ఒంగోలు కల్చరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : ఒంగోలు పీవీఆర్ మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ కళాపరిషత్ కార్యక్రమాలు జనరంజకంగా కొనసాగుతున్నాయి. నిత్యం విభిన్న అంశాలతో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. శనివారం కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం టంగుటూరుకు చెందిన టంగుటూరు రాంబాబు బృందంచే నాదస్వర కచ్చేరి ఆకట్టుకుంది.


ఓ సన్నివేశంలో నగరంలోని పాఠశాల విద్యార్థులు

సాంకేతికత అభివృద్ధికి తోడ్పడాలి

సాంకేతిక పరిజ్ఞానం మనిషి, సమాజ అభివృద్ధికి తోడ్పడేదిగా ఉండాలే తప్ప వినాశనానికి దారితీయకూడదని చాటిచెప్పే విధంగా స్థానిక నారాయణ పబ్లిక్ స్కూలు, గాయత్రి గ్రామర్ స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన నాటిక విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుత పరిస్థితులలో చిన్న వయసు నుంచే ఏవిధంగా సెల్‌ఫోన్‌కు బానిస అవుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఏవిధమైన అనర్థాలు జరుగుతున్నాయి అనే అంశాన్ని విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. సాంకేతిక పరిజ్ఞానం అవసరమే కానీ దానిని మంచిమార్గంలో ఉపయోగించుకోవాలనే సందేశంతో ఈ నాటిక ప్రదర్శితమైంది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

కళాపరిషత్ కార్యక్రమాలలో భాగంగా విశాఖపట్నానికి చెందిన తెలుగు కళా సమితి కళాకారులచే నిశ్శబ్దమా నీ ఖరీదెంత సాంఘిక నాటిక ప్రదర్శితమైంది. పి.టి.మాధవ్ రచించగా చలసాని కృష్ణప్రసాద్ దర్శకత్వం వహించిన ఈ నాటికలో నటీనటులు తమ పాత్రలకు అనుగుణంగా చక్కటి హావభావాలను ప్రదర్శించి మెప్పించారు.

నగరానికి చెందిన పలువురు విద్యార్థులు కళాపరిషత్ ప్రాంగణంలో రైతు, స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. రైతు భారతాన్ని ఆవిష్కరిస్తూ గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేలా వారు ఈ ప్రదర్శన నిర్వహించారు.

అదేవిధంగా నిత్యం జరిగే చర్చాగోష్టిలో భాగంగా పర్యావరణ రహిత ఒంగోలు అనే అంశంపై స్వల్పకాలిక చర్చను ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు నిర్వహించగా ఈ చర్చలో పలువురు మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని పర్యావరణాన్ని కాపాడటానికి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆదేవిధంగా శనివారం ఉదయం నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో పెద్దసంఖ్యలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాలను కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు పర్యవేక్షించి, ప్రదర్శన సంస్థలకు ప్రదర్శనా పారితోషికం, జ్ఞాపికలను బహూకరించారు.


లయబద్ధంగా మహిళల కోలాటం

అలరించిన మహిళల కోలాటం

అద్దంకి శ్రీలక్ష్మి నరసింహ కోలాట భజన మండలి, దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో చెన్నుపల్లి నాగేశ్వరరావు నిర్వాహకులుగా వ్యవహరించిన మహిళల కోలాటం అబ్బురపరిచింది. వల్లాపల్లి, కొత్తపాలెం, వైదన, అనమనమూరు, అద్దంకి ప్రాంతాలకు చెందిన సుమారు 70 మంది మహిళలు పలు జానపద, భక్తి గీతాలకు తాళలయబద్ధంగా ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకుల కరతాళధ్వనులందుకుంది.



కళాపరిషత్‌లో ఆకట్టుకున్న ప్రదర్శనలు

అంత్యక్రియలను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పొదిలి మండలం నల్లూరు గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన యలగల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని శ్మశానవాటికలో అంత్యక్రియలు చేయకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ద్రావిడదేశం అధ్యక్షుడు వి.కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈమేరకు బీసీవై పార్టీ కార్యకర్తలతో కలిసి శనివారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో, కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు ఫిర్యాదుకు చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కె.సత్యనారాయణ, నర్రావుల శ్రీనివాస్, మిరియం శ్రీనివాసులు, మృతుడి తల్లి ఎలగాల అంజమ్మ, భార్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

చీమకుర్తి, జనవరి25(ఆంధ్రజ్యోతి): బాలోత్సవాల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో గత రెండురోజులుగా జిల్లాస్థాయిలో 8, 9, 10 విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. శనివారం చీమకుర్తిలో జరిగిన సభలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకూరి రఘుకిరణ్ మాట్లాడుతూ నవీన కాలానికి అనుగుణంగా విద్యార్థులు బహుముఖ నైపుణ్యాలు సాధన దిశగా కృషి చేయాలన్నారు. విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్ ఎల్లపుడూ చేయూత అందిస్తోందని చెప్పారు. కాగా చిత్రలేఖనంలో మహేశ్వరి, సురేంద్ర, పద్మ, దేశభక్తిగీతాల్లో తబిత, లావణ్య, వక్తృత్వంలో దివ్యశ్రీ, మానియా, చరిత్ర, వ్యాసరచనలో డాలిని, దుర్గాలక్ష్మి, తబిత, క్విజ్ పోటీల్లో మార్టూరుకు చెందిన వివేకానంద నెక్స్‌జెన్ స్కూల్‌కు ప్రథమ బహుమతి, చీమకుర్తికి చెందిన సీపీఎస్, చైతన్య టెక్నోస్కూల్‌కు ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కడవా రామకృష్ణ, కందుకూరి వెంకటసుధాకర్, డాక్టర్ హరిణి, అడుసుమల్లి శ్రీనివాసరావు, అంబటి వీరారెడ్డి, పరాంకుశం శ్రీనివాసమూర్తి, పోకూరి రామకృష్ణారెడ్డి, కోదాటి అంజనేయులు, దొంతు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులను అందజేస్తున్న రఘుకిరణ్

అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- జేసీ గోపాలకృష్ణ పిలుపు
- ఘనంగా ఓటర్ల దినోత్సవం



సీనియర్ ఓటర్లను సన్మానించిన జేసీ గోపాలకృష్ణ, అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకొని తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాలులో శనివారం జరిగిన కార్యక్రమంలో జేసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఓటింగ్ అతి పెద్ద పండుగని చెప్పారు. ఓటర్లందరూ నిష్పక్షపాతంగా తమ హక్కును వినియోగించుకోవాలన్నారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో పోలింగ్‌శాతం పరంగా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. పట్టణ ప్రాంత ఓటర్లు కూడా మరింత చురుకుగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. అనంతరం సీనియర్ ఓటర్లను జేసీ సత్కరించారు. తొలిసారి ఓటర్లుగా నమోదైన వారికి ఓటు గుర్తింపుకార్డులను అందజేయడంతో పాటు పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ముందుగా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడేలా తమ ఓటుహక్కును వినియోగించుకుంటామని జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఢిల్లీ నుంచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ ఇచ్చిన సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్లలో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై జేసీ, ఇతర అధికారులు సంతకాలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఆర్వో చినఓబులేషు, అధికారులు వెంకటనాయుడు, పార్థసారథి, రవికుమార్, సైమన్‌విక్టర్, కిరణ్‌కుమార్, కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- జడ్పీ సీఈవో చిరంజీవి



మాట్లాడుతున్న జడ్పీ సీఈవో చిరంజీవి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ నిర్వహణలో ఎంపీడీవోలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈవో చిరంజీవి సూచించారు. స్థానిక డ్వామా సమావేశపు హాలులో శనివారం జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎంపీడీవోల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల పరిషత్ ద్వారా బడ్జెట్ రూపకల్పన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. మండల పరిషత్‌కు కేటాయించిన నిధులు వినియోగంతో పాటు తీసుకోవాల్సిన పలు అంశాలను ఆయన వివరించారు. మండల ప్రజాపరిషత్ అంటేనే స్థానిక ప్రభుత్వాలు అని, అందులో పనిచేసే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. నిరంతరం మండల స్థాయిలో జరిగే కార్యక్రమాలను ఎంపీడీవోలు పర్యవేక్షించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయాలు పారదర్శకంగా ఉండటంతో పాటు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నారు. అనంతరం డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ రవికుమార్ తమ శాఖలకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో బాలమ్మ పాల్గొన్నారు.

అవీ..ఇవీ

పేద విద్యార్థుల ఉన్నతే ఆర్‌డీటీ లక్ష్యం



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఆర్‌డీటీ డైరెక్టర్ ఉషా పెర్రర్

పెద్దారవీడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పేద విద్యా ర్థులను ఉన్నత స్థాయికి తీసుకురావడమే ఆర్‌డీటీ లక్ష్యమని సంస్థ ఉమెన్ ఎంపర్‌మెంట్ డైరెక్టర్ ఉషా పెర్రర్ అన్నారు. మండలం లోని సానికవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థులకు శనివారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉషాపెర్రర్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ 525 పాఠశాలలలో 43,500 సైకిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి పాఠశాలకు రావాలన్న ఉద్ధేశ్యంతో సైకిళ్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి స్కూల్‌కు వచ్చి వారు నిర్ధేశించుకున్న లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. వారి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్, ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, ఆర్‌డీటీ మేనేజర్ నాగరాజు, ఎంఈవో శ్రీనివాసులు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎంమల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

30న రక్తదాన శిబిరం

గిద్దలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మహాత్మగాంధీ వర్ధంతిని సందర్భంగా ఈ నెల 30న వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం ఆవరణలో రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆవోపా అధ్యక్షులు దారా రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ఆరోగ్య ఉండి 45 కిలోలకు పైబడిన వారు 18-60 ఏళ్ల వయస్సు ఉన్న స్త్రీ, పురుషులు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు.

మహిళలకు చట్టాలు, సెక్షన్‌లపై అవగాహన

ఎర్రగొండపాలెం రూరల్ జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో మహిళలు న్యాయవ్యవస్థపై వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం న్యాయసహాయ న్యాయవాది ఏ ఉషశ్రీ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 'విధాన్ సే సమాధన్' మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో చట్టాలపై అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నా, ఇంకా వంటింటికే పరిమితం అయ్యేవారు ఉన్నారన్నారు. బాల్యవివాహాలు చేసుకోవడం నేరమన్నారు. మహిళల రక్షణ కోసం నిరంతరం న్యాయసేవాధికార సంస్థ అందుబాటులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ ఏ ఝాన్సీరాణి, న్యాయవాదులు జి గాలేశ్వరరావు, వి గోవర్ధన్, తహసీల్దార్ ఏ బాలకిషోర్, వెలుగు శాఖ అధికారులు, వెలుగు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

గిద్దలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, పీఎం పోషణ సమగ్ర శిక్షణలపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసింది. వివిధ రకాల రిజిష్టర్లు, పత్రాలు పరిశీలించింది. పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, ఆహారం నాణ్యతను బృందం సభ్యులు పరిశీలించారు. బాలికల తల్లిదండ్రులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు దిలీప్‌కుమార్, ఓబులేసు, హెచ్‌ఎం నాగభూషణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో గ్రీవెన్స్‌కు ముత్తుముల హాజరు



మంత్రితో కలిసి గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన గ్రీవెన్స్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామితో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో గ్రీవెన్స్‌లో పలు అర్జీలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్వీకరించారు.

670 కిలోల రేషన్ బియ్యం పట్టివేత



అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

పుల్లలచెరువు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పుల్లలచెరువులోని ఓ చిరు వ్యాపారి వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 670 కిలోల రేషన్‌బియ్యాని స్వాధీనం చేసుకున్నారు. ఇంటింటికి వెళ్ళి బియ్యం కోనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తుంటా డన్నారు. శనివారం ఉదయం బియ్యంను, ఆటోను స్థానిక ఎస్‌ఐ సంపత్ కుమార్, ఎన్‌ఫోర్సుమెంట్ డీటీ రాధాకృష్ణ, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మిర్చి రైతులకు నష్టాల ఘాటు

- అకాల వర్షాలతో పంటంతా తాలు
- మరో వైపు తెగుళ్లతో తగ్గిన దిగుబడులు
- అవీ కొనేవారు లేక అవస్థలు



మిర్చిలో వచ్చిన తాలుగాయలు

కంభం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మిర్చి రైతులకు ఈ ఏడాది కలిసిరాలేదు. ప్రకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని పంటలను సాగు చేస్తున్నా గతంలో నీటి ఎద్దడి, తెగుళ్ల బెడద రైతులను వెంటాడగా ఈ ఏడాది అకాల వర్షాలతో దిగుబడులు కోల్పోయారు. పంటలో అధిక భాగం తాలు వచ్చింది. వచ్చిన పంటనైనా అమ్ముకుని పెట్టుబడులైనా రాబట్టుకుందామనుకుంటే తాలు కాయలను కొనేవారు లేక రైతులు నానా యాతన పడుతున్నారు.

అకాల వర్షాలతో నష్టం

కంభం సబ్ డివిజన్‌లోని కంభం, బేస్తవారపేట, అర్థవీడు మండలాల్లో సూరేపల్లి, కందులాపురం, జంగంగుంట్ల, లింగోజీపల్లి, తురిమెళ్ల, యర్రబాలెం, లింగాపురం, నాగులవరం, మాగుటూరు, రంగాపురం, యాచవరం, చీమలేటిపల్లి, కొత్తూరు, అక్కపల్లి, కొత్తపేట, బసినేపల్లి, గలిజేరుగుళ్ల తదితర గ్రామాలలో మిర్చి అధిక విస్తీర్ణంలో సాగుచేశారు. కంభం మండలంలో 550 హెక్టార్లు, అర్థవీడు మండలంలో 2000 హెక్టార్లు, బేస్తవారపేట మండలంలో 2640 హెక్టార్లలో మిర్చిని సాగు చేసినట్లు తెలుస్తోంది. గత ఏడాది వర్షాలు కురవక బోర్లు వట్టిపోయి దిగుబడి భారీగా తగ్గిపోయింది. ప్రస్తుతం వర్షాలు ఎక్కువై చెట్ల మీద ఉన్న కాయ తెల్లగా మారి తాలు కాయలుగా మారాయి. దీనికితోడు తెగుళ్ల బెడద వెంటాడింది.



మిరపకాయలు గ్రేడ్ చేస్తున్న కూలీలు

దిగజారుతున్న ధరలు

ప్రస్తుతం పంటకు ఎండు తెగులు, నల్లి తెగులు, ఎర్ర తెగులు, ముడత తెగులు, బూడిద తెగులు సోకి దిగుబడులు తగ్గాయి. అధిక శాతం మిర్చి తాలు కాయలుగా మారాయి. ఒకవైపు గుంటూరు యార్డులో మిర్చి ధర పతనమవుతోంది. గత ఏడాది తేజ రకం మిర్చి క్వింటా రూ.19 వేలు ఉండగా ఈ ఏడాది రూ.12వేల కంటే ఎక్కువ పలకడం లేదు. కోత కూలీలకు ఎకరానికి 60వేలు, దుక్కి దున్నేందుకు 20వేలు, ఎరువులు, పురుగు మందులకు 50వేలు, అన్ని కలిపి ఎకరాకు దాదాపు 1.50లక్షలు పెట్టుబడి అయింది. అధిక వర్షాలు కురవడంతో ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదు. అవి కూడా తాలు కాయలు వచ్చాయని రైతులు వాపోతున్నారు.

అధ్వానంగా కౌలు రైతుల స్థితి

కౌలురైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అకాల వర్షాలతో పంట తెగుళ్లబారిన పడి దిగుబడి తగ్గింది. దీనికితోడు ధరలు కూడా తగ్గడంతో ఏమి చేయాలో తెలియక కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దిగుబడితో పాటు ధరలు కూడా తగ్గాయి



నేను 6 ఎకరాల్లో మిర్చి పంట వేశాను. అకాల వర్షాల వలన కాయలకు తెగుళ్ళు సోకి చెట్లపైనే సాలు కాయలుగా మారాయి. దిగుబడి తగ్గడంతోపాటు ధరలు కూడా క్షీణించాయి. ఏమి చేయాలో అర్థంకావడం లేదు.

- మాదిరెడ్డి రంగమ్మ, మహిళ రైతు, కంభం

ఎకరాకు రూ.70వేలు నష్టం



10 ఎకరాల్లో మిర్చి సాగు చేశాను. అకాల వర్షాల వలన పంటకు నల్లితెగులు సోకడంతో దిగుబడి తగ్గడంతోపాటు సాలు కాయలు వచ్చాయి. గతంలో క్వింటా 19వేలు ఉండగా ప్రస్తుతం 12వేలు పలుకుతున్నది. ఎకరాకు 1.50లక్షలు ఖర్చు కాగా 70వేలు కూడా వచ్చే పరిస్థితి లేదు.

- కర్ణ రాజేశ్వర్‌రెడ్డి, రైతు, కంభం

అంబేడ్కర్ కృషిని విద్యార్థులకు తెలియజెప్పాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు



శ్రీనివాసరావును సన్మానిస్తున్న గిద్దలూరు బీజేపీ నాయకులు

గిద్దలూరుటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాణం కోసం చేసిన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు సూచించారు. శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని స్థానిక స్ప్రింగ్‌బోర్డు పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ.నారాయణ, బీజేపీ నాయకులు దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసింహులు, గిద్దలూరు సుబ్బరాయుడు, ఖాదర్‌భాషా ఉన్నారు. తొలుత గిద్దలూరు పర్యటనలో భాగంగా గిద్దలూరు వచ్చిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులుకు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక సాయిబాబా ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ను పట్టణ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, కొ వ ు రో ల ు మండల పార్టీ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్‌మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానిం చారు. పార్టీ పటిష్ఠతకు అందరూ కృషి చేయాలని ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు సూచించారు.

బీజేపీని బలపర్చాలి

మార్కాపురం వన్‌టౌన్ : వార్డు, గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలపర్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా పి.ఆంజనేయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక స్ఫూర్తి పాఠశాలలో దివ్యాంగులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారావు, సరోజిని, నాగేశ్వరరావు, బి.కృష్ణ పాల్గొన్నారు.

ఆటలతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం



ఆటల పోటీలు ప్రారంభిస్తున్న న్యాయాధికారి దేవేందర్‌రెడ్డి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆటలతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం సమకూరుతుందని మార్కాపురం సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయవాదులకు బార్ అసోసియేషన్ తరపున స్థానిక ఎస్‌వీకేపీ కళాశాలలో క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలు ప్రారంభించిన న్యాయాధికారి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీడలకు కాస్త సమయం కేటాయించాలన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం జరిగిన పోటీలో న్యాయవాది మొఘల్ అన్వర్ బేగ్ టీం టోర్నమెంట్ విజేతగా నిలిచింది. కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి జె.కిశోర్‌కుమార్, మెజిస్ట్రేట్ ఎం.బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.కాశయ్య, అనిల్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కాటంరాజు ఆలయ అభివృద్ధికి సహకారం

టీడీపీ వై.పాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు



ఎరిక్షన్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న బీసీ సంఘం నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): యాదవుల ఆరాధ్య దైవం వేనూతల కాటంరాజు గంగాభవానీ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. స్థానిక బీసీ భవనంలో యాదవుల ఆత్మీయ సమావేశానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయంలో టీడీపీ ఆధ్వర్యంలోనే ఓవర్ హెడ్ ట్యాంకు, విద్యుత్ బోరు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ స్థాయి పెంచామన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రకటించిన విధంగా బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో పిన్నిక లక్ష్మీప్రసాద్, గుమ్మా గంగరాజు, ఎం.గురవయ్య, పోలు రాజు, వెంకటేశ్వర్లు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ యాదవ నాయకులు ఎరిక్షన్ బాబును సన్మానించారు.

తిరునాళ్లకు క్రికెట్ పోటీలు



క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న ఎస్సై కోటేశ్వరరావు

గిద్దలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను స్థానిక ఎస్సై కె.కోటేశ్వరరావు ప్రారంభించారు. గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు. నిత్యసాధన ద్వారా విజయాలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎ.ఉదయ్‌శంకర్, షేక్ ఖాదర్‌వలి, కృష్ణ, రామకోటయ్య, యువకులు పాల్గొన్నారు.

పశుసంరక్షణకు ప్రాధాన్యం

పెద్దారవీడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పశుసంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పశువైద్యాధికారి బాలూనాయక్ అన్నారు. మండలంలోని పెద్దారవీడులో బాలూనాయక్, మద్దలకట్టలో వీర నారాయణ ఆధ్వర్యంలో శనివారం పశువైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలూ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పశు వైద్యశిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులు వ్యాధి బారినపడిన వెంటనే వైద్యుల వద్దకు తీసువచ్చినట్లయితే తగు చికిత్స అందజే స్తామన్నారు. మెరుగైన ఫలితం ఉంటుంద న్నారు. ఈ వైద్య శిబిరాలలో సుమారు 70 పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, ఎంపీటీసీ వేణుగోపాల్‌రెడ్డి, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు శివయాదవ్, టీడీపీ నాయకులు గొట్టం శ్రీనివాసులరెడ్డి, అల్లు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు కంభం వాసి



చాట్ల రుత్విక్‌బాబు

కంభం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు కంభం విద్యార్థి చాట్ల రుత్విక్‌బాబుకు ఆహ్వానం అందడంతో ఢిల్లీ వెళ్లాడు. ఎర్రకోటలో 76వ గణతంత్రదినోత్సవ వేడుకల్లో ప్రధాని జాతీయ జెండా ఎగురవేసే వేడుకల్లో ఎన్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ తరపున గుంటూరు హిందూ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం అభ్యసిస్తున్న రుత్విక్ బాబుకు ఆహ్వానం అందినట్లు, ఎన్ఎస్ఎస్ పేరేడ్‌లో పాల్గొనడం గర్వకారణంగా ఉందని కుటుంబసభ్యులు డానియేలు, బాబు తెలిపారు.

కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇబ్బడిముబ్బడిగా పెరిగి ప్రజలను కరుస్తున్న కుక్కల బెడదను తగ్గించడానికి మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధులలో కుక్కలను పట్టుకున్నారు. వాటికి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణ మాట్లాడుతూ, కుక్కలకు పునరుత్పత్తి తగ్గించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోజుకు 20 నుంచి 25 కుక్కలను పట్టి ఒంగోలుకు తరలిస్తున్నామన్నారు. అక్కడ పశువైద్య నిపుణుల ఆధ్వర్యంలో కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించి తిరిగి పట్టణంలో ప్రత్యేక ప్రాంతాలలో వదులుతామన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నాగేశ్వరరావు



నాగేశ్వరరావు (ఫైల్)

గిద్దలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరు మండల ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా సూరె నాగేశ్వరరావు, కార్యదర్శిగా సూరె రామచంద్రరావు, కోశాధికారిగా ఆరవీటి చంద్రశేఖర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా గర్రె పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా గర్రె లక్ష్మీనారాయణ, గర్రె ప్రసాద్, కె.శ్రీనివాసులు, కార్యదర్శులుగా కె.నాగరాజు, డి.శ్రీనివాసరావు, వి.నరంజన్, ఉప కోశాధికారిగా ఎస్.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రకటన

మా ఖాతాదారులు శ్రీ.సనాల శివశంకర్, శ్రీ సనాల శ్రీనివాసులు, మరియు ఇతరులు 3వ వార్డు, మార్కాపురం మున్సిపాలిటీ, తూర్పు సరిహద్దులో ఉన్న కొట్టం యొక్క సంపూర్ణ యజమానులు మరియు యజమానులు: చక్కా బాలయ్య తదితరులు, దక్షిణం: రస్తా, పడమర : జక్కా మల్లయ్య యొక్క వరండా, ఉత్తరం: జక్కా నారాయణ మొదలైన వారు, తూర్పు నుండి పడమర 7 గజాలు, దక్షిణం నుండి ఉత్తరం 15 గజాలు. నా క్లయింట్లు ఓ.ఎస్ లో విజయం సాధించారు. 1986లో నెం. 163 కోర్టు జిల్లా మునిసిఫ్ కోర్టు, మార్కాపూర్ తీర్పు మరియు డిక్రీ ద్వారా ఫైల్ పై 13.10.2009 పేర్కొన్న తీర్పు మరియు డిక్రీ ఎ.ఎస్.లో ధృవీకరించబడ్డాయి. 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం కోర్టు యొక్క ఫైల్ పై 2012 నం 44 మరియు 05.09.2012న అప్పీల్‌ను కొట్టివేసింది. అమరావతిలోని గౌరవనీయమైన హైకోర్టులో 2013 రెండవ అప్పీల్ నంబర్ 116 పెండింగ్‌లో ఉందని, అది తుది విచారణకు రాబోతోంది. ఈ దశలో అప్పీలుదారుడు పున్నోజ్జు పిచ్చయ్య తనకు ఎటువంటి హక్కు లేని నోటీసు షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతం చేస్తానని గ్రామంలో ప్రకటించాడు. అందుకని, పున్నోజ్జు పిచ్చయ్యతో నోటీసు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎలాంటి విక్రయ లావాదేవీలు జరపవద్దని సామాన్య ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎవరైనా నా క్లయింట్ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, అటువంటి వ్యక్తులు సివిల్ మరియు క్రిమినల్ చట్టం కింద ప్రాసిక్యూట్ చేయబడతారు. మరియు దాని ఖర్చు మరియు పర్యవసానాలకు వారు బాధ్యత వహిస్తారు.

ఎం. ఆర్. ఎస్. శ్రీనివాస్, న్యాయవాది
మార్కాపురం, **9849015645**

ఓటు పౌరుల ప్రాథమిక హక్కు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పవిత్రమైన ఓటు పౌరుల ప్రాథమికహక్కు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కందుల స్వయంగా బైక్ నడపగా సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ వెనకకూర్చున్నారు. అనంతరం నాయుడువీధిలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, ఎంఎస్.కరాటే స్కూల్ విద్యార్థులు కరాటే విన్యాసాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సీఐ పి.సుబ్బారావు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, తహసిల్దార్ చిరంజీవి పాల్గొన్నారు.

కంభం : మండలంలో జాతీయ 15వ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కంభం ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ కిరణ్ పలువురు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రతిఒక్కరూ ఓటు వేసి రాజ్యాంగాన్ని పటిష్టం చేయాలన్నారు. ఎంఇఒ కార్యాలయంలో ఎంఈవో మాల్యాద్రి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు.



ముగ్గుల పోటీలను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కందుల. అధికారులు

గిద్దలూరు : గిద్దలూరులో ఓటర్లదినోత్సవ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. రెవెన్యూ కార్యా లయం నుంచి కుమ్మరాంకట్ట మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల నమోదును పెంచడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలు అందచేశారు. సీనియర్ ఓటర్లను సన్మానిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్, ఎంఈవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీనాయక్, వీఆర్‌వో సంఘం జిల్లా అధ్యక్షులు వై.పి.రంగయ్య పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

త్రిపురాంతకం : మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జడ్పీ పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద అధికారులు, బీఎల్‌వోలు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు, విలువ, వినియోగంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీ పుల్లారెడ్డి, ఆర్‌ఐ ముకుందహరి, ఎంఈవో రాజశేఖరరెడ్డి, ఎస్సై శివబసవరాజు, ఈవోఆర్డీ రామసుబ్బయ్య, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత

ఎర్రగొండపాలెం రూరల్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండడం వాటిని సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దారు కె బాలకిషోర్ అన్నారు. శనివారం .జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు, విద్యార్థులతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పోటీలను నిర్వహించగా, విజేతలకు నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఎస్ చంద్రశేఖర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, రెవెన్యూ విద్యాశాఖ తదితర శాఖల అధికారులతో పాటు రాజకీయ నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి జవహర్‌లాల్ నాయక్

పెద్దదోర్నాల, జనవరి 25(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ పథకాలను చెంచు గిరిజనులు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ అన్నారు. స్థానిక శివసదన్‌లో సెంటర్‌ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఏవో జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయంలో ఏక పంట మాని బహుళ పంటలు సాగుచేయాలన్నారు. ఆహార పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా పెట్టుబడులు లేని ప్రకృతి సేద్యం చేయాలని, ఉపాధి పనుల్లో భాగంగా పండ్లతోటల పెంపకం, పశువుల షెడ్లు ద్వారా పశువులు, మేకలు, గొర్రెలు పెంపకం చేపట్టాలన్నారు. వ్యవసాయ భూములను బీళ్లుగా ఉంచకుండా సాగులోకి తీసుకురావాలన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ తదితర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ టీఏ లాల్‌అహ్మద్, ఆర్ఓఎఫ్ఆర్ కోఆర్డినేటర్ మంతన్న, సంస్థ సిబ్బంది బాలరాజు, నాగపుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

అప్పు తీర్చమని అడిగినందుకు దాడి

గిద్దలూరు టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వ్యాపారపరంగా ఇచ్చిన అప్పు చెల్లించమని అడిగినందుకు వ్యక్తిపై దాడి చేసిన ఘటన గిద్దలూరు పట్టణంలోని మూడు కొళాయిల సమీపంలో చోటుచేసుకొంది. గిద్దలూరుకు చెందిన కాశిరెడ్డి అనే వ్యక్తికి జి.వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి వ్యాపారపరంగా రూ.60వేలు ఇవ్వాల్సి ఉంది. అప్పు చెల్లించమని అడిగిన కాశిరెడ్డిపై వెంకటేశ్వరరెడ్డి దాడి చేయడంతో కాశిరెడ్డికి గాయాలయ్యాయి. కాశిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ సీఐ కె.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవీ..ఇవీ


దర్శి 14వ వార్డులో ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

శివారు కాలనీల్లో మురుగు కాల్వలు, సీసీరోడ్లు

దర్శి, జనవరి 25(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలోని శివారు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. 14వ వార్డులో శనివారం ఆయన అధికారులతో కలిసి పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ వార్డులో పలు వీధుల్లో సీసీరోడ్లు, మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు తెలిపారు. అధికారులతో చర్చించి వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆర్. పద్మ, తిరుపతయ్య, టీడీపీ నాయకులు శ్రీనాథ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటనారాయణ, డి. బాలాజీ, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఓ ప్రయివేటు పాఠశాలలో టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉంచటంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్

ప్రైవేటు పాఠశాలల్లో పరిశుభ్రత లేకుంటే చర్యలు

● మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్

కనిగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు పాఠశాలల్లో టాయిలెట్స్, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్ హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ జోసఫ్ దానియేలు ఆదేశాలతో శనివారం పట్టణంలో వివిధ ప్రయివేటు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఎదురుగా ఉన్న ప్రయివేట్ పాఠశాలలో టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు వినియోగించే టాయిలెట్స్‌ను రోజూ ఫినాయిల్‌తో శుభ్రపరచటంతో పాటు హ్యాండ్ వాష్ బేసిన్‌లలో టాయిలెట్స్ వాటర్ బయటికి పోయే జాలీల వద్ద నాఫ్తాలిన్ బాల్స్ వేయాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించటంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

కొండమట్టి తరలింపు అడ్డగింత

తాళ్లూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : కొర్రపాటివారిపాలెం కొండ మట్టిని హైవే రోడ్డు నిర్మాణ నిర్వాహకులు తరలిస్తుండగా గ్రామానికి చెందిన 20 మందికి పైగా పశువులు మేపుకునే మహిళలు


మహిళలతో మాట్లాడుతున్న సీఐ రామారావు

అడ్డుకున్నారు. రోడ్డు నిర్వాహకులు పర్మిషన్ ఉందన్నా వినలేదు. తాము పేద వర్గాల వారిమని, తమకు గ్రామంలో ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, గొర్రెలు, మేకలు, పశువులపై ఆధారపడి జీవిస్తున్నామని, అందువల్ల కొండ మట్టి తరలించ వద్దని తెలిపారు. మహిళలు వినక పోవటంతో రోడ్డు నిర్మాణ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ రామారావు నేతృత్వంలో దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసులు, మహిళా పోలీసులు దాదాపు 50 మంది కొండ వద్దకు చేరుకున్నారు. దర్శి సీఐ రామారావు కొండ వద్దనుంచి మహిళలను వెళ్లి పోవాలని, రోడ్డునిర్మాణం కోసం ప్రభుత్వం మట్టితీసుకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. తరలింపును అడ్డుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అయినా మహిళలు వినక పోవటంతో మహిళా పోలీసులతో అక్కడ నుంచి వారిని పంపిచి వేశారు. అనంతరం యథాప్రకారం రోడ్డు నిర్మాణం కోసం మట్టిని తరలించారు.

ప్రకటన

మా ఖాతాదారులు శ్రీ.సనాల శివశంకర్, శ్రీ సనాల శ్రీనివాసులు, మరియు ఇతరులు 3వ వార్డు, మార్కాపురం మున్సిపాలిటీ, తూర్పు సరిహద్దులో ఉన్న కొట్టం యొక్క సంపూర్ణ యజమానులు మరియు యజమానులు: చక్కా బాలయ్య తదితరులు, దక్షిణం: రస్తా, పడమర : జక్కా మల్లయ్య యొక్క వరండా, ఉత్తరం: జక్కా నారాయణ మొదలైన వారు, తూర్పు నుండి పడమర 7 గజాలు, దక్షిణం నుండి ఉత్తరం 15 గజాలు. నా క్లయింట్లు ఓ.ఎస్ లో విజయం సాధించారు. 1986లో నెం. 163 కోర్టు జిల్లా మునిసిఫ్ కోర్టు, మార్కాపూర్ తీర్పు మరియు డిక్రీ ద్వారా ఫైల్ పై 13.10.2009 పేర్కొన్న తీర్పు మరియు డిక్రీ ఎ.ఎస్.లో ధృవీకరించబడ్డాయి. 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం కోర్టు యొక్క ఫైల్ పై 2012 నం 44 మరియు 05.09.2012న అప్పీల్‌ను కొట్టివేసింది. అమరావతిలోని గౌరవనీయమైన హైకోర్టులో 2013 రెండవ అప్పీల్ నంబర్ 116 పెండింగ్‌లో ఉందని, అది తుది విచారణకు రాబోతోంది. ఈ దశలో అప్పీలుదారుడు పున్నోజ్జు పిచ్చయ్య తనకు ఎటువంటి హక్కు లేని నోటీసు షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతం చేస్తానని గ్రామంలో ప్రకటించాడు. అందుకని, పున్నోజ్జు పిచ్చయ్యతో నోటీసు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎలాంటి విక్రయ లావాదేవీలు జరపవద్దని సామాన్య ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎవరైనా నా క్లయింట్‌ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, అటువంటి వ్యక్తులు సివిల్ మరియు క్రిమినల్ చట్టం కింద ప్రొసిక్యూట్ చేయబడతారు. మరియు దాని ఖర్చు మరియు పర్యవసానాలకు వారు బాధ్యత వహిస్తారు.

ఎం. ఆర్. ఎస్. శ్రీనివాస్, న్యాయవాది మార్కాపురం, **9849015645**

30న దివ్యాంగులకు పరికరాల గుర్తింపు శిబిరం

కనిగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులకు అవసరైమన పరికరాల గుర్తింపు శిబిరం ఈనెల 30న నిర్వహించటం జరుగుతుందని వికలాంగుల హక్కుల వేదిక నాయకులు మల్లిఖార్జున్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అమరావతి ప్రాంగణంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు కావలసిన పరికాలను గుర్తిస్తామని తెలిపారు. జనవరి 30వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని, వికలాంగులకు అవసరమైన మూడు చక్రాల సైకిల్, త్రీవీలర్ బ్యాటరీ బండ్లు, చంక కర్రలు, చేతి కర్రలు, వాకర్లు, వీల్ ఛైర్లు, చెవిటి మిషన్లు, అంధులకు చేతి కర్రలు, రోడ్డు ప్రమాదాల్లో కాళ్ళు, చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు ఈ క్యాంపులో గుర్తించి అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూ సమస్యల విముక్తికి సమగ్ర రీసర్వే

పైలెట్ ప్రాజెక్టుగా వీవీపురం ముమ్మరంగా రీసర్వే

దొనకొండ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని రైతుల భూములకు ఎదురైన చిక్కుముడులకు టీడీపీ కూటమి ప్రభుత్వం విముక్తి లభించేలా చర్యలు చేపట్టింది. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరిం చేస్తామంటూ గత వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పి భూముల రీసర్వే పేరుతో గ్రామాల్లో నాడు హడావుడి చేసింది. తీరా ఏ గ్రామంలో అయితే భూములు సర్వే చేశారో అక్కడ గతంలో కంటే ఎక్కువ సమస్యలను సృష్టించారు. దీని వల్ల భూయజమానులకు కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. వీటి నుంచి బయటపడలేక సతమతమవుతున్నారు. వీటిని పరిష్కరించాలంటూ బాధిత భూయజమానులు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రైతుల భూ సమస్యలను గుర్తించిన టీడీపీ కూటమి ప్రభుత్వం రైతులకు, భూయజమానులకు న్యాయం చేయాలని నిర్ణయించి గ్రామాల్లో పక్కాగా భూముల సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టింది. దీంతో దొనకొండ


వీవీపురం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూముల రీసర్వే

మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద వీవీపురం రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేశారు. వీవీపురం రెవెన్యూ పరిధిలో 42 సర్వేనెంబర్లలో 274.69 ఎకరాల పట్టాభూమి, 40.05 ఎకరాల ప్రభుత్వభూమి మొత్తం 314.74 ఎకరాల భూమి ఉంది. ఈ భూముల్లో సమగ్ర రీసర్వే నిమిత్తం ఎంపికైన వీఆర్వోలు మాచర్ల, శివ కోటేశ్వరరావు, షేక్ ఖాజామొహిద్దీన్, అర్లయ్య, సర్వేయర్లు శ్రీను, టి ధనలక్ష్మి, వెంకటరావు, సుబ్బయ్య, వెంకట సుబ్బయ్య, కోటేషులు మూడు బృందాలుగా తహసీల్దార్ రమాదేవి పర్యవేక్షణలో రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్ పరికరంతో ముమ్మరంగా భూముల రీసర్వే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వీవీపురం రెవెన్యూలో చేపడుతున్న భూ సర్వేలో ఎటువంటి చిన్న పొరపాటుకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా భూముల వివరాలను నమోదు చేస్తున్నారు.

రైతుల ఇబ్బందులను గుర్తించే రీసర్వే



వైసీపీ ప్రభుత్వంలో భూముల రీసర్వే తప్పులతడకగా చేపట్టడంతో రైతులకు ఉన్న సమస్యలు కాక కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయి. రైతుల ఇబ్బందులను గుర్తించే టీడీపీ కూటమి ప్రభుత్వం సమగ్ర భూ సర్వేకు శ్రీకారం చుట్టి భూ సమస్యలు తొలగించే చర్యలు చేపట్టింది.

- మోడి వెంకటేశ్వర్లు, రైతు, బ్రహ్మారావుపేట

రీసర్వేలో తప్పులు రాకుండా చూడాలి

తాళ్లూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామభద్రాపురం గ్రామంలో జరుగుతున్న రీసర్వేలో తప్పులురాకుండా చూడాలని జిల్లా సర్వే అధికారి గౌస్ బాష తెలిపారు. గ్రామంలో జరుగుతున్న రీసర్వేను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ముందస్తుగా నోటీసులు ఇచ్చారా లేదాఅని రైతులను నడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి హద్దులు సరిగా గుర్తిస్తున్నది లేనిది తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో పరిశుద్ధరావు,మండల సర్వేయర్ వై.శ్రీనివాసరావు, వీఆర్‌వో చంద్రశేఖర్‌రావు, విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.


రీజర్వే జరుగుతున్న రామభద్రాపురం రైతులతో మాట్లాడుతున్న జిల్లా సర్వే అధికారిగౌస్‌బాషా


ముండ్లమూరులో అద్దంకి - దర్శి ప్రధాన రహదారిని దట్టంగా కమ్మేసిన మంచు


మంచులో లైట్లు వేసుకుని వస్తున్న వాహనాలు


కురిచేడు ప్రాంతంలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు

కమ్మేసిన మంచు

ముండ్లమూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం తెల్లవారు జామున 3 గంటల నుంచే పొగమంచు రహదారులను కమ్మివేసింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తెల్లవారు జామున 3 గంటలకు పట్టిన మంచు ఉదయం 10 గంటల వరకు కూడా వదల్లేదు. మండలంలోని అద్దంకి - దర్శి ప్రధాన రహదారి పూర్తిగా మంచుతో నిండి పోయింది. ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఏ మాత్రం కనపడక పోవటంతో వాహన చోదకులు లైట్లు వేసుకొని చిన్నగా ముందుకు కదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. దర్శి నుంచి అద్దంకికి 35 కిలో మీటర్లు ఆర్‌అండ్‌బీ రహదారి కేవలం ముప్పావుగంట పట్టే ప్రయాణం కాస్త మంచుకారణంగా గంటరన్నరకు పైగా సమయం పడుతోంది. ఇక వరి పొలాలను సైతం మంచు వదల్లేదు. మొత్తం మీద మండలంలో ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులను సైతం మంచుతో నిండి పోయాయి.

వాహనదారుల అవస్థలు

కురిచేడు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కురిచేడును శనివారం ఉదయం పొగమంచు కమ్మేసింది. వాహనాలు హెడ్‌లైట్లు ఆన్ చేసుకుని నెమ్మదిగా నడిచాయి. గత మూడు రోజుల నుంచి కురిచేడులో పొగమంచు ఎక్కువగా కురుస్తున్నది. ఉదయాన్నే సాధారణ అవసరాలకు బయటకు రావాలంటే బయట ఏమీ కనపడని పరిస్థితి ఉంది. వాహనాలు సైతం హెడ్‌లైట్లు వేసుకుని ఒకదాని వెనుక ఒకటి ప్రయాణించాయి. ద్విచక్రవాహనదారులు ఎదురుగా రోడ్లమీద ఉన్న కుక్కలను గమనించక ప్రమాదాలకు గురయ్యారు. మరో నాలుగు రోజులు పొగమంచు ఉండు అవకాశాలున్నాయని వాతావరణశాఖాధికారులు అంటున్నారు.

ఓటు హక్కుతోనే సుపరిపాలకుల ఎంపిక సాధ్యం

● తహసీల్దార్ రవికిషోర్

కనిగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓటు హక్కుతోనే సుపరిపాలకులను ఎన్నుకోవటం సాధ్యమవుతుందని తహసీల్దార్ రవికిషోర్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండు సెంటరులో మానవహారంగా ఏర్పడి ఓటు నమోదు, హక్కు పొందుతామంటూ ప్రతిజ్ఞ చేశారు.


పామూరు బస్టాండు సెంటరులో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఈ కార్యక్రమంలో ఎంఈవోలు యావీ నారాయణరెడ్డి, దేవిరెడ్డి రామిరెడ్డి, సంజీవి, డీటీ రమేష్, మున్సిపల్ చైర్మన్ గఫార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

దొనకొండ : గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బి. రమాదేవి స్పష్టం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్లకార్డులు చేబూని ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు.

వజ్రాయుధంతో సమానం

ముండ్లమూరు : ఓటు వజ్రాయుధంతో సమానమని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ సిటిజన్‌లు కావూరి రామయ్య, చంద్రయ్యలను ఘనంగా సన్మానించారు.

ప్రజాస్వామ్యానికి ఓటే ఊపిరి

పామూరు : పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనుగడకు ఓటే ఆయుధమని ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని ఎంఈవో కరణ కుమారి తెలిపారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంపై విద్యార్థులతో కలిసి శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి స్థానిక మమ్మీ డాడీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఓటు హక్కును బాధ్యతగా భావించాలి

దర్శి : ఓటుహక్కును బాధ్యతగా భావించి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దర్శి నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారి ఎస్ జాన్సన్ సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దర్శిలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ డి. దేవప్రసాద్, దర్శి డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంఈవో రమాదేవి, నగర పంచాయతీ కమిషనర్ వై. మహేశ్వరరావు, సంఘసేవకుడు జీవీ రత్నం, పలు కళాశాలలు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కురిచేడులో ర్యాలీ

కురిచేడు : స్థానిక తహసీల్దార్ రజనీ కుమారి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ శనివారం జరిగింది. కార్యాలయ సిబ్బంది, శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు కలసి తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు.

తాళ్లూరులో

తాళ్లూరు :జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తాళ్లూరులో ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం నుంచి జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు.

పీసీపల్లిలో

పీసీపల్లి : ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అని పీసీపల్లి తహసీల్దార్ సీహెచ్ ఉష అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

నేడు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

కనిగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. గుంటూరు పెదకాకానికి చెందిన శంకర కంటి ఆసుపత్రికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఈ శిబిరంలో రోగులను పరీక్షించి వారికి కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నారు. కంటి పరీక్ష చేయించుకోదలచిన వారు తమ ఆధార్ కార్డుతో పాటు రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జెరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవటంతో పాటు వారికి అందుబాటులో ఉండే ఫోన్ నెంబర్‌ను కూడా తీసుకురావాలని తెలిపారు.

ఉత్తమ ఏఈఆర్‌వో అవార్డు అందుకున్న శ్రావణ్‌కుమార్

దర్శి జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఉత్తమ ఏఈఆర్‌వో అవార్డును దర్శి తహసీల్దార్ ఎం. శ్రావణ్‌కుమార్ శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సీఎస్ విజయానంద్ చేతుల మీదుగా అందుకున్నారు. గత ఎన్నికల సమయంలో బాపట్ల నియోజకవర్గంలో ఆయన ఏఈఆర్‌వోగా పనిచేశారు. అక్కడ విధులు సమర్థవంతంగా నిర్వహించారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గంలో ఎలక్ట్రోరల్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించిన విషయాన్ని గుర్తించి ఆయనకు ఈ అవార్డు అందించారు. అవార్డు ప్రధానోత్సవంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావటం ఎంతో ఆనందం కల్గించిందన్నారు.


సీపీఎం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు హనీఫ్

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

● రాష్ట్ర కమిటీ సభ్యుడు సయ్యద్ హనీఫ్

పామూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3, తేదీల్లో జరగనున్న సీపీఎం రాష్ట్ర 27వ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ సింహపురి నగరంలో మహాసభలు నిర్వహించుకోవడం ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం కానున్నాయన్నారు. 3 తేదీన సోమవారం నగరంలోని వీఆర్సీ కాలేజి గ్రౌండ్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూల నుంచి చేపట్టిన జాతాలు నెల్లూరు నగరానికి చేరుకొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎ బేబి, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, డి రమాదేవి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, షేక్ అల్లబక్ష్, వై . వీర నారాయణ, సయ్యద్ గౌస్‌బాషా, షేక్ మహబూబ్‌పీర, కే శంకర్, ఎం విఠల్‌రావు ఖాశీంసాహెబ్ పాల్గొన్నారు.


సైన్స్ ఫెయిర్‌లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్స్‌పాల్ రామయోగి, అడ్మిన్ నాని

సైన్స్ ఫెయిర్‌లతో విజ్ఞానం

దొనకొండ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): సైన్స్ ఫెయిర్ నిర్వహించటం వలన విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని గౌతమీ డిగ్రీ కాలేజీ అడ్మిన్ ఎఫ్రాయిమ్(నాని) పేర్కొన్నారు. రిపబ్లిక్‌డే సందర్భంగా విద్యార్థులకు స్థానిక గౌతమీ డిగ్రీ కాలేజీ ఆవరణలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, దొనకొండ జడ్పీ పాఠశాల,కేజీబీవీ పాఠశాల, వివేకానంద ఉన్నత పాఠశాల, గౌతమీ డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. శ్రీ వివేకానంద పాఠశాలకు చెందిన వి. మౌనిక తయారు చేసిన వేస్టు వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి, గౌతమి డిగ్రీ కాలేజీకి చెందిన వై నతాన్ తయారు చేసిన మ్యాథమేటిక్స్ ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి, కేజీబీవీ పాఠశాలకు చెందిన డి. నాగచరిత తయారు చేసిన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును తృతీయ బహుమతిగా ఎంపిక చేశారు. విజేతలైన విద్యార్థులకు గౌతమీ కాలేజీ ప్రిన్స్‌పాల్ రామయోగి, అడ్మిన్ నానీలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దేవదానం, వెంకటేశ్వరరెడ్డి, విక్టోరియా, మల్లిఖార్జున, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జేసీ నుంచి అవార్డు అందుకుంటున్న బీఎల్వో గౌతమిప్రియ

ఉత్తమ బీఎల్వోగా గౌతమిప్రియ

● అవార్డుతో సత్కరించిన జాయింట్ కలెక్టర్

పీసీపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి):ఓటుహక్కు కలిగిన వారిని ఓటర్లుగా చేర్చడంతో పాటు మృతిచెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించి పారదర్శకంగా బీఎల్వో విధులు నిర్వహించిన వి.గౌతమిప్రియ ఉత్తమ బీఎల్వోగా ఎంపికయ్యారు. ముద్దపాడు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గౌతమిని పోలింగ్ బూత్‌నెంబరు 204కు బీఎల్వోగా పీసీపల్లి మండల ఏఈఆర్వో నియమించారు. అప్పటినుంచి అర్హత కలిగిన నూతన ఓటర్లను చేర్పించడం, వంద శాతం ఆధార్, ఫోన్‌నెంబరు సీడింగ్, మృతిచెందిన ఓటర్లను జాబితా నుంచి డిలీషన్‌లో పారదర్శకంగా పనిచేశారు. గత ఏడాది అక్టోబరులో జరిగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిబంధనలకు లోబడి విధులు నిర్వహించడంతో పాటు ఓటుహక్కు వినియోగంపై పోలింగ్‌బూత్ పరిధిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.దీంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గౌతమిని కనిగిరి నియోజకవర్గంలో ఉత్తమ బీఎల్వోగా అధికారులు ఎంపిక చేశారు. శనివారం ఒంగోలులో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆమెకు అవార్డును అందజేసి సత్కరించారు. ఉత్తమ బీఎల్వోగా ఎంపికై అవార్డు అందుకున్న బీఎల్వో గౌతమిని తహసీల్దార్ సీహెచ్ ఉష, ఎంపీడీవో ప్రభాకరశర్మ, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సహచర బీఎల్వోలు ఆమెకు అభినందనలు తెలిపారు.


కుక్కలదాడిలో గాయపడిన జింకకు వైద్యం చేస్తున్న వైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి

జింకపై కుక్కల దాడి

తాళ్లూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : మేతకు వచ్చి దారితప్పిన జింకను రజానగరం గ్రామ ముస్లింకాలనీ సమీపాన కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ ఘటన శనివారం జరిగింది. పొలాల్లోని కాలనీ సమీపానికి వచ్చిన జింకను కుక్కలు వెంబడించి గాయపరిచాయి. గ్రామసులుఉ గమనించి జింకను కుక్కల దాడినుంచి కాపాడారు. తీవ్రంగా గాయమై రక్తపు మడుగులో ఉన్న జింకను తాళ్లూరుపశువైద్యశాలకు తరలించగా వైద్యులు ప్రతాప్‌రెడ్డి పరీక్షించి చికిత్సలు చేశారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా సాయంత్రం సమయంలో ఆ జింకను వాహనంలో తీసుకువెళ్లి ఫారెస్టులో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్, మహిళా పోలీస్, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం మెరుగునకు కోచింగ్ సెంటర్

జాబ్ ఫెయిర్‌లో ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : చదువుతో పాటు యువత నైపుణ్యాన్ని పెంచుకుని ఉద్యోగం పొందడంపై దృష్టిపెట్టాలి, నిరుద్యోగ యువతీ యువకులకు త్వరలో కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్ హెచ్‌ఆర్‌కో సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్‌ఫెయిర్‌కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ ఫెయిర్‌కు నియోజకవర్గం నుంచి 500 మంది యువత హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఏలూరి తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన యువతీయువకులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ఉపాధి ఎక్కువగా కల్పించే కోర్సులను నేర్చుకోవాలన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉన్నపుడే పోటీ ప్రపంచంలో రాణించగలరన్నారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఎంప్లాయ్‌మెంట్ సెల్‌ను ఒకే రోజు కాకుండా లాంగ్ టర్మ్ సమగ్రంగా ఏర్పాటుచేస్తామన్నారు. తరువాత దాదాపుగా 8 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలను నిర్వహించారు.



జాబ్ ఫెయిర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

లింగ వివక్షతో విభేదాలు సృష్టించవద్దు

చీరాలటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : లింగ వివక్షతతో సమాజంలో విభేదాలు తారాస్థాయికి చేరుతున్నాయని, వీటిపై చట్టపరంగా వ్యవహరించాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్ అన్నారు. ఆరోగ్య సిబ్బందితో శనివారం ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీసీసీ పీసీపీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు నిర్ధారణ పరీక్షలు చేయరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ జాకబ్, సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడుకు డాక్టరేట్

అద్దంకిటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడు రాజకుమార్‌కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పీహెచ్‌డీని ప్రదానం చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనల మీద హ్యూమనిజం అండ్ సవిలైజేషన్ ఇన్ ది సెలెక్ట్ ప్రొజెక్టు వర్క్స్ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్ పరిశోధనపై డాక్టరేట్‌ను పొందారు. అంతరించిపోతున్న మానవ విలువల్ని, విశ్వ మానవ కుటుంబం ఆవశ్యకతను రవీంద్రుడి రచనల ఆధారంగా నేటి ప్రపంచానికి తన పరిశోధన చాటిచెప్తుందని రాజకుమార్ అన్నారు. వర్సిటీ ఆంగ్ల శాఖలో పనిచేస్తున్న ప్రొఫెసర్ ప్రభాకర్ ఈ పరిశోధనా వ్యాసానికి పర్యవేక్షకునిగా వ్యహరించారు. డాక్టరేట్ పొందిన రాజ్‌కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు శుభాకంక్షలు తెలిపారు.

తల్లి మందలించిందని సెల్‌టవర్ ఎక్కిన యువకుడు

కిందకు దించి కుటుంబసభ్యులకు అప్పగించిన పోలీసులు

అద్దంకి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : తల్లి మందలించిందని యువకుడు సెల్ టవర్ ఎక్కడంతో పోలీసులు రంగప్రవేశం చేసి కిందకు దించి కుటుంబసభ్యులకు అప్పగించారు. పోలీసుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని నంబూరివారి పాలెంలో కాటికాపరల కాలనీకి చెందిన రాంబాబు హోటల్‌లో పనిచేస్తుంటాడు. శనివారం మద్యం సేవించి ఇంటికి రావడంతో తల్లి మందలించింది. దీంతో శనివారం రాత్రి రాంబాబు సమీపంలో విజయలక్ష్మి సినిమాహాల్ వద్ద ఉన్న సెల్‌టవర్ పైకి ఎక్కాడు. స్థానికులు గమనించి పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై ఖాదర్‌బాషా సిబ్బందితో వచ్చి రాంబాబును సెల్‌టవర్ పై నుంచి కిందకు దించి కుటుంబసభ్యులకు అప్పగించారు. గతంలో కూడా రాంబాబు రెండుసార్లు ఇలాగే కుటుంబసభ్యులను బెదిరించినట్లు స్థానికులు అంటున్నారు.








అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, అధికారులు

ఓటు హక్కుతోనే దేశాభివృద్ధి

» ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు » ఘనంగా ఓటర్ల దినోత్సవం

చీరాలటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్క రూ ఓటు హక్కును వినియోగించుకోవడం వలన దేశ అభివృద్ధి సాధ్యమని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ముందుగా తహసీల్దార్ గోపీకృష్ణతో కలిసి పట్టణంలో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం కూడలికి చేరుకుని రెవెన్యూ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కీలకమైన వ్యవస్థలు ఓటు హక్కు ద్వారానే సాధ్యపడతాయని వివరించారు. కార్యక్రమంలో డీటీ అర్జున్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం తహసీల్దార్ పార్వతి ఆధ్వర్యంలో శనివారం ఓటర్ల దినోత్సవంలో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి తహసీల్దార్ ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. డీటీ, శ్రీకాంత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి : అర్హులందరూ ఓటు హక్కు ను పొందాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి జ్యోతికుమారి అన్నారు. శనివా రం అద్దంకి లో ఓటరు దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జ్యోతికుమారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు కావాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొని మంచి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు. సీనియర్ ఓటర్స్ బచ్చల వెంకయ్య, రిటైర్డ్ ఉద్యోగి హనుమంతరావును సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, డిప్యూటీ తహసీల్దార్లు సురేష్‌బాబు, సు బ్రహ్మణ్యం, ఆర్ఐ శంకర్ పాల్గొన్నారు. కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.

బల్లికురవ : తహసీల్దార్ కార్యాలయం నుంచి రెవెన్యూ సిబ్బంది పాఠశాల విద్యార్థులు ఓటర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి ఓటు హక్కు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం తహసీల్దార్ రవినాయక్ వృద్ధ ఓటర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో రమేష్, డిప్యూటీ తహసీల్దార్లు రవికుమార్, ప్రహ ర్ష, టీడీపీ నాయకులు గొట్టిపాటి లక్ష్మ య్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పంగులూరు : ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు, దానిని ప్రతి పౌరుడు విధిగా వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ సింగారావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో శనివారం రెవె న్యూ సిబ్బంది, ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బైటమంజులూరులో జరుగుతున్న రీ-సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్వేయర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని కొరిశపాడు తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం కొరిశపాడు గ్రామంలో ఓటు హక్కుపై అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. డీఆర్‌కే హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో పున్నయ్య, రీసర్వే డీటీ రవికాంత్, ఆర్ఐ కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

చినగంజాం : ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యవతీయువకులు ఓటరు గా నమోదు కావాలని తహసీల్దార్ జె.ప్రభాకరరావు అన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం చినగంజాం గ్రామ ప్రధాన వీధుల మీదుగా రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు, జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సోపిరాల రైల్వే గేటు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత పవిత్రమైందని, మంచి నాయకుని ఎన్నుకునేందుకు ఓటు హక్కు వజ్రాయుధంగా ఉపయోగ పడుతుందని ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజనులకు అధికారులు సన్మానం చేశారు. కార్యక్రమంలో చినగంజాం జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆక్రమణల తొలగింపు

వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ వర్గీయులను మాత్రమే ఖాళీ చేయించి వైసీపీ వారి జోలికి వెళ్లని అధికారులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చినకొత్తపల్లిలో చర్యలు

అద్దంకి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను మొత్తం తొలగించకుండా ఏకపక్షంగా వ్యవహరించి వివక్ష కొనసాగించారు. టీడీపీ వర్గీయులుగా ఉన్న ఆధీనంలో ఉన్న మొత్తం 20 సెంట్ల భూమిలో 10 సెంట్లలో రైతు భరోసా కేంద్రం నిర్మాణం చేశారు. మిగిలిన 10సెంట్ల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే సమీపంలో మరో 60 సెంట్ల ప్రభుత్వ భూమి ఉండగా, 30 సెంట్ల స్థలంలో సచివాలయం, హెల్త్ సెంటర్ భవనాలు నిర్మించారు. మిగిలిన 30 సెంట్ల భూమి మాత్రం వైసీపీ వర్గీయుల ఆధీనంలోనే ఉంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారులకు ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయి. తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో శింగయ్య, సీఐ సుబ్బరాజు పర్యవేక్షణలో శనివారం సాయంత్రం ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఎరువు దిబ్బలు, మేత వాములను తొలగించారు. చినకొత్తపల్లిలో ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునేందుకు సుమారు 40 సెంట్ల భూమి అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.










ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజలకు స్వామి ఆశీస్సులుండాలి

వేంకటేశ్వరునికి ఎమ్మెల్యే కొండయ్య పూజలు

చీరాలటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గ ప్రజలకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య దేవున్ని ప్రార్థించారు. ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం మన్నేటికోటలో వేంచేసిఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని ఎమ్మెల్యే కొండయ్య దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి సేవకు పాత్రులయ్యారు. స్వామి కల్యాణ ఊరేగింపులో పాల్గొని ఆనందించారు. గ్రామస్థులతో కలిసి అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలి

చీరాలటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్‌కుమార్ ఆకాంక్షించారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో నియోజకవర్గ సంస్థాగత ఎన్నికలను నిర్వహించారు. చీరాల పట్టణ అధ్యక్షురాలిగా జీ భవాని, చీరాల మండల అధ్యక్షులుగా బక్క మనోహర్‌రెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షులుగా మసనం విద్యాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే తెనాలికి చెందిన సీనియర్ నాయకురాలు స్వరూపారాణి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సహాయక అధికారిగా జగన్నాథ్‌శాస్త్రి ఉన్నారు.






తహసీల్దార్ శ్రీచరణ్‌కు అవార్డును అందజేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

తహసీల్దార్ శ్రీచరణ్‌కు అవార్డు

అద్దంకి, జనవరి 25 : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అవార్డును అద్దంకి తహసీల్దార్ శ్రీచరణ్ అందుకున్నారు. బాపట్లలో శనివారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళీ నుంచి అద్దంకి తహసీల్దార్ శ్రీచరణ్ అవార్డును అందుకున్నారు. డీఆర్వో గంగాధర్‌గౌడ్, బాపట్ల ఆర్‌డీవో గ్లోరియా పాల్గొన్నారు. శ్రీచరణ్‌కు అద్దంకి తహసీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

తహసీల్దార్ గోపీకృష్ణకు ఉత్తమ సేవా అవార్డు

చీరాలటౌన్ : చీరాల తహసీల్దార్ గోపీకృష్ణకు ఉత్తమ ఎన్నికల అసిస్టెంట్ అధికారి అవార్డు దక్కింది. ఈమేరకు గోపీకృష్ణ శనివారం కలెక్టర్ వెంకట మురళిచేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. విధులలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో మెలిగి విధులు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. తహసీల్దార్ అవార్డు అందుకోవడంపై పలువురు చీరాల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు చీరాల కార్యాలయంలో తహసీల్దార్ గోపీకృష్ణకు అభినందన సభ నిర్వహించారు. సేవలను కొనియాడారు.

విద్యార్థినులకు జిల్లాస్థాయి అవార్డులు

మండలం ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని తేజశ్రీకు జిల్లాస్థాయి అవార్డు దక్కింది. ఓటర్ల అంశంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని ప్రథమ స్థానం దక్కించుకుని అందరినీ అబ్బురపరిచింది. ఈసందర్భంగా కలెక్టర్ వెంకటమురళీ ద్వారా అవార్డు అందుకుంది. అలాగే క్విజ్ పోటీల్లో శేషారత్నం, నవ్యశ్రీ తృతీయ స్థానం సాధించారు. దీంతో వీరిని కలెక్టర్ అభినందించారు.

ఉత్తమ బీఎల్వోగా శ్రీలత

పర్చూరు : ఉత్తమ బీఎల్‌వోగా పర్చూరు రెవెన్యూ కార్యాలయం పరిధిలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న మాధక శ్రీలత ఎంపికయ్యారు. చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శ్రీతలను రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

దాతల సాయం అభినందనీయం

చినగంజాం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పల్లపోలు శ్రీబాబు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు టీడీపీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్స్‌ను శనివారం పంపిణీ చేశారు. పర్చూరు నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు నరహరి శ్రీనివాసరావు సమకూర్చిన విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. రెండు రాత పుస్తకాలు, పలకలు, బలపాలు, పెన్సిళ్లు, పెన్నులు, ప్యాడ్స్‌లను విద్యార్థులకు టీడీపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని డేగల సాయి, టీడీపీ నాయకులు చెరుకూరి రాఘవయ్య, నందు శ్రీనివాసరావు, పర్వతరెడ్డి పార్థసారిధి, గంటా వెంకటనారాయణ, గుండ్రెడ్డి నరసింహారావు, పీ.శ్రీహరి, టి.చిన్నా, విద్యార్థులు పాల్గొన్నారు.







నిరుద్యోగులను మోసగించిన వ్యక్తిపై కేసు

యువకుల నుంచి రూ.12.50లక్షలు చీటింగ్ చేసిన వైజాగ్‌వాసి

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వైజాగ్‌కు చెందిన వ్యక్తి ఐదుగురు యువకులను మోసగించాడు. దీంతో అతనిపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. అందిన వివరాల ప్రకారం ఈపూరుపాలెం పద్మనాభునిపేటకు చెందిన నందం హరీష్ నిరుద్యోగి. ఇతను ఉద్యోగ ప్రయత్నాలు చేసే క్రమంలో హైదరాబాద్‌లో వైజాగ్‌కు చెందిన సానబోయిన వినీత్‌సాయితో గతేడాది పరిచయం ఏర్పడింది. దీంతో అతను సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికించాడు. ఈక్రమంలోనే హరీష్ మరోనలుగురి మిత్రులతో కలిసి ఒక్కొక్కరు రూ.2.50లక్షలు మొత్తం రూ.12.50 లక్షలను ముట్టజెప్పారు. నెలలు గడిచాక తలో ఒక ల్యాప్‌ట్యాప్ ఇచ్చి ఆన్‌లైన్ వర్క్ చేయాలని వైజాగ్ వ్యక్తి చెప్పాడు. అమాయకులు నిజమేనని నమ్మి సుమారు రెండు నెలలు వర్క్ చేశారు. మూడో నెల గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు తెలుసుకున్నారు. ఈనేపథ్యంలో ఈపూరుపాలెం పోలీసులను ఆశ్రయించగా, వినీత్‌సాయితో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అండర్‌పాస్‌ను ఉపయోగంలోకి తేవాలి

మేదరమెట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిలో తిమ్మనపాలెం వద్ద ఉన్న అండర్‌పాస్ ఉపయోగంలోకి తేవడం వలన ప్రమాదాలను నివారించవచ్చునని ఎస్‌ఐ షేక్ మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం తిమ్మనపాలెం గ్రామస్థుల అభ్యర్థన మేరకు అండర్ పాస్‌ను ఆయన పరిశీలించారు.



www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ఆదివారం, 26 జనవరి 2025 | బాపట్ల | 12 పేజీలు



'వరుసగా మూడు సార్లు గెలిపించారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేనంతటి ఆధిక్యాన్ని అందించారు. ఆ ప్రజల కోసం.. మరిప్పుడు ఏం చేయాలి? అంతటి విజయాలు అందించిన వారి రుణం ఎలా తీర్చుకోవాలి? ఈ ఆలోచన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి వచ్చింది. ఒక రోడ్డు వేయించడం, రేషన్‌కార్డు ఇప్పించడం, సీఎం సహాయ నిధి నుంచి చేయూత అందించడంతోనే సరిపెట్టుకుందామా...? అలా అయితే ప్రజల రుణం తీర్చుకున్నట్లు అవుతుందా...? తనకు ఇతర ప్రజాప్రతినిధులకు తేడా ఏముంటుంది!?' అన్న ప్రశ్నలు ఆయనలో ఉద్భవించాయి. అంతే.. ప్రభుత్వపరంగా జరిగే సహజ అభివృద్ధి పథకాలు, సంక్షేమ ఫలాలకే పరిమితం కాకుండా వినూత్నమైన ప్రజోపకర కార్యక్రమాలు, శాశ్వత అభివృద్ధి పనులకు రూపకల్పన చేసి వాటి అమలు ద్వారా ఆదరించిన ప్రజల రుణం తీర్చుకోవాలని భావించారు. తదనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సాధించే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు తోడు తనవంతుగా ప్రజలు తమ కాళ్లపై తామే నిలబడే విధంగా చేయూతనిచ్చే కార్యక్రమాలను చేపట్టాలని భావించారు. అందుకు అనుగుణంగా బడుగు, బలహీనవర్గాలు, రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల వారు స్వయంశక్తితో జీవిస్తూ ఆరోగ్యకరంగా ముందుకు సాగే కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేశారు.




నాయకుడే.. సేవకుడు

- ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే ఏలూరి శ్వాస, ధ్యాస
- వినూత్న కార్యక్రమాలతో ముందడుగు
- శాశ్వత అభివృద్ధి పనులకు రూపకల్పన
- ప్రభుత్వ నిధులకు తోడు సొంత ఖర్చుతోనూ చేయూత
- విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- 72 వేల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు
- అందుకోసం రూ.108 కోట్ల వ్యయం
- యువతీ, యువకుల కోసం జిమ్ సెంటర్

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన ఆలోచనలకు అనుగుణంగా విభిన్న కార్యక్రమాలకు శ్రీకారం పలికారు. అందుకు ప్రభుత్వ నిధులతోపాటు సొంత నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న తాను తన ఆదాయంలో కొంత, దాతల ప్రోత్సాహంతో మరికొంత సమకూర్చి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా ఆయన గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్‌కు అనుబంధంగా ఆయా వర్గాల ప్రజలకు ఉయోగపడే వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా మరికొన్ని అనుబంధ కార్యక్రమాలను చేపట్టారు. యువతకు ఉద్యోగాల కల్పన, ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ఇప్పటికే నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులు విస్తృతం చేయడం, రానున్న రోజుల్లో విప్లవాత్మకంగా మారనున్న డ్రోన్‌ల వినియోగంపై యువతీ, యువకులకు శిక్షణ వంటి కొన్ని చేయూత కార్యక్రమాలకు శ్రీకారం పలికారు. అంతేకాక వ్యవసాయమే ప్రధాన ఆధారమైన నియోజకవర్గంలోని రైతుల, రైతు కూలీలను దృష్టిలో ఉంచుకొని ఎత్తిపోతల పథకాల సక్రమ నిర్వహణకు, తద్వారా వేల ఎకరాల భూమి సాగుకు చేయూతనిచ్చే ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. వీటన్నింటికీ తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మౌలిక వసతులతోపాటు ఉపాధి కల్పించే పథకాల సాధనకు ఇప్పటికే కృషి చేస్తున్నారు. వీటన్నింటినీ ఒక గాడిలో పెట్టి మండలం యూనిట్‌గా గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు చేరువ కావాలని భావించారు.


ఎమ్మెల్యే ఏలూరి ముఖాన్ని తడుముతూ ఆప్యాయంగా పలుకరిస్తున్న వృద్ధుడు



జోరువానలోనూ ప్రజల మధ్యలోనే ఏలూరి

నేడు మెగా మెడికల్ క్యాంపు

తన పుట్టినరోజున ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలనుకున్న ఎమ్మెల్యే ఏలూరి ఆదివారం మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అందుకోసం గుంటూరులోని అమరావతి మెడికల్ అండ్ సైన్సెస్ వైద్యశాల వారితో మాట్లాడి వారిని రంగంలోకి దించారు. మెదడు సంబంధిత వ్యాధుల చికిత్సలో అపారమైన అనుభవం ఉన్న డాక్టర్ తారక్‌నాథ్ లాంటి ప్రముఖ వైద్యులు ఆ మెడికల్ క్యాంపులో చికిత్స చేసేందుకు వస్తున్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు కూడా సేవలందించనున్నారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేయడంతోపాటు అవసరమైన మందులను ఉచితంగా అందించబోతున్నారు. వైద్యశాలలో ఉంచి చికిత్స చేయించుకోవాలని భావించిన వారికి అవసరమైన సూచనలు చేయటంతోపాటు అమరావతి లాంటి హాస్పిటల్‌లో తక్కువ వ్యయంతో వైద్య చికిత్స అందే ఏర్పాట్లు చేశారు.

ప్రజలకు తప్పిన రూ.108 కోట్ల భారం

ఏలూరి తలపెట్టిన కార్యక్రమాలన్నీ ఆచరణలో సాధ్యమేనా అన్న అనుమానాలు ఎవరికైనా రావచ్చు. అందుకే ఆయన నియోజకవర్గానికి వచ్చినప్పటి నుంచి నిర్వహిస్తున్న ఆరోగ్య, సేవాకార్యక్రమాలను పరిశీలిస్తే ఆయన కొత్త ఆలోచనలు సాధ్యమే అన్న నమ్మకం కలుగుతుంది. ఎమ్మెల్యే ఏలూరి ట్రస్టు ఆధ్వర్యంలో గత పదేళ్ల నుంచి పెద్దఎత్తున మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న విషయం విదితమే. ముఖ్యంగా కంటి చికిత్స కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులను గత ఐదేళ్ల నుంచి విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు. ఆ శిబిరాలకు వచ్చిన వారిలో అవసరమైన రోగులకు కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తున్నారు. అటు వైద్యులు, వైద్యశాల యాజమాన్యం సహకారం తీసుకొని క్యాంపుల నిర్వహణకు సొంత నిధులు వెచ్చిస్తూ ముందుకు సాగుతున్నారు. తద్వారా ఇప్పటికీ నియోజకవర్గంలో 72 వేల మందికి కంటి ఆపరేషన్లు చేయించారు. ఆయా ప్రాంతాల వారీ చూస్తే ఒక్కో కంటి ఆపరేషన్‌కు కనీసం రూ.15వేల నుంచి రూ.30 వేల వరకు వైద్యశాలలో ఫీజులు తీసుకుంటున్నారు. తక్కువలో తక్కువగా ఒక్కో కంటి ఆపరేషన్‌కు రూ.15 వేలు ఖర్చవడం ఖాయం. అయితే ఇప్పటి వరకు 72 వేల మందికి పైసా ఖర్చు కాకుండా ఆపరేషన్లు చేయించారు. తద్వారా ఒక్కొక్కరికి రూ.15వేలు వేసుకున్నా రూ.108 కోట్ల వ్యయం నుంచి ప్రజలు బయటపడ్డారు. మెడికల్ క్యాంపులకు వచ్చే డాక్టర్లు ఇతర సిబ్బందికి అయ్యే వ్యయాన్ని ఎమ్మెల్యేనే భరిస్తారు. రోగులకు, వారికి సహాయంగా వచ్చే వారికి ఉచిత భోజన ఏర్పాటుతోపాటు ఇతర సదుపాయాలు కల్పిస్తారు. తద్వారా ఒక్కో మెడికల్ క్యాంపు నిర్వహణకు రూ.4 లక్షలకు పైగానే వెచ్చిస్తున్నారు. తాజాగా పరిశీలిస్తే సరాసరి ప్రతి మెడికల్ క్యాంపునకు 800 మందికి పైగా వస్తున్నారు.. అవసరమైన రోగులను వాహనాల్లో తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి ఇంటికి చేరుస్తారు. అంతటితోనే పని అయిపోయినట్లుగా భావించడం లేదు. ఆపరేషన్లు చేయించుకున్న ప్రతి రోగిని నెల రోజులు కాగానే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు తీసుకొచ్చి మళ్లీ పరీక్షలు చేసి అవసరమైన మందులు, కళ్లజోళ్లు ఉచితంగా అందిస్తున్నారు. రెండో కంటికి ఆపరేషన్ అవసరమైన రోగులను ప్రత్యేకంగా గుర్తించి నిర్ణీత కాలపరిమితి తర్వాత మళ్లీ ఎమ్మెల్యే సిబ్బంది వెళ్లి వారికి పరిస్థితిని వివరించి రెండో కంటి ఆపరేషన్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇదంతా క్రమం తప్పకుండా పర్చూరు నియోజకవర్గంలో జరుగుతున్న తీరు జగమెరిగిన సత్యం. ఇప్పుడు మరో ప్రక్రియను కూడా ప్రారంభించారు. కంటి ఆపరేషన్లు చేయించుకొని రెండేళ్లు నిండిన వారందరినీ ఎమ్మెల్యే ఏలూరి సిబ్బంది కలిసి తాజా పరిస్థితి తెలుసుకొని వారికి అవసరమైన వైద్య సేవ అందించే ప్రక్రియకు శ్రీకారం పలికారు.




కంటి ఆపరేషన్ల అనంతరం ఏలూరిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న వృద్ధులు

నేడు ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం

ఆరోగ్యం విషయంలో యువతీ, యువకులను అప్రమత్తం చేసేందుకు వినూత్న కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి ఆదివారం శ్రీకారం పలుకుతున్నారు. ఆహార నియమాలతోపాటు క్రమం తప్పని వ్యాయామంతో సుఖవంతమైన ఆరోగ్యం లభిస్తుందనేది అందరికీ తెలిసిన అంశం. అందుకే నడకతోపాటు జిమ్ సెంటర్లకు ప్రాధాన్యం పెరిగింది. పూర్తిగా గ్రామీణ ప్రాంతంతో నిండిన పర్చూరు నియోజకవర్గంలో జిమ్ సెంటర్లు అందుబాటులో లేవు. దీంతో ముందుగా తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి ఒక ఫిట్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఆయన కుమారుడు దివ్యేష్ ఆలోచనతోనే ఇది కార్యరూపం దాల్చింది. తండ్రి ఇచ్చే పాకెట్ మనీ నుంచి దాచుకున్న రూ.20 లక్షలను దినేష్ ఫిట్‌నెస్ సెంటర్‌కు కేటాయించి తన ఆలోచనను అమలు చేయాలని తండ్రిని కోరారు. దానికి మరికొంత జోడించి సుమారు రూ.75 లక్షల వ్యయంతో ఫిట్‌నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. జిమ్ నిర్వాహణకు అవసరమైన ఇద్దరు ట్రైనర్లను, ఒక బాయ్‌ను అందుబాటులో ఉంచారు. వేకువ జామున 5 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఫిట్‌నెస్ సెంటర్ పనిచేస్తుంది. ఒక్కొక్కరు రోజుకు ఒక గంట సమయం అక్కడ వ్యాయామం చేసుకునే విధంగా ఒకేసారి 15 మందికి అవకాశం ఉండేలా దాన్ని తీర్చిదిద్దారు. పూర్తి ఉచితంగా ఈ సెంటర్‌ను ఉపయోగించుకునే అవకాశం కల్పించారు. గ్రామీణ యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా మార్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ అధునాతన ఫిట్‌నెస్ సెంటర్‌లో మంచి నీళ్లతో పాటు ప్రత్యేక రోజుల్లో హెర్బల్ టీ లేదా ప్రొటీన్ షేక్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాగింగ్ ట్రాక్‌లో కూడా అధునాతన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను ఆదివారం రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌లు ప్రారంభించనున్నారు.



పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుట్టినరోజు ప్రత్యేక సంచిక

రైతులకు లిఫ్ట్

ఎత్తిపోతల పథకాలపై ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక దృష్టి

- క్షేత్ర, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు
- నిర్వహణకు ఆర్థిక చేయూత
- ప్రభుత్వ నిధులకు తోడు సొంత డబ్బులు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

పర్చూరు నియోజకవర్గ ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. వాగులు, వంకల ద్వారా నీటి ప్రవాహం అధికంగా ఉంటుంది. భూగర్భ జలం కూడా అధికమే. తదనుగుణంగా ఎత్తిపోతల పథకాలు వ్యవసాయంలో కీలకమయ్యాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వీటికి ప్రాధాన్యం ఇచ్చారు. ఆ రోజుల్లో అత్యధిక ఎత్తిపోతల పథకాలు పర్చూరు నియోజకవర్గంలోనే ఏర్పాటయ్యాయి. ఇప్పటికీ 40 ఎత్తిపోతల పథకాలు, వాటి కింద వేలాది ఎకరాల సాగు భూమి ఉంది. అయితే గత వైసీపీ పాలనలో నిర్వహణ లోపంతో అవి నిర్వీర్యమై రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రైతులకు చేయూతగా నిలిచే లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారించారు.

రైతులతో సంఘాలు

నియోజజకవర్గంలో ఉన్న అన్ని ఎత్తిపోతల పథకాలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. వాటి నిర్వహణకు ఎదురవుతున్న సమస్యలను పసిగట్టారు. వెంటనే 40 పథకాలను నిర్వహణలోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. రైతుల భాగస్వామ్యంతో అటు ప్రభుత్వ నిధులు, ఇటు తాను ఏర్పాటు చేసి గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ద్వారా చేయూతనిచ్చి వాటిని వినియోగంలోకి తెచ్చే ప్రణాళికను రూపొందించారు. ప్రతి ఎల్ఐ స్కీంలో తరతమ భేదాలకు అతీతంగా రైతులతో సంఘాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో 40 ఎత్తిపోతల పథకాలకు కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేయబోతున్నారు. అందులో ప్రతి పథకం కమిటీ నుంచి ఇద్దరేసి సభ్యులు ఉంటారు. తద్వారా కమిటీలు సమన్వయంతో పనిచేస్తాయని భావించారు. సహకార రంగంలో అనుభవం ఉన్న ఒకరిద్దరు మేధావులు, తన ఫౌండేషన్ ద్వారా ఈ కమిటీల నిర్వహణకు సలహాదారులుగా నియమించబోతున్నారు. తద్వారా ప్రతి పథకం సక్రమ నిర్వహణకు కావాల్సిన అవసరాలను గుర్తిస్తారు. మోటార్లు పనిచేయడం, పైపులైన్లు సక్రమంగా ఉండడం, నెలవారీ కరెంటు బిల్లులు చెల్లించడం, చిన్నపాటి కాలువలు ఉంటే వాటి నిర్వహణ లాంటి పనులు ఎల్ఐ స్కీంలకు ఉంటాయి. అందుకోసం ఆర్థిక సహకారం అవసరం. కిందిస్థాయిలో రైతుల ద్వారా కొంత డబ్బు సమకూర్చుకోవడం, ఆపై ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారాన్ని తేవడం, అవీ చాలకపోతే తన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడం అన్న అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అదే సమయంలో పేద రైతులకు అంతోఇంతో పెట్టుబడి సాయం అందించాలన్న ఆలోచన కూడా చేస్తున్నారు.



ఏఎంసీల విస్తరణ.. గిట్టుబాటు ధర కల్పన

మొత్తం వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పన, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు అవసరమైన కోల్డ్‌స్టోరేజీలు, గోడౌన్‌ల నిర్మాణంపై కూడా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలను విస్తరింపజేసి రైతులకు మరింత అందుబాటులోకి తీసుకెళ్లే ప్రణాళికలకు శ్రీకారం పలికారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని 90శాతం ప్రాంతం పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలోనే ఉంది. దీంతో మొత్తం నియోజకవర్గంలో మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీల ఏర్పాటు అవసరమని గుర్తించారు. ఆ మేరకు ఆయన ఈ అంశాన్ని అటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇటు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు వివరించారు. పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు కేంద్రాలుగా మొత్తం నియోజకవర్గంలోని మండలాలను మూడు కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని కోరారు. పర్చూరు, కారంచేడు మండలాలతో పర్చూరు ఏఎంసీని.. ఇంకొల్లు, చిన్నగంజాం మండలాలతో ఇంకొల్లు ఏఎంసీని, మార్టూరు, యద్దనపూడి మండలాలతో మార్టూరు ఏఎంసీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం కనీసం రెండున్నర కోట్లు సాలీన ఆదాయం ఉంటే ఆ ప్రాంతాన్ని ఒక మార్కెట్ కమిటీ కింద పరిగణిస్తుంది. ప్రస్తుతం ఉన్న పర్చూరు మార్కెట్ కమిటీలో సాలీనా ఆదాయం అంతకు మూడింతలు ఉంది. దీంతోపాటు ఆయా ప్రాంతాల వారీ విభిన్న రకాల పంటల సాగు, రైతుల స్థితిగతులను వివరిస్తూ మూడు కమిటీలుగా పర్చూరు ఏఎంసీని విభజించాలని ప్రతిపాదించారు. అవసరాన్ని అర్థంచేసుకున్న ప్రభుత్వం పరిశీలనకు ఆదేశించింది. వెంటనే మార్కెట్ కమిటీ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రతిపాదనలోని సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేపట్టారు. మరో వైపు ప్రతి కమిటీ పరిధిలో కనీసం ఒక కోల్డ్‌స్టోరేజీ, గోడౌన్ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు రాబట్టాలన్న ఆలోచనతో ఏలూరి ముందడుగు వేస్తున్నారు. ఈ విభజన ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునే అవకాశం పెరగడంతోపాటు పంటలకు గిట్టుబాటు ధర లభించే అవకాశాలు కూడా పెరగనున్నాయి. అందుకోసం మార్కెట్ కమిటీల ద్వారా కనీస మద్దతు ధరతో పంట ఉత్పత్తులను విక్రయించే సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించాలనేది ఆయన లక్ష్యం. ఇలా నియోజకవర్గంలో వ్యవసాయంపై ఆదారపడిన రైతులు, రైతు కూలీలకు చేయూతగా ఈ విడత ఆరంభంలోనే ఆయన రూపకల్పన చేయడం అందరిలోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

పంటల సాగుపై అవగాహనకు ప్రత్యేక బృందాలు

ఇటు మాగాణి, అటు ఆరుతడి, వాణిజ్య పంటల సాగుకు అవసరమైన మెలకువలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేసే బృందాన్ని కూడా నియమిస్తున్నారు. అందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా ఎలా పనిచేయించాలో అన్న దానిపై ఆ శాఖలో ఉద్యోగం చేసిన ఎమ్మెల్యే ఏలూరికి పూర్తిస్థాయి అవగాహన ఉంది. తన కంపెనీల్లో పనిచేసే అనుభవం ఉన్న ఉద్యోగులతోపాటు వ్యవసాయశాఖ సిబ్బందితో కలిపి రైతులను సంప్రదించి సలహాలు ఇచ్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు. తద్వారా 40 ఎత్తిపోతల పథకాల పరిధిలోని రమారమి లక్ష ఎకరాలకు పైగా ఉన్న సాగు భూమి ద్వారా పంట ఉత్పత్తులు రావడమే కాక వేలాది కుటుంబాల రైతులకు, వారిపై ఆదారపడిన వ్యవసాయ కూలీలకు ఉపయోగకరంగా ఈ కార్యక్రమం ఉండబోతుంది.



త్వరలో పెద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపట్టనున్న రాజుపాలెం కూడలి

ముందుచూపున్న నేత ఏలూరి

- రోడ్డు ప్రమాదాల నివారణకు ఆలోచన
- మార్టూరులో అండర్‌పాస్‌ల నిర్మాణం
- మరో రెండుచోట్ల ఏర్పాటుకు కృషి

మార్టూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఏతరం నాయకులు వారి తరం గురించి మాత్రమే ఆలోచిస్తారు.. కానీ కొంతమంది భావితరాల భవిష్యత్ కోసం ఆలోచన చేస్తారు. ఆ కోవకు చెందిన వారే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అని మార్టూరు ప్రాంత ప్రజల భావన. రోడ్డు ప్రమాదం జరిగితే బాధితులను వీలైనంత త్వరగా ఆస్పత్రికి తీసుకువెళ్తే వారి ప్రాణాలు పోకుండా డాక్టర్లు కాపాడితే వారిని దేవుళ్లతో పోలుస్తారు. అసలు రోడ్డు ప్రమాదాలే జరగకూడదని, ముందు తరం వారు ఇబ్బందులు పడకూడదనే ముందస్తు ఆలోచనలతో మార్టూరులో రెండు మినీ అండరుపాస్‌ల నిర్మాణానికి ప్రత్యక్షంగా కారణమయ్యారు ఏలూరి. నాడు ఆయన తీసుకున్న నిర్ణయంతో ప్రజలు సౌలభ్యంగా ఉండడంతో, మరలా అదే ఆలోచనలతో 216వ జాతీయ రహదారిపై మార్టూరు మండల పరిధిలో రాజుపాలెం కూడలి వద్ద, జొన్నతాళి క్రాస్ రోడ్డువద్ద రెండు అండర్‌పాస్‌లను మంజూరు చేయించారు.

త్వరలో అండర్‌పాస్‌ల నిర్మాణం

విజయవాడ నుంచి ఒంగోలు వెళ్లే జాతీయరహదారిపై మార్టూరు మండల పరిదిలో రాజుపాలెం కూడలి వద్ద, జొన్నతాళి క్రాస్ రోడ్డు వద్ద అండరుపాస్‌ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వాస్తవంగా ఈ రెండుచోట్లా ఎన్నోసార్లు జరిగిన రోడ్డు ప్రమాదంలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు.ముఖ్యంగా చీరాల నుంచి వినుకొండ వెళ్లడానికి పర్చూరు, యద్దనపూడి మార్టూరు మండలాల మీదుగా జాతీయ రహదారిపై ఉన్న రాజుపాలెం కూడలిని దాటి బల్లికురవ మండలం మీదుగా వినుకొండ వెళ్లడానికి ఈ రహదారి ఎంతో అనుకూలంగా ఉంటుంది. రాజుపాలెం కూడలి వద్ద గతంలో జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో అండరుపాస్ నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్డుకు ఇరువైపునా ఉన్న గ్రామాలకు చెందిన ప్రజానీకం వాహనాలపై ప్రమాదకరంగా రోడ్డును దాటుతున్నారు. అదేవిధంగా జొన్నతాళి రోడ్డు వద్ద కూడా అండరుపాస్ లేకపోవడంతో అక్కడ కూడా రోడ్డుదాటుతున్న ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు చాలా జరిగాయి. ఈ ప్రమాదాలు ఎమ్మెల్యే ఏలూరిని కదిలించాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు అండరుపాస్‌ల నిర్మాణమే పరిష్కారమని భావించారు. రెండు చోట్ల అండరుపాస్‌లను ఏర్పాటు చేయాలని ఏలూరి పలుసార్లు నెల్లూరులో ఉన్న నేషనల్ హైవే అధికారులను కలిశారు. దాంతో రాజుపాలెం కూడలి వద్ద పెద్ద అండరుపాస్ (వీయూపీ), జొన్నతాళి క్రాస్ రోడ్డు వద్ద మినీ అండరుపాస్ (ఎల్వీయూపీ) నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా వారు రూ.67కోట్లతో నిధులను మంజూరు చేశారు. అందుకు సంబంధించి మరో రెండు నెలలోపే పనులు ప్రారంభం కానున్నాయని తెలిసింది. ఈ రెండు చోట్ల అండరుపాస్‌ల ఏర్పాటుకు గతంలో కేంద్ర స్థాయిలో పదవులు ఉన్న వారు కూడా ప్రయత్నించినప్పటికీ ప్రస్తుతం ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషితో అండరుపాస్‌లు మంజూరుకావడంతో టీడీపీ శ్రేణుల్లో కొండంత ఉత్సాహం కలిగింది. బావితరాలు వారు చిరస్థాయిగా ఏలూరి పట్టుదలతో చేసిన పనిని గుర్తుంచుకునే అవకాశం ఉందని నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.



మార్టూరులోని నాగరాజుపల్లి సెంటరులో మినీ అండర్ పాస్






జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
ప్రియతమ నాయకులు,
హ్యాట్రిక్ విజేత, మనసున్న మారాజు,
అభివృద్ధి ప్రధాత, స్నేహశీలి,
'విజనరి' అవార్డు గ్రహీత...
నాగులపాలెం దత్తపుత్రుడు
మా సాంబన్న కు హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
దాసి సుధారాణి
గ్రామ సర్పంచ్
అడ్డగడ రామకృష్ణ
ఉప సర్పంచ్
అడ్డగడ కుప్పుస్వామి
మాజీ సర్పంచ్
గొట్టిపాటి రమణయ్య
అండ్ సన్స్
కొల్లా నరేంద్రకుమార్
Ex.AGP, సీనియర్ న్యాయవాది
రావి శ్రీనివాసరావు
ప్రకాశం జిల్లా రైస్‌మిల్
అసోసియేషన్ ప్రెసిడెంట్
గోవాడ సుధాకర్‌రావు
బిల్డర్
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
అడ్డగడ వెంకటేశ్వర్లు
మాజీ ఎంపీటీసీ
సోమేపల్లి వేణుబాబు
(పమ్మీ) అండ్ బ్రదర్స్
న్యూజిలాండ్
గన్నపనేని సురేష్‌కృష్ణ
నాగులపాలెం గ్రామ
తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు
కొల్లా వాసుబాబు
S/o. సింగయ్య
తెలుగు యువత
కొల్లా శ్రీనివాసరావు(ఫ్యాక్టరి)
నాగులపాలెం తెలుగుదేశం పార్టీ
సీనియర్ నాయకులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
నాగులపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ


జన్మదిన శుభాకాంక్షలు
జనహృదయనేత... అభివృద్ధి ప్రధాత,
ప్రతిక్షణం ప్రజల కోసం తపించే సహృదయశీలి,
"హ్యాట్రిక్" విజేత... ప్రజా నాయకుడు,
గౌరవ పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
వారు మరెన్నో ఉన్నతశిఖరాలు
అధిరోహించాలని మనసారా
కోరుకుంటూ...
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
పర్చూరు మండల
తెలుగుదేశం పార్టీ

మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి స్వామి

మార్టూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి శని వారం రాత్రి మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కలిశారు. ఆది వారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాట్లను మంత్రి స్వామి పరిశీలించారు. ఏర్పాట్లను ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు. ఇంకా రక్త దాన శిబిరం, పలు సేవా కార్యక్రమాల నిర్వహణ వివరాలను నాయకులు మంత్రికి తెలిపారు. క్యాంపు కార్యాలయ ప్రాంగణమంతా మంత్రి కలియతిరుగుతూ, అక్కడి క్యాంటీన్ గదిని పరిశీలించి, ఏలూరిని అభినందించారు. కార్యక్రమంలో కామినేని జనార్దన్, షేక్ రజాక్, మిన్నెకంటి రవికుమార్, అడుసుమల్లి శ్రీనివాసరావు, పెంట్యాల శ్రీను, తాటి నాగేశ్వరరావు, తేలప్రోలు సాంబశివరావు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో ఏర్పాట్లను ఏలూరితో కలిసి పరిశీలిస్తున్న మంత్రి స్వామి


జన్మదిన
శుభాకాంక్షలు
కంటి చూపు ప్రధాత... వ్యవసాయ శాస్త్రవేత్త.... మనసున్న మారాజు...
రైతు పక్షపాతి... ప్రజల కోసం, పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం పరితపించే
"విజనరీ అవార్డు" గ్రహీత,యంగ్ & డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కారంచేడు మండల తెలుగుదేశం పార్టీ
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
తిరుమలశెట్టి శ్రీహరి-పద్మావతి
మండల పార్టీ అధ్యక్షులు మాజీ వైస్ ప్రెసిడెంట్
షేక్ ఖాశీం
టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, దగ్గుబాడు
కొసరాజు సురేంద్రబాబు
క్లస్టర్ ఇన్‌చార్జ్, కొడవలివారిపాలెం
సల్లగొర్ల శ్రీరాములు
క్లస్టర్ ఇన్‌చార్జ్ . కారంచేడు
ఇండ్లమూడి బంగారు బాబు
మాజీ తెలుగుయువత. కుంకలమర్రు

ఇటు పోర్టు... అటు హైవేలు..

- ఇంకొల్లులో ఆర్టీసీ డిపో
- సరికొత్త అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఏలూరి దృష్టి
- కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులతో చర్చలు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు


నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా చేపట్టే పనులకు తోడు శాశ్వత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి, ఆదాయ వనరులను సమకూర్చే ఒనరుల వైపు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టి సారించారు. తదనుగుణంగా అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలోని సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులకు తన ప్రతిపాదనలను పంపి చర్చలు ప్రారంభించారు. అందులో కొన్ని అంశాలపై ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పరిశీలనకు అధికారులు ఉపక్రమించారు. నవ్యాంధ్రలో అపారమైన సముద్రతీర ప్రాంతం ఉండటంతో రాష్ట్రంలో ఓడరేవుల నిర్మాణానికి ప్రాధాన్యం పెరిగింది. పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండల పరిధిలో సముద్రతీరం ఉంది. దీంతో వెంటనే ఆవైపు ఎమ్మెల్యే ఏలూరి దృష్టి సారించారు.

మోటుపల్లిపై ప్రత్యేక సర్వే

చారిత్రాత్మక ప్రాధాన్యం ఉన్న తీరంలోని మోటుపల్లి ప్రాంతంలో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలతోపాటు ఆదాయ వనరులు సమకూరే కార్యక్రమాన్ని చేపట్టాలని భావించారు. తదనుగుణంగా నిపుణులైన కొంతమందిని రంగంలోకి దింపి ఒక పరిశీలన చేయించారు. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా చిన్నగంజాం మండలం మోటుపల్లి ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు మరియు షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం పెరిగింది. తీర ప్రాంతాల్లో ఇటు నెల్లూరు జిల్లా పరిధిలోని రామాయపట్నం, అటు కృష్ణా జిల్లా బందరు వద్ద ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వం పోర్టు నిర్మాణానికి శ్రీకారం పలికింది. దీంతో మోటుపల్లి, పెద్దగంజాం ప్రాంతంలో పోర్టు నిర్మిస్తే మరింత ఆదాయం సమకూరే పరిస్థితులు ఉన్నాయా? లేవా? అనే విషయంపై సర్వే చేయించారు. తద్వారా అక్కడ పోర్టు నిర్మాణానికి అనువుగా ఉంటుదన్న అంశాన్ని వెలుగులోకి తెచ్చారు. ఆ ప్రాంతానికి దగ్గరలో దిగమర్రు హైవే రోడ్డు ఉంది. కొత్తగా నిర్మాణంలో ఉన్న ఓడరేవు పిడుగురాళ్ల హైవే నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

హైవే కోసం కేంద్ర మంత్రికి లేఖ

గుంటూరు జిల్లా చిన్ననందిపాడు నుంచి పర్చూరు నియోజకవర్గం నుంచి వెళ్లే పాత మద్రాసు రోడ్డు పునఃనిర్మాణ పనులకు ప్రభుత్వంలో కదలిక ప్రారంభమైంది. వీటికితోడు 16 నంబరు జాతీయ రహదారిలో అద్దంకి నియోజకవర్గంలోని రేణంగివరం నుంచి మోటుపల్లి వరకు కొత్త జాతీయ రహదారికి ఆయన ప్రతిపాదనలు రూపొందించారు. రేణంగివరం నుంచి అలవలపాడు, చందలూరు, కొణికి, ఇంకొల్లు మీదుగా మోటుపల్లి వరకు ఈ కొత్త హైవేకు ఉన్న అవకాశాలను పసిగట్టారు. 40.90 కిలో మీటర్ల పొడవున ఈ హైవే నిర్మాణం జరిగితే మోటుపల్లి వద్ద పోర్టుకు అనుసంధానంగా రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. రేణంగివరం వద్ద నుంచి అద్దంకి వైపుగా కనిగిరి లాంటి నియోజకవర్గాల మీదుగా బెంగళూరు వెళ్లే రహదారి నిర్మాణంలో ఉంది. తద్వారా రేణంగివరం, మోటుపల్లి రోడ్డు నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని కేంద్రమంత్రి నితిన్‌గట్కరీకి ఆయన లిఖిత పూర్వక విజ్ఞప్తిని అందజేశారు. ఈ రహదారి నిర్మాణం వలన చీమకుర్తి, బల్లికురవ ప్రాంతాల్లోని గ్రానైట్ రాయి రవాణాకు మోటుపల్లి వరకు సౌకర్యం ఏర్పడుతుంది. అలాగే ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకూ హైవే నిర్మాణం జరుగుతోంది. దాని ద్వారా హైదరాబాద్ నుంచి రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. తద్వారా అటు హైదరాబాద్ నుంచి, ఇటు స్థానిక ఓడరేవు రవాణాకు ఉపయోగపడే ముడిసరుకు వచ్చేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటికీ మించి మోటుపల్లి, పెద్దగంజాం ప్రాంతానికి కేవలం ఏడు కిలోమీటర్ల దూరంలోనే రైల్వే ట్రాక్ ఉన్న విషయాన్ని ఆయన ఉన్నతాధికారులకు వివరించారు. వీటికితోడు సమీపంలోనే విజయవాడ కృష్ణా బ్యారేజీ నుంచి చెన్నై వెళ్లే బకింగ్‌హాం కెనాల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ కెనాల్ ప్రతిపాదిత పోర్టు ప్రాంతానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉండటం విశేషం. విజయవాడ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు కేవలం 100 కిలోమీటర్లు దూరంలో ఉండి రవాణా అవకాశాలు కలిగి ఉన్నాయి. ఇవన్నీ కాకపోయినా వీటి రవాణాకు అనుగుణంగా బకింగ్ హాం కాలువ అభివృద్ధి కూడా జరగబోతోంది. ఇది కూడా మోటుపల్లి వద్ద నిర్మించే పోర్టుకు ఉపయోగకరంగా ఉండబోతోంది. ఇలాంటి అంశాలన్నింటినీ క్రోడీకరించి మోటుపల్లి పోర్టు నిర్వహణకు ఉన్న అవకాశాలను ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు, ఉన్నతాధికారులకు వివరించారు. ఎమ్మెల్యే ఈ ప్రతిపాదన పెట్టిన తొలి రోజుల్లో అక్కడ షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు అవకాశం ఉందని భావించిన అధికారులు తదుపరి పోర్టు నిర్మాణానికి కూడా అవకాశాలు కనిపిస్తున్నాయన్న నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రతిపాదనను కేంద్ర పోర్టు, షిప్పింగ్ మంత్రి శరబంధన సోనావాల్‌కు వారి దృష్టికి కూడా ఎమ్మెల్యే ఏలూరి తీసుకెళ్లారు. తొలుత షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు అనుకూలమని భావించిన అధికారులు ఎమ్మెల్యే ఇచ్చిన నివేదిక ఆదారంగా పోర్టు ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై దృష్టి సారించారు. కేంద్ర మంత్రి నుంచి వచ్చిన సమాచారంతో రాష్ట్రంలోని పోర్టుల ఉన్నతాధికారులు ఇటీవల ఒక పరిశీలన చేపట్టారు. ప్రాథమిక పరిశీలన అనంతరం పూర్తిస్థాయి సర్వేకు అపార అనుభవం కలిగిన సంస్థను వారు రంగంలోకి దింపబోతున్నారు. ఈ ప్రయత్నం ఫలిస్తే నిజంగా పర్చూరు నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన మలుపు అవుతుందని భావించవచ్చు.


చినగంజాం మండలంలోని మోటుపల్లి తీరం


శరవేగంగా జరుగుతున్న ఓడరేవు-పిడుగురాళ్ల హైవే



ఇంకొల్లులో ఆర్టీసీ డిపో ఏర్పాటు

నియోజకవర్గంలో పర్చూరు అభివృద్ధి లాంటి మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే ఏలూరి ఆయా మండలాల వారీ మరికొన్ని అభివృద్ధి అంశాలపై కూడా ప్రతిపాదనలు రూపొందించారు. వీటిపై అధికారులతో చర్చలు జరుపుతున్నారు. అందులో భాగంగా ఇంకొల్లులో పూర్తిస్థాయి సౌకర్యాలతో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. పరిమిత స్థాయిలో ప్రస్తుతం అక్కడ బస్టాండ్ మాత్రమే ఉంది. రీజనల్ స్థాయిలో బస్ డిపో ఏర్పాటు అవసరమని ఏలూరి గుర్తించారు. ఇటు ఒంగోలు, అటు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, బెంగళూరుతో పాటు జిల్లా కేంద్రమైన బాపట్లకు నిరంతరం బస్సులు తిరగాల్సిన అవసరం ఉంది. అంతేకాక పర్చూరు నియోజకవర్గానికి చెందిన చాలా మంది బళ్లారి ప్రాంతంలో వ్యవసాయం చేస్తూ నిరంతరం వచ్చి పోతుంటారు. ఈ అవకాశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ఇంకొల్లులో పూర్తిస్థాయి బస్ డిపో ఏర్పాటుకు ఉన్నతాధికారులతో సాంబశివరావు చర్యలు జరుపుతున్నారు.

నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి

- డ్రోన్‌ల వినియోగంపై శిక్షణ
- పదివేల ఉద్యోగాలు లక్ష్యంగా జాబ్‌మేళాలకు శ్రీకారం

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

పర్చూరు నియోజకవర్గంలో గ్రామీణ యువతకు ఆరోగ్య, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇచ్చిన ఎమ్మెల్యే ఏలూరి సాంశివరావు.. మరోవైపు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కార్యక్రమాలను చేపట్టారు. ఇప్పటికే ఇంటింటి సర్వే ద్వారా నిరుద్యోగులను గుర్తించి వారికి ఉద్యోగాలు కల్పించే ప్రక్రియను ప్రారంభించారు. మరోవైపు దూరదృష్టితో సరికొత్త ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవసరమైన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యనే కాక ఉన్నత విద్యను అభ్యసించిన వారికి కంప్యూటర్‌లో మెళకువలపై శిక్షణకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించబోతున్నారు. భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా పెరగనున్న డ్రోన్‌ల ఆవశ్యకతను గుర్తించి అందుకు అవసరమైన ప్రత్యేక శిక్షణను యువతకు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే తన ఫౌండేషన్, హెచ్‌ఆర్‌కో కంపెనీతో సంయుక్తంగా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నిరుద్యోగులను గుర్తించడం, వారికి అవసరమైన ఉద్యోగాలు ఇప్పించే కార్యక్రమాల్లో భాగంగా రెండు జాబ్ మేళాలు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన నిరుద్యోగులకు రూ.10 వేల నుంచి రూ.70 వేల వరకు జీతం వచ్చేవిధంగా ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రపంచంలో పెరిగిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగాల కోసం అవసరమైన శిక్షణ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. ఇంజనీరింగ్, ఇతర సాంకేతిక విద్యను అభ్యసించిన వారికి కంప్యూటర్ వినియోగంలో శిక్షణ లేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని అలాంటి వారందరికీ శిక్షణ ఇచ్చే కేంద్రాల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ముందుగా ఒక కేంద్రాన్ని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో అనుభవం గల వారిని నియమించి ఉచితంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. మున్ముందు రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఒక్కో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సంబంధిత విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇప్పించాలని చేయాలని భావిస్తున్నారు. తద్వారా తాను అనుకున్న పది వేల ఉద్యోగాల కల్పనను రానున్న నాలుగేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.


జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఏలూరి (ఫైల్)

డ్రోన్‌ల వినియోగంపై శిక్షణ

ప్రపంచ వ్యాప్తంగా డ్రోన్‌ల వినియోగంపై పెరగబోతున్న విషయాన్ని ఏలూరి పరిగణనలోకి తీసుకున్నారు. వ్యవసాయంతోపాటు అనేక రంగాల్లో డ్రోన్‌ల వినియోగం అమల్లోకి రానుంది. ఆయా రంగాల్లో వీటి వినియోగానికి ప్రత్యేక శిక్షకులు అవసరం ఉంటుంది. దాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని యువతీ, యువకులకు డ్రోన్‌ల వినియోగంపై శిక్షణ ఇప్పిచేందుకు సంబంధిత సంస్థలతో సంప్రదింపులు ప్రారంబించారు. ఆ శిక్షణను స్థానికంగా ఏర్పాటు చేయవచ్చా? ఎంపిక చేసిన వారిని వేరే ప్రాంతాలకు పంపి శిక్షణ ఇప్పించాలా? అన్న అంశంపై పరిశీలన చేపట్టారు. భవిష్యత్తు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చూస్తే ఈ శిక్షణ కార్యక్రమం వలన నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అపారమైన ఉపాధి అవకాశాలు అభించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.





పర్చూరు ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి (ఫైల్)

గ్రామీణ రోడ్లకు మహర్దశ

ఎమ్మెల్యే ఏలూరి చొరవతో రూ.24కోట్ల నిధులు

పర్చూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో కూటమి ప్రభుత్వం రూ.24 కోట్లను మంజూరు చేసింది. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రోడ్ల గురించి పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. గ్రామీణ రోడ్లు ఛిద్రమయ్యాయి. కొద్దిపాటి వర్షం కురిసినా నివాసాల్లోకి నీరు చేరడం, రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో ఆయా కాలనీ వాసులు తీవ్ర ఇక్కట్లు పడాల్సి వచ్చింది. కనీసం రోడ్లపై పడిన గుంతల్లో తట్టెడు మట్టి కూడా పోసిన పాపాన పోలేదు. కూటమి ప్రభుత్వం అధికారులోకి వచ్చిన ఏడు నెలల్లోనే రోడ్ల రూపురేఖలు మారిపోతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి చొరవతో రూ.24 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపర్చాలన్న ఆలోచనతో ఉన్న ఏలూరి రూ.5 కోట్లతో ప్రతిపాదనలకు తయారు చేయించి ప్రభుత్వానికి పంపారు. త్వరలోనే ఆ నిధులు కూడా మంజూరయ్యే అవకాశం ఉంది.





























కక్షలొద్దు.. అభివృద్ధి ముద్దు

మార్టూరు, యద్దనపూడి మండలాల్లో ప్రశాంత వాతావరణానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి

మార్టూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : రాజకీయ వేధింపులకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దూరం. పదిమందితో పోట్లాడకుండా నలుగురితో కూర్చుని మాట్లాడడమే మంచిదన్నది నైజం. అతనికి రాజకీయశత్రువులు తప్ప వ్యక్తిగత విరోధులెవ్వరూ లేరంటే అతిశయోక్తి కాదు. ఆ మంచి మనస్తత్వమే ఆయన్ని ప్రజా నాయకుడిని చేసింది. అధికారంలో ఉన్నా లేకపోయినా ఆయన సేవలు యథాతథంగా సాగుతాయి. మార్టూరు, యద్దనపూడి మండలాల్లో ఇప్పటికీ ఎలాంటి హింసాపూరిత చర్యలు, రాజకీయ గొడవలకు ఆస్కారమే ఏర్పడలేదు. అందుకే టీడీపీ పర్చూరు ఎమ్మెల్యేగా 2014, 2019, 2024లో జరిగిన ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి, నియోజకవర్గ చరిత్రలోనే హ్యాట్రిక్ సాధించిన వ్యక్తిగా ఏలూరి చరిత్రకెక్కారు. మార్టూరు నియోజకవర్గం ఉన్నప్పుడు ఈ రెండు మండలాల్లో ప్రత్యేకించి కొన్ని గ్రామాల్లో రాజకీయ ఘర్షణలు, గొడవలు, నిత్యం పోలీస్ స్టేషన్‌లో పంచాయతీలు జరిగేవి. ఎన్నికలంటే ఒక రకమైన భయంగొలిపే వాతావరణం ఉండేది. అయితే మార్టూరు నియోజకవర్గం రద్దు కావడంతో మార్టూరు, యద్దనపూడి మండలాలు పర్చూరు నియోజకవర్గంలో విలీనం కావడంతో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఏలూరి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ రెండు మండలాల్లో అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆ గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉండేలా ఏలూరి కృషి చేశారు. ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు అప్పటి ప్రభుత్వంతో, ఆ పార్టీ నాయకులతో ప్రజల పక్షాన పోట్లాడడం కన్నా చట్టపరంగా పోరాడడమే తన వ్యక్తిగత, రాజకీయ ఎజెండా అంటూ నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చారు. మార్టూరు నియోజకవర్గం ఉన్నప్పుడు జరిగిన రాజకీయ హింసాపూరిత వాతావరణం పునరావృతం కాకూడదనే దృఢసంకల్పంతో, తనదైన శైలిలో గ్రామాలలో పర్యటిస్తూ నాయకులకు కొండంత నమ్మకాన్ని, స్థైర్యాన్ని ఇవ్వగలిగారు. కొన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలను ధ్వంసం చేయడం, టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన ఘటనలో కూడా ఆవేశపడిన పార్టీ కార్యకర్తలకు నచ్చచెప్పుకుంటూ, ఓర్పుగా నేర్పుగా నాయకులను ముందుండి నడిపించారు. గ్రామాలలో కక్షపూరితమైన, దౌర్జన్యపరమైన రాజకీయానికి ఏలూరి దూరం అనే సంకేతం బలంగా ప్రజలలోకి వెళ్లింది. అందుకు నిదర్శనమే ఆయన రాజకీయ అరంగేట్రం నుంచి ఇప్పటివరకు గ్రామాలలో ప్రజలు శాంతియుత వాతావరణంలోనే జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామాలకు పర్యటనకు వెళ్లిన సమయంలో వారి కుటుంబసభ్యుల్లా, ఆప్యాయంగా మాట్లాడడంతో ఏలూరి వైఖరి నచ్చిన కొంతమంది ప్రతిపక్షపార్టీకి చెందిన నేతలు కూడా టీడీపీలో చేరడంతో గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. మార్టూరు, యద్దనపూడి మండలాల్లో కొన్నేళ్ల కిందట భయంగా బతికే కుటుంబాలు ప్రస్తుతం స్వేచ్ఛగా ప్రశాంతవాతావరణంలో ఉన్నాయి. రాజకీయహింసకు దూరంగా ఏలూరి పయనం సాగిస్తున్నారు.









ఏలూరి నేటి కార్యక్రమాల షెడ్యూల్

ఉదయం 8 గంటలకు : దర్శి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు
9.30 గంటలకు : ఇసుక దర్శి సమీపంలోని క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ
9.45 గంటలకు : ఎన్టీఆర్ విగ్రహానికి పూలజమాల వేసి నివాళి
9.50 గంటలకు : టీడీపీ జెండా ఆవిష్కరణ
10.00 గంటలకు : క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభం
10.20 గంటలకు : రక్తదాన శిబిరం ప్రారంభం
11.00 గంటలకు : ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం
11.30 గంటలకు : రోగులు, సహాయకులకు అన్నదానం ప్రారంభం
11.45 గంటలకు : కేన్సర్ చికిత్స శిబిరం
12.00 గంటలకు : దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ
12.30 గంటలకు : వృద్ధులకు చేతికర్ర, చెవిటి మిషన్ల పంపిణీ
12.45 గంటలకు : కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం
12.50 గంటలకు : గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఉచిత కంప్యూటర్ శిక్షణ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, లస్కర్ పోస్టులు పొందిన వారికి నియామకపత్రాల అందజేత, జాబ్‌మేళాలలో ఉద్యోగులు వచ్చిన వారికి నియామక పత్రాల పంపిణీ.
1 గంటలకు : ఏలూరి యూత్ ఫిట్‌నెస్ సెంటర్, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం.





గుంటూరు చానల్ పొడిగింపును పరిశీలిస్తున్న ప్రభుత్వం

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



గుంటూరు ఛానల్ (ఫైల్)

పర్చూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. విషయాన్ని తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిస్తే 50 గ్రామాల ప్రజలకు సాగు నీటితోపాటు, తాగునీరు అందుతుందన్నారు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గుంటూరు చానల్ పొడిగింపుకు నిధులను కూడా కేటాయించడం జరిగిందని, తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలోనే గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించి ప్రజలకు తాగు, సాగునీటిని అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



సోపిరాలలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి (ఫైల్)

తీరప్రాంత అభివృద్ధికి ఏలూరి కృషి

చినగంజాం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : చిన గంజాం మండలంలోని తీరప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎనలేని కృషి చేస్తున్నారు. పర్చూరు నియోజకవర్గంలో తీరప్రాంతం ఉన్న ఒకే ఒక్క మండలం చినగంజాం. అధికారం చేపట్టినప్పటి నుంచి తీర ప్రాంతంలో ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. పెదగంజాం తీరప్రాంతంలో ఓడల తయారీ కేంద్రాన్ని, మోటుపల్లి ప్రాంతంలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టేందుకు అనుకూలప్రాంతంగా నిర్ణయించారు. ఇటీవల కేంద్ర బృందం సభ్యులు పెదగంజాం, మోటుపల్లి ప్రాంతాల్లో పరిశీలించి, ఈ ప్రాంతంలో ఓడల తయారీ కేంద్రం, పోర్టు నిర్మాణాలు చేపట్టేందుకు అనువైన ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కేంద్రానికి సంబంధించిన ప్రతినిధులు ఈ ప్రాంతాలను పరిశీలించారు. ఓడల తయారీ కేంద్రం, పోర్టు నిర్మాణం వలన వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ఈ ప్రాజెక్టు ఎప్పటికప్పుడు ముందుకు తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా కూడా అనుకూలంగా ఉందని గమనించారు. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేసినట్లయితే ఈ ప్రాంత అభివృద్ధి గణనీయంగా ఉంటుంది. యువతీయువలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎక్కువమందికి పని కల్పించే విధంగా ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారు. మండల ప్రజల గుండెల్లో ఉండే ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు మేలు చేసి తనదైన ముద్ర వేసుకోవాలని నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. తీరప్రాంత అభివృద్ధి అనేది ఏలూరితోనే సాధ్యమవుతుందని ప్రజలు భావిస్తున్నారు. గతంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషే నిదర్శనం. తరతరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను ఆయన నేరవేర్చి ప్రజల మన్ననలు పొందారు. అదేవిధంగా త్వరలోనే ఈ ప్రాంతంలో ఓడల తయారీ కేంద్రం, పోర్టు నిర్మాణాలు ప్రారంభం అవుతాయని, దానికి ఆద్యుడు ఎమ్మెల్యే ఏలూరి అని మండల ప్రజలు అశిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపుపొందిన వెంటనే గ్రామీణ రోడ్లపై ఎమ్మెల్యే ఏలూరి దృష్టి సారించారు. గ్రామాల్లో ఎక్కెడెక్కడా అస్తవ్యస్తంగా ఉన్నాయో అధికారులు, నాయకులు ద్వారా తెలుసుకొని, ఆరోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నడుం బిగించారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లును సిమెంట్ రోడ్లుగా నిర్మించేందుకు ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో అంతర్గత రహదారులు అన్ని అధ్వానంగా ఉన్న పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మండల పరిధిలోని గ్రామాల్లో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టింది. మండల పరిధిలో రూ.4.53కోట్ల ఉపాధిహామీ నిధులతో 5.3 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించారు. గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లపై వెళ్తున్న ప్రజలు మనసారా ఎమ్మె ల్యే ఏలూరిని కొనియాడుతున్నారు. గతంలో ఉన్న రోడ్లపై తిరగడం నరకప్రాయంగా ఉండేదని సిమెం ట్ రోడ్ల నిర్మాణాలతో అవస్థలు తప్పినాయని గ్రామాల్లోని ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



కొణికివాగుపై రూ.4కోట్లతో నిర్మించిన బ్రిడ్జి



రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేసిన కడవకుదురు రోడ్డు

25 కోట్లతో ఇంకొల్లు ప్రాంతంలో అభివృద్ధి పనులు

ఇంకొల్లు, జనవరి 25,(ఆంధ్రజ్యోతి) : మండల అభివృద్ధి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అవిరళ కృషి చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను తీర్చారు. కొణికి వాగుపై చిన్నపాటి వర్షానికి నీరు ప్రవహించి రాకపోకలు నిలిచిపోయేవి. కడవకుదురు రోడ్డులో ప్రయాణం నరకయాతనగా ఉండేది. ఆర్టీసీ బస్టాండు గుంతలమయంతో కాలుతీసి కాలు పెట్టలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో సుమారు 25 కోట్లతో ఇంకొల్లు ప్రాంతంలో ప్రధాన సమస్యలను పరిష్కరించారు. కొణికి వాగుపై 4కోట్లలో బ్రిడ్జి నిర్మించారు. ఇంకొల్లు నుంచి కడవకుదురు రోడ్డును రెండువరుసల రహదారిగా సుమారు రూ.15 కోట్లతో అభివృద్ధి చేయించారు. గ్రామంలో సీసీ రోడ్డు చేయించారు. ఇంకొల్లు బస్టాండులో సీసీ రోడ్డు నిర్మాణానికి 70లక్షలు మంజూరుకు కృషి చేసి బస్టాండు అభివృద్ధికి కృషి చేసి ప్రజల మన్ననలందుకున్నారు.







ఆరు నెలల్లోనే అభివృద్ధిలో ముందడుగు

అన్ని రంగాల్లోనూ ఆరంభమైన అభివృద్ధి » సీఎంఆర్ఎఫ్ నిధులు రాబట్టడంలోనూ అగ్రగామి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

నియోజకవర్గంలో వినూత్న సేవా కార్యక్రమాల చేపట్టేందుకు బృహత్తర ప్రణాళికను రూపొందించుకొన్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సాధారణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోనూ ముందుకు వరుసలో నిలిచారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే ఆయా రంగాల వారీ అభివృద్ధి పనుల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు సాధించడం, వాటిని ప్రారంభించడం అందుకు దర్పణం పడుతోంది. ఒకవైపు పార్టీలోని కిందిస్థాయి నాయకులందరినీ సమన్వయం చేసుకుంటూ ఆయా నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాలను సాఫీగా జరుపకుంటూ ఆయా రంగాల్లో అభివృద్ధి పనుల నిర్వహణకు తగు స్థాయిలో నిధులు రాబట్టగలిగారు. నియోజకవర్గంలో 175 గుకులం షెడ్డుల నిర్మాణానికి శ్రీకారం పలికారు. అందుకోసం రూ.3.52 కోట్ల నిధులను మంజూరు చేయించగలిగారు. చీరాల డ్రైనేజీ సబ్ డివిజన్‌ల పరిధిలో పర్చూరు నియోజకవర్గ పరిధిలో పనులకు తగు మొత్తంలో నిధులను రాబట్టగలిగారు. ఈ ఏడు నెలల్లో ఏడు పనుల నిర్వహణకు రూ.94.22 లక్షలు మంజూరు చేయించారు. రెండో సబ్ డివిజన్ పరిధిలో ఒక మురుగు కాలువ మరమ్మతులకు రూ.4.9లక్షలు మంజూరయ్యాయి. నియోజకవర్గంలో కీలకంగా ఉన్న కొమ్మమూరు కాలువ నిర్వహణ, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించారు. అత్యవసరమైన 8 పనుల నిర్వహణకు రూ. 43.15 లక్షలు మంజూరు చేయించారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, ఆర్అండ్‌బీ పరిధిలో రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం శ్రీకారం పలకగానే సంబంధిత మంత్రులు పవన్ కల్యాణ్, బీసీ జనార్దన్‌రెడ్డిలను కలిసి అధిక మొత్తంలో నిధులు రాబట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆయా పనుల నిర్వహణ ఆవశ్యకతను ఏలూరి వివరించడంతో మంత్రులు కూడా మరిన్ని నిధులు ఇచ్చేందుకు తోడ్పడ్డారు. గ్రామాల్లో 107 సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 23.52కి.మీ పొడవున నిర్మాణానికి రూ.9.34 కోట్లు మంజూరయ్యాయి. రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని కొన్ని రోడ్ల నిర్మాణ పనులకు నిధులు రాబట్టారు. మొత్తం 204.05కి.మీ పొడవును 42 రోడ్ల మరమ్మతులు, నిర్మాణ పనులకు గాను రూ.7.46 కోట్లు మంజూరు చేయించారు. వీటితోపాటు సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆరోగ్యశ్రీ పథకం అమలుకు నోచుకోక, వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రత్యేక నిధులను పెద్దమొత్తంలో రాబట్ట గలిగారు. 200 మందికి సంబంధించి రూ.2.49 కోట్ల నిధులను మంజూరు చేయించారు. డ్వాక్రా మహిళలకు సంబంధించి ప్రత్యేక రుణాల మంజూరుకు చర్యలు తీసుకున్నారు. రూ.24 కోట్ల మేర రుణాలను మంజూరు చేయించారు. ఇలా సాధారణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ఏడు మాసాల్లోనే తమ వంతు కృషిని కొనసాగించారు.

పర్చూరు వైద్యశాల అభివృద్ధికి ప్రతిపాదనలు

నియోజకవర్గ కేంద్రమైన పర్చూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే ప్రయత్నానికి ఏలూరి శ్రీకారం పలికారు. అందుకోసం అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి మంత్రి సత్యకుమార్‌కు అందించారు. ఉన్నతాధికారులతో చర్చలు కూడా జరిపారు. అలాగే మార్టూరులోని ప్రాథమిక వైద్యశాలను కూడా అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదనను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మార్టూరు ప్రాంతంలో గ్రానైట్ కార్మికులు కూడా అపారంగా ఉన్నందున అక్కడ ప్రభుత్వ వైద్యశాల ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందువలన వైద్యశాలను అప్‌గ్రేడ్ చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరి ఉన్నారు.

వాటర్ ప్లాంట్‌కు నిధులు

నియోజకవర్గంలో 20 వాటర్ ప్లాంట్‌లకు మరమ్మతులు లేక ప్రజల తాగునీటి అవసరాలను తీర్చలేని పరిస్థితి నెలకొంది. వీటన్నింటిపై ప్రత్యేక సర్వే చేయించి తద్వారా వాటి మరమ్మతులకు రూ.2కోట్లు అవసరమని గుర్తించారు. ఆమేరకు నిధుల కోసం ప్రయత్నాలు చేయగా తొలి ప్రయత్నంలోనే నిధులను మంజూరు చేశారు. దీంతో రక్షిత నీటి ప్లాంట్‌ల మరమ్మతులకు శ్రీకారం పలికారు.

వసతి గృహాలకు రూ.5కోట్ల నిధులు

నియోజకవర్గంలోని వసతిగృహాలు కనీస మరమ్మతులకు నోచుకోక కునారిల్లుతున్న పరిస్థితిని కూటమి ప్రభుత్వం వచ్చిన తొలిరోజుల్లోనే ఎమ్మెల్యే ఏలూరి గుర్తించారు. ఆయా ప్రాంతాల్లోని హాస్టళ్లను సందర్శించి వాటి మరమ్మతులకు అవసరమైన నిధులపై పరిశీలన చేశారు. సంబంధిత అధికారుల ద్వారా ప్రత్యేక నివేదికలను సేకరించుకున్నారు. తద్వారా వసతి గృహాల మరమ్మతులకు, కొన్నింటికి సొంత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. తనకు మంచి మిత్రుడైన డోలా బాలవీరాంజనేయస్వామి సంబంధిత శాఖ మంత్రిగా ఉండటంతో ఆయన వద్దకు వెళ్లి నిధుల మంజూరు కోసం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. దీంతో రూ.5కోట్లను ంజూరు చేశారు. పనులు ప్రారంభమయ్యాయి.

57 మందికి లస్కర్ ఉద్యోగాలు

సాగునీటి రంగంలో ప్రధానంగా నాగార్జన సాగర్ ప్రాజెక్టు పరిధిలో లస్కర్ ఉద్యోగులు కీలకంగా పనిచేసే వారు. సాగునీటి సరఫరాలో కాలువలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా పసిగట్టి తక్షణం నివారణ చర్యలు తీసుకునే వారు. అలాగే ఆయా ప్రాంతాల వారీ నీటి విడుదలకు అవసరమైన గేట్ల నిర్వహణలోనూ వారే కీలక పాత్ర పోషించే వారు. ఆయకట్టు రైతులతో కలిసి మెలిసి నీటి సరఫరా విషయంలో అవసరమైన సమాచారం ఇవ్వడంతోపాటు సూచనలు చేస్తుండే వారు. అలాంటి లస్కర్ వ్యవస్థను గత ప్రభుత్వం రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే ఏలూరి ఈ విషయంపై దృష్టి సారించారు. సాగర్ నీటి సరఫరా వ్యవస్థలో లస్కర్‌ల ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులకు సమస్యను వివరించారు. దీంతో ప్రభుత్వం కాంట్రాక్టు విధానంలో లస్కర్‌ల నియామకానికి అనుమతిచ్చింది. పర్చూరు నియోజకవర్గంలోని సాగర్ కాలువలపై పనిచేసేందుకు తక్షణం 57 మంది లస్కర్ల నియామకం అవసరమని గుర్తించారు. వారిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకునేందుకు ప్రభుత్వం అంగీకారం తెలపడంతో నియామకాలు జరిగాయి. వారందరికీ ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో నియామకపత్రాలు అందజేయనున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే చూపిన చొరవకు ఆ ఉద్యోగాలు పొందిన వారు కృతజ్ఞత తెలుపుతున్నారు.

పర్చూరు రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్ డివిజన్ కోసం ప్రతిపాదనలు

పర్చూరు రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రయత్నాల ప్రారంభించారు. గతంలో పర్చూరుప్రాంతం ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పర్చూరు నియోజకవర్గం బాపట్ల జిల్లాలో కలిసిన తర్వాత నియోజకవర్గం రెండు రెవెన్యూ డివిజన్‌లలోకి విభజించబడింది. కొత్తగా ఏర్పడిన చీరాల రెవెన్యూ డివిజన్‌లో నియోజకవర్గంలోని చినగంజాం, కారంచేడు, ఇంకొల్లు మండలాలను చేర్చారు. బాపట్ల రెవెన్యూ డివిజన్‌లోకి పర్చూరు, యద్దనపూడి, మార్టూరు మండలాలను కలిపారు. దీంతో నియోజకవర్గంలోని ఎక్కువ మండలాల ప్రజలకు రెవెన్యూ డివిజన్ అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పనుల కోసం వెళ్లాలంటే సుదూరం కావడం, వారు వెళ్లిన సమయంలో ఆర్డీవోలు ఉండకపోవడం, ఆయా పనులకు సంబంధించి ఒకటికి పలుమార్లు తిరగాల్సి రావడంతో ప్రజలు అధికా వ్యయప్రయాసలకు గురి కావాల్సి వస్తోంది. రెవెన్యూ డివిజన్‌ల వారీ మండలాల విభజన తర్వాత ప్రజల సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పరిష్కారం వైపు దృష్టి సారించారు. ఇటు చీరాల, అటు బాపట్ల రెవెన్యూ డివిజన్‌ల పరిధిలో ఉన్న ఆరు మండలాలను కలిపి పర్చూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయించాలన్న ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. ఆమేరకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ అటు ముఖ్యమంత్రికి, ఇటు రెవెన్యూ శాఖ మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లాకే చెందిన రేపల్లె ఎమ్మెల్యే సత్యప్రసాద్ రెవెన్యూ మంత్రిగా ఉన్నారు. ఎమ్మెల్యే ఏలూరికి ఆయన మంచి మిత్రుడు కావడంతో ఆయన సహకారంతో పర్చూరు రెవెన్యూ డివజన్ ఏర్పాటు కావచ్చన్న విశ్వాసం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అలాగే పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటుకు కూడా ఏలూరి ప్రయత్నాలు చేస్తున్నారు. మార్టూరు, ఇంకొల్లు సర్కిళ్ల పరిధిలో పర్చూరు నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్‌లు ఉన్నాయి. చీరాల పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో ఇవి కొనసాగుతున్నాయి. ఆరు పోలీసు స్టేషన్‌లు, రెండు సర్కిళ్లు ఉన్నందున పర్చూరు కేంద్రంగా పోలీసు సబ్ డివిజన్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ఏలూరి అటు ముఖ్యమంత్రి, ఇటు హోంశాఖ మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లారు. ఆ విషయంలోనూ సానుకూల ఫలితం రావచ్చన్న ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

ఇనాం భూమి రైతులకు విముక్తి


పర్చూరు నియోజకవర్గంలో దశాబ్దాల కాలం నుంచి తమ స్వాధీనంలో ఉన్న భూములపై హక్కు రాక వేలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇనాం భూములుగా ప్రభుత్వం గుర్తించి స్వాధీనంలో ఉన్న భూములకు రైతులకు రిజిస్టర్ చేయకపోవంతో రైతులు హక్కుల కోసం విశ్వ ప్రయత్నాలు చేశారు. ఏలూరి తొలిసారి ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ రైతులకు భూములపై హక్కులు కల్పించేందుకు ఏలూరి విశ్వప్రయత్నం చేశారు. అది ఫలించే దశలో 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అనేక చిక్కులు ఎదురయ్యాయి. గత ప్రభుత్వంలో న్యాయపరమైన మద్దతుతో ఆ భూముల సమస్యను పరిష్కరించేందుకు ముందడుగు వేశారు. ఎమ్మెల్యే అయిన తొలి రోజుల్లో ఇంనాం భూములపై రైతులకు హక్కు కల్పించే ప్రయత్నం ప్రారంభించిన ఏలూరి కృషి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి నాలుగు నెలల్లోనే ఫలించడం విశేషం. నియోజకవర్గంలోన సంగమేశ్వరపురం, వలపర్ల, చినబొట్ల అగ్రహారం, ఏదుబాబు గ్రామాల పరిధిలో సుమారు 5వేల ఎకరాలకు సంబంధించి రైతులకు సర్వహక్కులు కల్పించేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమేరకు ఆ నాలుగు గ్రామాల పరిధిలోని వందలాది మంది రైతులకు వారి స్వాధీనంలోని భూమిపై పట్టాలను ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. దశాబ్దాల కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం కోసం ఎందరో నాయకుల చుట్టూ తిరిగి విసిగి వేసారిన రైతులు ఏలూరి సాంబశివరావు ద్వారా లభించిన ఊరటతో ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇండోర్ స్టేడియంకు రూ.30లక్షలు

పర్చూరులో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు అర్ధంతరగా ఆగిపోయాయి. 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన సాంబశివరావు ఆ టర్మ్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఆమేరకు అప్పట్లో పనులు కూడా ప్రారంభమయ్యాయి. అయితే ఆ పనులు పూర్తికాకమునుపే 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత స్టేడియం నిర్మాణ పనులు అర్ధతరంగా ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనపై ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్యే ఏలూరి అటు మంత్రులు, ఇటు అధికారులను కలిసి ఆగిపోయిను పనుల పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా రూ.30లక్షలు మంజూరయ్యాయి. దీంతో పనులు పునఃప్రారంభమయ్యాయి.




Happy Birthday
జన్మదిన శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్న
శాసనసభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభకాంక్షలు తెలియజేస్తూ....
మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
కామేపల్లి హరిబాబు
మాజీ సర్పంచ్, ఇసుకదర్శి
తాటి నాగేశ్వరరావు
టిడిపి మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు
మిన్నెకంటి రవికుమార్
టిడిపి సీనియర్ నాయకులు, నాగరాజుపల్లి
పెంట్యాల శ్రీనివాసరావు
గ్రామ పార్టీ అధ్యక్షులు, ద్రోణాదుల
తేలప్రోలు సాంబశివరావు
టిడిపి సీనియర్ నాయకులు, బొబ్బేపల్లి
శానంపూడి చిరంజీవి
టిడిప బాపట్ల పార్లమెంటరీ కోశాధికారి, జొన్నతాళి
శివరాత్రి శ్రీనివాసరావు
పర్చూరు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు, జొన్నతాళి
తొట్టెంపూడి భుజంగరావు
మండల తెలుగు రైతు అధ్యక్షులు, మార్టూరు
శానంపూడి చైతన్య
టిడిపి యువ నాయకులు, జొన్నతాళి
మొరపాకుల సతీష్ కుమార్
సర్పంచ్, కోలలపూడి
కందిమళ్ళ కొండలరావు
టిడిపి మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, కోలలపూడి
అడుసుమల్లి శ్రీనివాసరావు
మాజీ ఎంపిటిసి, రాజుపాలెం
తాళ్లూరి శివరావు
టిడిపి నాయకులు, చిమ్మిరిబండ
పుచ్చకాయల సుబ్బరామయ్య
మార్టూరు
పాలెపు జానకిరామయ్య
మాజీ నీటి సంఘం అధ్యక్షులు, ద్రోణాదుల
జాగర్లమూడి శ్రీనివాసరావు
గ్రామ పార్టీ అధ్యక్షులు, డేగరమూడి
తాటి నాగార్జున
మాజీ ఎంపిటిసి, కోలలపూడి
ముద్దన హనుమంతరావు
మాజీ సర్పంచ్, బొల్లాపల్లి
చింతలపూడి శ్రీనివాసరావు
టిడిపి సీనియర్ నాయకులు, రాజుగారిపాలెం
జొష్టి వెంకటనారాయణబాబు
మాజీ ఏఎంసి ఛైర్మన్, రాజుపాలెం
కంభంపాటి హనుమంతరావు
టిడిపి సీనియర్ నాయకులు, వలపర్ల
పెంట్యాల ఉమా మహేశ్వరరావు
టిడిపి సీనియర్ నాయకులు, ద్రోణాదుల
పెంట్యాల వెంకటేశ్వర్లు (పివిఆర్)
టిడిప నాయకులు, ద్రోణాదుల
వజ్జా వీరాంజనేయులు
మాజీ సర్పంచ్, తాటివారిపాలెం
నల్లూరి శ్రీనివాసరావు (వెంగమాంబ)
మార్టూరు
పాలెపు రాంబాబు
మాజీ ఉపసర్పంచ్, ఇసుకదర్శి
గుంటి వెంకటేశ్వర్లు
చేనేత సహకార సంఘం అధ్యక్షులు, వలపర్ల
గొట్టిపాటి నరసింహారావు
పిఎసిసి ప్రెసిడెంట్
కరణం మారుతి
నీటి సంఘం అధ్యక్షులు, బొల్లాపల్లి
జంపాని వెంకట కృష్ణ
గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు, సర్పంచ్
తాళ్లూరి బ్రహ్మయ్య
సర్పంచ్, వలపర్ల
కనుమూరి వీరాంజనేయులు
గ్రామ పార్టీ అధ్యక్షులు, కోలలపూడి
ఇంటూరి ఆంజనేయులు
మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు
కొర్రపాటి వేణుబాబు
టిడిపి పర్చూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు
పూనూరు
చెరుకూరి అంజిబాబు
అవనీర్ గ్రానైట్, మార్టూరు
మానం సాయిబాబు
నీటి సంఘం అధ్యక్షులు, జొన్నతాళి
బెల్లంకొండ శ్రీనివాసరావు
మాజీ సొసైటీ అధ్యక్షులు, ద్రోణాదుల
షష్టి తులసిరామ్
మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు, రాజుపాలెం
కోనంకి మణికంఠ
మండల తెలుగు యువత అధ్యక్షులు, కోనంకి
పెంట్యాల శరత్
టిడిపి యువ నాయకులు, బొబ్బేపల్లి
తాళ్లూరి వినోద్
టిడిపి నాయకులు, బొబ్బేపల్లి
కుక్కపల్లి వెంకటరావు
టిడిపి నాయకులు, బొల్లాపల్లి
గద్దె అశోక్
పర్చూరు నియోజకవర్గం భిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు
చెన్నుపాటి ఆంజనేయులు
టిడిపి గ్రామ బిసి అధ్యక్షులు, తాటివారిపాలెం
ముప్పరాజు అంజనేయులు
టిడిపి సీనియర్ నాయకులు, ద్రోణాదుల
కుందుర్తి ఉమామహేశ్వరరావు
ఫీల్డు అసిస్టెంట్, తాటివారిపాలెం
దుడ్డు నాగేశ్వరరావు
మాజీ సర్పంచ్, చిమ్మిరిబండ
గాడిపర్తి నరేష్
టిడిపి నాయకులు, చిమ్మిరిబండ
పెంట్యాల వెంకటేశ్వర్లు
టిడిపి సీనియర్ నాయకులు, ద్రోణాదుల
తాటి సిద్దయ్య
టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, తాటివారిపాలెం
శ్రీ వీరాంజనేయ వైన్స్
వలపర్ల
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు

ఆంధ్రజ్యోతి
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
ANDHRAJYOTHY
7

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
ఆదివారం 26 జనవరి 2025



మార్చి 1 నుంచి పులుల గణన

నాలుగేళ్లకు ఒకసారి జరిగే పులుల గణన నాగార్జనసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టులో ఇప్పటికే ప్రారంభమైనది. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని నల్లమల, శేషాచలం టైగర్ కారిడార్ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి జరగనుంది. 45 రోజులపాటు జరిగే పులుల గణన కోసం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలను అటవీశాఖ సిద్ధం చేసింది. పులులను ఎలా లెక్కించాలో నెల్లూరు జిల్లా అటవీ సిబ్బందికి ఫిబ్రవరిలో నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు.

1.5 లక్షల హెక్టార్లలో
టైగర్ కారిడార్

- 4 రేంజ్‌ల పరిధిలో ఏర్పాటుకు కేంద్రం ఓకే
- శేషాచలం కారిడార్‌లోకి విలీనం
- వచ్చే నెలలో పులుల గణనపై శిక్షణ

నెల్లూరు (వెంకటేశ్వరపురం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 4 అటవీ రేంజ్‌ల పరిధిలోని 1.5 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని టైగర్ కారిడార్‌గా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ అటవీ ప్రాంతాన్ని శేషాచలం టైగర్ కారిడార్‌లో విలీనం కూడా చేసింది. రాపూరు, ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి రేంజ్‌ల పరిధిలోని అటవీ ప్రాంతాన్ని శేషాచలం టైగర్ కారిడార్‌గా పిలవనున్నట్లు రాష్ట్ర అటవీ టైగర్ జోన్ అధికారులు తెలిపారు. కాగా, ఈ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు కొన్ని ప్రత్యేక కార్యచరణ అమలు చేయల్సి ఉంటుంది. ప్రదానంగా సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాల్సి ఉంటుంది. పెద్దపులుల కదలికలు ఉన్న ప్రాంతాల్లో జింకలు, కణుజులను ఎక్కువగా పెంచాలి. మంచినీటి తొట్టెలను ఏర్పాటు చేయడంతోపాటు పెద్దపులులు పెరిగే ప్రాంతాల్లో చెట్లను నరకకుండా చర్యలు చేపట్టాలి. అటవీశాఖ అధికారులు తరచూ క్యాంపులను ఏర్పాటు చేసి టైగర్ కారిడార్‌లో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అడవిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పులులు ఉన్నట్లు హెచ్చరిక బోర్డులనూ ఏర్పాటు చేయల్సి ఉంటుంది.


ఆత్మకూరు అటవీ ప్రాంతంలో గుర్తించిన పెద్దపులి పాదముద్రలు

● జిల్లాలో 2 పులుల గుర్తింపు

ఆత్మకూరు రేంజ్ పరిధిలో ఇప్పటికే రెండు పులులను అటవీ శాఖ గుర్తించింది. గత సంవత్సరం మర్రిపాడు మండలం కదిరినాయుడిపల్లి ప్రాంతంలో పులిని కారు ఢీకొన్న ఘటనతో అప్రమత్తమైన అటవీ అధికారులు అనేక చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆత్మకూరు, ఉదయగిరి రాపూరు రేంజ్‌ల పరిధిలో మగ, ఆడ పులుల పాదముద్రలను గర్తించారు.

ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తాం



రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి రేంజ్‌ల పరిధిలోని అటవీ ప్రాంతాన్ని టైగర్ కారిడార్‌గా గుర్తిస్తూ శేషాచలం టైగర్ కారిడార్‌లో విలీనం చేశారు. ఇకపై ఈ ప్రాంతంలో ప్రత్యేక కార్యచరణ అమలు చేసేలా చర్యలు తీసుకొంటున్నాము. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పులుల గణన ప్రారంభమవగా జిల్లాలో మార్చి 1 నుంచి 45 రోజులపాటు జరగనున్నది. ఇందుకోసం అవసరమైన సీసీ కెమెరాలను సిద్ధం చేసుకున్నాము. సిబ్బందికి త్వరలో శిక్షణ ఇప్పించనున్నాము.

- మహబూబ్‌బాషా, డీఎఫ్‌వో


విద్యుద్దీప వెలుగుల్లో కలెక్టరేట్ భవనం

గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

నెల్లూరు (హరనాధపురం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానం ముస్తాబయ్యింది. ఆదివారం ఉదయం 9గంటలకు కలెక్టర్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత జిల్లా ప్రగతి శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉద్యోగులకు, సేవా సంస్థలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు. కాగా, స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశంతో శకటాల రూపకల్పన చేశారు. పేదరికం లేని సమాజం కోసం తీసుకున్న అంశాలపై డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఆధ్వర్యంలో శకటాన్ని రూపొందించారు. ఇదేరీతిలో వివిధ శాఖలకు చెందిన 10 శకటాలను రూపొందించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ శనివారం సాయంత్రం పోలీస్ పెరేడ్ మైదానాన్ని, జరుగుతున్న ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పూర్తి స్థాయిలో శకటాలను సిద్ధం చేసి ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. మీడియా, వీఐపీ గ్యాలరీల ఏర్పాట్లు పరిశీలించారు. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్, కార్పొరేషన్ కార్యాలయాలను విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

కవాతు రిహార్సల్స్ పరిశీలన

నెల్లూరు (క్రైం) : గణతంత్ర దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ కృష్ణకాంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు పెరేడ్ మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడకలకు సంబంధించి కవాతు రిహార్సల్స్‌ను ఎస్పీ పరిశీలించారు.


పోలీస్ కవాతు మైదానంలో రూపుదిద్దుకున్న సభావేదిక


మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

ఓటు హక్కు తప్పనిసరి!



మానవహారంలో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్, వీసీ విజయభాస్కరరావు తదితరులు

- కొత్త ఓటర్ల కోసం వర్సిటీ పరిధిలో ప్రత్యేక డ్రైవ్
- వీఎస్‌యూ వీసీ విజయభాస్కరరావు వెల్లడి
- కలెక్టర్‌రేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం

నెల్లూరు (హరనాధపురం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండటం, వినియోగించుకోవడం రెండూ ముఖ్యమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ఉపకులపతి ఎస్.విజయ భాస్కర్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. తొలుత కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి వర్సిటీ వీసీ, కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్‌వో ఉదయ భాస్కరరావు, ఆర్డీవో అనూష మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం జరిగిన సమావేశాన్ని వీసీ జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను నిర్ధేశించే యువత తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటరు నమోదు కోసం తమ వర్సిటీ పరిధిలోని 98 కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ చేరే సమయంలోనే ప్రతి ఒక్కరినీ ఓటు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. కాగా ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలను అభినందించారు. అదేవిధంగా జేసీ కార్తీక్, భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. సీనియర్ ఓటర్లు కొప్పల నరసయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కృష్ణమ్మ, సుగుణమ్మ, కాంతారావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, ఆర్‌ఐఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు అరుదైన గౌరవం

నెల్లూరు (జడ్పీ) : జిల్లాలోని పలువురు సర్పంచులకు అరుదైన గౌరవం లభించింది. కేంద్ర ప్రభుత్వం ఇద్వర్యంలో ఢిల్లీలో ఆదివారం జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ఇద్దరు సర్పంచులు ఆహ్వానాలు అందాయి. మర్రిపాడు మండలం చాబోలు సర్పంచు శ్రీనివాసులురెడ్డి, కొడవలూరు మండలం మిక్కిలింపేట సర్పంచు చంద్రశేఖర్‌రెడ్డి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పంచాయతీ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసినందుకు వీరిని ఎంపిక చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి తోటపల్లిగూడూరు మండలం వీలుకానిపల్లి సర్పంచు గోపిరెడ్డి పావనిని కలెక్టర్ ఆనంద్ ఎంపిక చేశారు.

వ్యాధి నిర్ధారణలో మరింత కచ్చితత్వం

ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో ఎక్స్‌రే పరికరాల ఏర్పాటు

ప్రభుత్వ వైద్యశాలల్లో ఎక్స్‌రేకు ఏళ్ల తరబడి పాత యంత్రాలే వాడుతున్నారు. వీటి స్థానంలో ఆధునిక ఎక్స్‌రేలను అమర్చాలని కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రూ.18 లక్షలకు పైబడి వ్యయంతో 300, 500 మెగా యాంప్స్ సామర్థ్యంతో కూడిన యంత్రాలను ఏర్పాటు చేశారు. ఇవి రోగాన్ని, లోపాన్ని నిశితంగా గుర్తించి నివేదికలు ఇస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. న్యూమోనియా, మూత్ర పిండాల్లో రాళ్లు, గుండె సంబంధిత సమస్యలు నూతనంగా అమర్చిన ఎక్స్‌రే యంత్రాలతో స్పష్టంగా గుర్తించే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఈ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలంటే ప్రైవేట్ కేంద్రాల్లో రూ.1500 నుంచి 2000 వరకు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే, ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ఉచితంగానే ఈ పరీక్షలు చేయించుకోవచ్చు. త్వరలో ఎమ్మారై, సిటీస్కాన్ యంత్రాలు కూడా రానున్నాయి. అంతేగాక బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు కూడా లభించాయి. అయితే, ఆధునిక యంత్రాలు అందుబాటులోకి వచ్చినా టెక్నీషియన్ల కొరత వెంటాడుతూనే ఉంది. ఎక్స్‌రే విభాగంలో నలుగురు టెక్నీషియన్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. మిగిలిన రెండు పోస్టులను భరీ చేస్తే రోగులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

- ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి)



ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన 500, 300 ఎంఏ ఎక్స్‌రే యంత్రాలు

కార్పొరేషన్‌లో రగడ!

- మేయర్ భర్త వర్సెస్ కమిషనర్ సీసీ
- ప్రింట్లు తీస్తుండగా పేషీని మూసేసిన జయవర్ధన్
- వివాదం ముదిరి స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదులు
- కేసు నమోదు, మేయర్ భర్త అరెస్ట్

నెల్లూరు (సిటీ), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్, కమిషనర్ సూర్యతేజ సీసీ ప్రవీణ్ మధ్య రగడ జరిగింది. తమ పేషీలోకి ఎందుకు వచ్చావంటూ నిలదీసిన జయవర్ధన్ ప్రింట్లు తీస్తున్న ప్రవీణ్‌ను లోపలే ఉంచి పేషీకి తాళం వేశారు. దీంతో వివాదం ముదిరింది. ఈ క్రమంలో జయవర్ధన్‌పై కార్పొరేషన్ సిబ్బంది పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన శనివారం జరగ్గా రాజకీయ నేతల్లో చర్చనీ యాంశమైంది.

నెల్లూరులో శనివారం ఉదయం కమాంట్ కంట్రోల్ భవనంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో కమిషనర్ సూర్యతేజ సమావేశమయ్యారు. మోడల్ స్కూళ్ల ఏర్పాటుపై నిర్వహించిన ఈ సమీక్షలో ఇంజనీర్ల వారీగా వివరాలు పంపాల్సి ఉండగా, ప్రింట్లు అవసర మయ్యాయి. దీంతో మరిన్ని కాగి తాలు తెమ్మని కమిషనర్ ఆదేశించడంతో ఆయన సీసీ ప్రవీణ్ 9.20 గంటల సమయంలో కార్యాలయంలో ఉద్యోగులు ఎవరూ రాకపోవడంతో మేయర్ పేషీలో ఉన్న ఫొటోగ్రాఫర్ సాయంతో ప్రింట్లు తీస్తున్నారు. ఆ సమయంలో అక్క డకు వచ్చిన మేయర్ భర్త జయవర్ధన్ ప్రింట్లు తీస్తున్న ప్రవీణ్ చూసి 'నీకు మా పేషీలో ఏం పని?' అంటూ ప్రశ్నించారు. దీంతో ఆయన బయటకు వస్తుండగా ప్రవీణ్‌తో పాటు మేయర్ ఫొటో గ్రాఫర్‌ను లోపలే ఉంచి పేషీకి తాళం వేశారు. ఇంతలో అక్కడకు వచ్చిన మేయర్ స్రవంతికి విషయం చెప్పారు. కార్పొరేషన్ కార్యాలయ మేనేజర్ ఇనయతుల్లా అక్కడకు చేరుకుని వివాదాన్ని సర్దుబాటు చేసి సీసీ ప్రవీణ్ తీసుకెళ్లారు.


దర్గామిట్ట స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వస్తున్న సీసీ ప్రవీణ్

● పోలీసులకు ఇరువురి ఫిర్యాదు

కమిషనర్ సీసీ ప్రవీణ్ విధులకు ఆటంకం కలిగించడమేకాక గదిలో పెట్టి నిర్బంధించాడన్న కారణంతో కార్పొరేషన్‌లోని అధికా రులు, ఉద్యోగులు సహా యంతో సీసీ ప్రవీణ్ దర్గామిట్ట పోలీసులకు జయ వర్ధన్‌పై ఫిర్యాదు చేశారు. కాగా తమ పేషీలోకి అన ధికారికంగా చొరబడి కంప్యూటర్లు ఆన్‌చేసి అందులోని సమాచారం పరి శీలించాడని మేయర్ వర్గం ప్రవీణ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతేగాక తమ పేషీలో జరిగిన రగడపై మేయర్ దంపతులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కాగా, శనివారం సాయంత్రం సీసీ ఫిర్యాదు మేరకు మేయర్ భర్తను దర్గామిట్ట పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.


స్టేషన్‌లో మేయర్ భర్త జయవర్ధన్



మలేషియాలో అతిపెద్ద కరెన్సీ ఇదే!

ఏ దేశంలో.. ఏ కరెన్సీ!

- 250 దేశాల పురాతన నాణేలు, కరెన్సీ నోట్లు
- నెల్లూరులో కాయిన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

పురాతన కాలంలో ఎలాంటి నాణేలు వాడేవారు.. ఏ దేశంలో ఏ కరెన్సీ వాడుకలో ఉంది? ప్రపంచంలో అతిపెద్ద కరెన్సీ నోటు ఎక్కడుంది. దాని విలువ ఎంత? ఇలాంటి విషయాలు తెలుసుకో వడం ఎంతో ఆసక్తిని కలిగిస్తాయి. మరి ఈ సమాచారం అంతా ఒకేచోట లభిస్తే.. అది కూడా ప్రదర్శన రూపంలో ఉంటే భలే ఉంటుంది కదూ. ఇదే ఆలోచనతో నెల్లూరులో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటోంది. వినోదంతో పాటు విజ్ఞానాన్ని పంచుతోంది. శనివారం నెల్లూరులోని ఏర్పాటు చేసిన అంతర్జా తీయ కాయిన్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో లో ఎలాంటి నాణేలు, కరెన్సీ నోట్లు ఉంటాయన్న అంశాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వివరాలు 7లో

గణతంత్ర దినోత్సవానికి
విస్తృత ఏర్పాట్లు



సంగం: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సంగం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. తహసీల్దారు, ఎంపీడీవో, ట్రాన్స్‌కో, పోలీస్‌స్టేషన్, ఇరిగేషన్, పాఠశాలలు, కళాశాలలను ముస్తాబు చేశారు.

● ఉదయగిరి : మండలంలో ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. స్థానిక తహసీల్దారు, పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో తదితర కార్యాలయాల్లో శనివారం సిబ్బంది ఆవరణలను శుభ్రం చేసి రంగు కాగితాలను అంటించారు.

రైతు బాంధవుడు గొట్టిపాటి కొండపనాయుడు

● కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి



కావలి టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి తదితరులు

కావలి టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రైతుబాంధవుడు గొట్టిపాటి కొండపనాయుడు అని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి కొనియాడారు. శనివారం గొట్టిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యదర్శి జ్యోతి బాబురావు అధ్యక్షతన ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ట్రంకురోడ్డు ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద నున్న విగ్రహానికి నివాళులర్పించి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సోమశిల ఉత్తర కాలువ సాధనకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం ఏరియా వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు శ్రీహరినాయుడు, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, మాజీ ఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య, పాలడుగు రంగారావు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, నేతలు శ్రీరాములు, సీపీఐ నేత దామా అకయ్య, బ్రహ్మానందం పాల్గొన్నారు.

●జలదంకి: మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు వర్ధంతిని జలదంకి, గట్టుపల్లిలో అభిమానులు, టీడీపీ నాయకులు నిర్వహించారు. గట్టుపల్లిలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి గొట్టిపాటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తల్లపనేని మధుసూదనరావు, కొల్లా క్రిష్ణ, అంబటి హరిప్రసాద్‌నాయుడు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతలపాలెంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. జలదంకిలో టీడీపీ మండలాధ్యక్షుడు మధురెడ్డి ఆధ్వర్యంలో నేతలు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, నిమ్మలపల్లి రామ్‌చైతన్య, కుట్టుబోయిన మాధవరావు యాదవ్ పాల్గొన్నారు.

తుమ్మలపెంటలో అక్రమ లేఅవుట్ల తొలగింపు



లేవుట్లను ధ్వంసం చేయిస్తున్న ఎంపీడీవో శ్రీదేవి

కావలి రూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపెంటలో అనుమతులు లేకుండా వేసిన లేవుట్లను శనివారం ఎంపీడీఓ శ్రీదేవి ఎక్స్‌వేటర్‌తో ధ్వసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సర్వే నెంబర్ 877/1, 876/2, 885లోని 3.67 ఎకరాల్లో 2ఏళ్ల కిందట పంచాయతీ, నుడా అనుమతులు లేకుండా వైసీపీ నేతలు అక్రమంగా లేఅవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని తెలిపారు. ఈ సర్వే నెంబర్లకు ఆనుకుని ప్రభుత్వ స్థలం 66సెంట్ల పోచమ్మదొరువును కూడా ఆక్రమించి లేఅవుట్‌లో కలిపేశారన్నారు. పోచమ్మదొరువు ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తామని ఎంపీడీఓ చెప్పటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ తిరుమలరెడ్డి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సయ్యద్ అబ్దుల్ సమద్, వీఆర్వోలు కిరణ్, నారాయణ, విలేజ్ సర్వేయర్ సమీర్, అన్నగారిపాలెం బిట్-2 కార్యదర్శి రాంకిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న వాణి

బిట్రగుంట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వాణి అన్నారు. బోగోలు వెలుగు కార్యాలయ సమావేశ భవనంలో శనివారం నిర్వహించిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో కావలి సివిల్ జూనియర్ జడ్జి సుధాకర్, సీనియర్, కావలి సివిల్ జడ్జి ఎం.శోభ పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో జరిగే బాల్య వివాహం, వరకట్న వేధింపులు, మహిళలను చిన్నచూపు చూడటం, బాలికలకు విద్యకు దూరం ను అరికట్టాలంటే చట్టాల గురించి తెలిసి ఉండాలని వివరించారు. కార్యక్రమంలో కావలి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమసింహా, కావలి బార్ ప్రెసిడెంట్ సురేంద్రరెడ్డి, న్యాయవాది శ్రీదేవి, ఎంపీడీవో సుబ్రమణ్యం, న్యాయవాదులు ఎస్ఎక్స్ కెనడీ, ప్రత్యేక జడ్జి పరుశురామ్, లోక్ అదాలత్ మెంబరు మాలకొండారెడ్డి, పొదుపు సంఘాల సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

● జాతీయ ఓటర్ల దినోత్సవంలో సీనియర్ సిటిజన్లకు సన్మానం



ఆత్మకూరు: ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు



ఉదయగిరిలో విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్వో వెంకటరెడ్డి

ఆత్మకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య మహా సౌధానికి పునాది అని, ప్రజలు తమ ఓటును వినియోగించుకోకపోయినా.. సరైన వ్యక్తులకు ఓటు వేయకపోయినా ప్రజాస్వామ్యం కుంటుపడుతుందని ఆర్డీవో బి పావని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం అధికారులు, విద్యార్థులు ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, తహసీల్దారు సుధీర్, వీఆర్వోలు, పలువురు విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

●సంగం : స్థానిక తహసీల్దారు సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో విద్యార్థులచే మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వెంగారెడ్డిపాళెంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు.

●అనంతసాగరం: అనంతసాగరంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుభాషిణి, గ్రంథాలయాధికారి నారాయణరావు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

●ఏఎస్ పేట: స్థానిక తహసీల్దారు కార్యాలయం నుంచి నగరఖానా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ మస్తాన్‌వలీ, ఏఎస్‌ఓ రాజేంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

●ఉదయగిరి: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుభద్ర, ప్రిన్సిపాల్స్ ఎల్ నారాయణస్వామి, టీ గోపికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ నరసింహులు, ఆర్‌ఐ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

●దుత్తలూరు: తహసీల్దారు వై నాగరాజు జాతీయ రహదారిపై విద్యార్థులచే మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యాలయంలో సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

●సీతారామపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి, సంగీత, వీఆర్వోలు మనోహర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

●కావలి: ఆర్డీవో ఎం. సన్నీవంశీక్రిష్ణ స్థానిక కార్యాలయం నుంచి రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు, విద్యార్థులతో కలిసి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఓటు విలువపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లు కావలి రాములమ్మ, సిరిపురం చక్రపాణిలను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎలక్షన్ డీటీ నాగలక్ష్మీ , కమిషనర్ శ్రావణ్‌కుమార్, బీఎల్వోలు పాల్గొన్నారు.

●బిట్రగుంట: తహసీల్దారు సురేష్‌బాబు స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి కప్పరాళ్ల తిప్ప జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు భరత్‌కుమార్, ఆర్‌ఐ రామకుమారి, టీడీపీ నేతలు నాగేశ్వరావు, సుధీర్‌బాబు, వీఆర్వోలు, వీఏవోలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

●కందుకూరు: సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దారు ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ కె.అనూషతో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం నుంచి పోస్టాఫీసు సెంటర్ వరకు సాగిన ర్యాలీలో స్వయంగా సబ్ కలెక్టరు పాల్గొనటంతో పాటు పోస్టాఫీసు సెంటర్‌లో మానవహారం ఏర్పాటుచేసి ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ కె. అనూష తదితరులు పాల్గొన్నారు.

●వలేటివారిపాలెం: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీగా బస్టాండు సెంటరు వద్దకు చేరారు. మానవహారం నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ఓటర్లు గుత్తా మహేశ్వరరావు, కొంకా వెంకటేశ్వర్లును తహసీల్దార్ అబ్దుల్‌అమీద్ సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించారు.

●లింగసముద్రం: కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఇన్‌చార్జ్ తహసీల్దారు శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రమణయ్య, హెచ్‌ఎం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



కావలి: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న ఆర్డీవో తదితరులు



కందుకూరులో ప్రతిజ్ఞ చేస్తున్న సబ్ కలెక్టర్ తదితరులు

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

చేజర్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్, ఆత్మకూరు ఆర్డీవో ఆదేశాలతో మండలంలోని 59 పాఠశాలలను మండల అధికారుల బృందం తనిఖీ చేశారు. తహసీల్దారు బి మురళి, డిప్యూటీ తహసీల్దారు ఆర్ మస్తానయ్యతో పాటు దాదాపు 10 మంది మంది అధికారులు వారికి కేటాయించిన పాఠశాలలను తనిఖీచేసి ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. దీర్ఘకాలంగా పాఠశాల లకు రాకుండా ఉన్న విద్యార్థుల వివరాలను సేకరించారు. అదేవిధంగా తరగతుల వివరాలు, తాగునీటి సౌకర్యం తదితర వివరాలను సేకరించారు.

ఉల్లాస్ కిట్‌ల పంపిణీ

ఏఎస్ పేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఉల్లాస్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఏపీఎం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో డి సాయిప్రసాద్ ఉల్లాస్ కిట్లను మహిళలకు అందించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ పథకం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా
బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

కందుకూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-23 బాల,బాలికల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళాశాల పీడీ తొట్టెంపూడి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఎంపికకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్లు విజయవాడ మేరీ స్టెల్లా కాలేజీలో ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే అండర్- 23 రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్‌వలీ అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంటు వలేటి రవీంద్ర, సయ్యద్ జిలానీబాషా పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు దారి కల్పించాలి

● తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్థుల ఆందోళన



ఆందోళన చేస్తున్న సీతారామపురం వాసులు

సీతారామపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికకు దారి సౌకర్యం కల్పించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కోట వీధి, కురవ వీధి, అల్లిక వీధి, తోట వీధి, బెస్త కాలనీ వాసులు జనసేన మండల నాయకుడు భోగినేని కాశీ రత్తయ్య ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలోని సర్వే నెంబరు 529-2 స్థలంలో గత 60 సంవత్సరాలుగా శ్మశాన వాటికను వినియోగిస్తున్నామని, ప్రస్తుతం శ్మశాన వాటిక ఆక్రమణకు గురవుతోందని, కనీసం మృతదేహాన్ని తీసుకువెళ్ళడానికి కూడా దారిలేని పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. అధికారులు స్పందించి సర్వేచేసి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ పరిశీలించి, సర్వే చేయించి హద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారు.

పెట్రోలు బంకు నిర్మాణ పనుల అడ్డగింపు

కందుకూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలో ఐఓసీ ఆధ్వర్యంలో పెట్రోలు బంకు ఏర్పాటుకు శనివారం థర్డ్‌పార్టీ ప్రతినిధులు కొలతలు వేస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే దివి శివరాం, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అక్కడికి వచ్చి అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. పదికి పైగా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రాంగణంలో పెట్రోలుబంకు ఏర్పాటు చేయనీయబోమని స్పష్టం చేశారు. తహసీల్దారుతో మాట్లాడి కొలతలు వేసేందుకు వచ్చిన థర్డ్‌పార్టీ సర్వేయర్లును వెనక్కు పంపించారు. అనంతరం తన నివాసంలో అత్యవసరంగా కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పాలేటి కోటేశ్వరరావు, పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు, రాజేంద్ర బాబు, చింతరబోయిన నరేష్, సుభాను, నరసింగరావు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.7,67,112

వలేటివారిపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ.7,67,112 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.వీ సాగర్‌బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. అష్టోత్తరం టిక్కెట్, కుంకుమార్చన, తలనీలాలు, వాహనపూజలు, ప్రత్యేకదర్శనం, స్థలపురాణం పుస్తకాల విక్రయం, రూములద్దెలు, లడ్డుప్రసాదం, అన్నదానం తదితరాలపై ఈ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న సబ్ కలెక్టర్

మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామి శనివారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధానన ఉప అర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించారు. ఆమె వెంట డిప్యూటీ కమీషనర్ సాగర్‌బాబు, తహసీల్దార్ అబ్దుల్‌అమీద్, ఎస్‌ఐ మరిదినాయుడు ఉన్నారు.

వింజమూరు వాసికి డాక్టరేట్

వింజమూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతూరుకి చెందిన గడ్డం ఆంజనేయకుమార్‌కు తిరుపతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈ విభాగం పరిశోధన విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది. దీంతో పట్టణ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

వలేటివారిపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) నెల్లూరులో ఫిబ్రవరి 3న జరిగే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు శనివారం వలేటివారిపాలెంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు కార్యక్రమంలో కుమార్, మాదాల రమణయ్య, సాదు చెన్నకేశవులు, పార్లపల్లి చిరంజీవి పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

కొండాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ఏపీవో మురళీధర్ రావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలన్నారు. మరణించిన వ్యక్తుల జాబ్‌కార్డులు తొలగించాలన్నారు. తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.

మెగా రక్తదాన శిబిరం

కావలి టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శేషయ్య శిబిరాన్ని ప్రారంభించారు. 198 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తసేకరణకు రెడ్‌క్రాస్, అభయ స్వచ్ఛంద సంస్థ, టీం సేవియర్స్ సహకారాన్ని అందించాయి. విట్స్ చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి రక్తదాతలను ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుకర్‌ను అభినందించారు.

వీఆర్ కోట వీఆర్‌ఏ మృతి

లింగసముద్రం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వీఆర్.కోట వీఆర్‌ఏ కామినేని మాలకొండయ్య (60) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి తహసీల్దారు శ్రీనివాసులు శనివారం ఉదయం ఆర్‌ఐ రమణయ్య, వీఆర్‌ఓ పఠాన్ అమానుల్లాఖాన్‌తో గ్రామానికి వెళ్లి మాలకొండయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయిళ్ల కొండపనాయుడు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

మృతదేహానికి రీపోస్టుమార్టం

కలిగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పెదకొండూరు పంచాయతీ అయ్యపరెడ్డి పాలెంలో ఖననం చేసిన మృతదేహాన్ని శనివారం రెవెన్యూ, పోలీసు సిబ్బంది సమక్షంలో వెలికితీయించి ఆత్మకూరు నుంచి వచ్చిన వైద్యులు దత్తప్రసాద్‌రెడ్డితో రీ పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ ఉమాశంకర్ తెలిపారు. గోపి మృతిపై భార్య రమ్‌జాన్ అనుమానం వ్యక్తం చేస్తూ కలిగిరి పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 19న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

మారంరెడ్డిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

సీతారామపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యశాల సహాయ సంచాలకులు మాలాశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలతో పాటు వైద్యసేవలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మారంరెడ్డిపల్లి సర్పంచ్ గాజులపల్లి భారతమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు చంద్రరెడ్డి, ఏహెచ్‌ఏ కొండయ్య, మహేశ్వరి, శిల్పా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై జనసేన నేతల హర్షం

ఆత్మకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై జనసేన నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూరు పట్టణంలోని జనసేన కార్యాలయంలో శనివారం పలువురు జనసేన నేతలు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జెపి ప్రసాద్, భానుకిరణ్, పేమల సురేంద్ర, గడ్డం వంశీ, బత్తల వెంకటరమణ, దొరస్వామిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దారుగా శ్రీనివాసులు

లింగసముద్రం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల ఇన్‌చార్జి తహసీల్దారు శ్రీనివాసులును నియమిస్తూ కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ ఉత్తర్వులు జారీ చేశారు. మండల తహసీల్దారుగా పని చేస్తున్న ఎస్.సీతామహాలక్ష్మి అనారోగ్య పరిస్థితుల రీత్యా శనివారం నుండి సెలవుపై వెళ్లారు.